


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ https://www.suryaepaper.com

సంపుటి 19 | సంచిక 134

బుధవారం | 4 మార్చి 2026 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం బహుళ పక్షం, పాడ్యమి సా.4.41, పుబ్బ ఉ.7.39, వర్జ్యం మ.3.03 నుంచి 4.41 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.48 నుంచి 12.30 వరకు

## ప్రవాస భారతీయుల భద్రతపై

# ప్రధాని ఆరా!

● ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన ● ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోడీ ● భారతీయుల భద్రతపై వారితో చర్చించినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడి ● గల్ఫ్ దేశాల మీద జరుగుతున్న దాడులపై ప్రధాని ఆందోళన ● చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్న విదేశాంగ శాఖ

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబాహ్ అల్ ఖలేద్ అల్‌హమాద్‌కు ప్రధాని ఫోన్ చేసి మాట్లాడారు. ప్రస్తుత పరిణామాలపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్, కువైట్‌లోని భారతీయుల భద్రతపై ఆరా తీశారు.



6 లో

# కనువిందు చేసిన రెడ్ మూన్

● ఆకాశంలో కనిపించిన అద్భుతం
● భారత్‌తో సహా పలు ప్రాంతాలలో వీక్షించిన ప్రజలు

2026లో హోలీ పండగనాడు చంద్ర గ్రహణం నాడు ఆకాశంలో ఏర్పడిన రెడ్ మూన్ దేశ ప్రజలను కనువిందు చేసింది. గ్రహన కాలంలో భూమి నీడ దాదాపు 58 నిమిషాలపాటు చంద్రుడిపై పూర్తిగా పడటంతో చంద్రుడు ఎరుపు-నారింజ రంగులో . పశ్చిమ ఉత్తర అమెరికా, పసిఫిక్, తూర్పు ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో సైతం స్పష్టంగా కనిపించింది.



6 లో

# అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నెరవేర్చాం

● కోతలు, అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా
● నిన్న ఒక్క రోజే 18,139 మెగావాట్లు వాడకం
● భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నాం
● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



3 లో

## 3 వారాల్లో ఎన్నిక ముగించండి

● ఈసీకి, కలెక్టర్లకు ధర్మాసనం ఆదేశం
● ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠంపై హైకోర్టు కీలక తీర్పు



3 లో

## మే 11 నుంచి తెలంగాణలో జనాభా లెక్కలు

● మొదటి దశ కార్యకలాపాలకు సిద్ధం కావాలి ● మొట్టమొదటిసారిగా పూర్తి డిజిటల్ జనాభా లెక్కింపు ● దేశంలోనే ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవటం ఖాయం
● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మహిళా సంఘాలకు

# బీమా భరోసా

● ప్రమాద బీమా, లోన్ బీమా కింద ఇప్పటి వరకు రూ. 246 కోట్లు చెల్లింపు ● బీమా భరోసాతో ధైర్యంగా వ్యాపార విస్తరణలో మందుకు వస్తున్న మహిళలు ● మంత్రి సీతక్క

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రమాద బీమా, లోన్ బీమా పథకాలు ఆర్థిక రక్షణ కవచంలా నిలుస్తున్నాయని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళల కుటుంబాలకు భరోసా కల్పించడం, వారి ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘం (ఎస్‌హెచ్‌జీ)లోని మహిళలు ఎవరైనా అనుకోని సందర్భంలో మరణిస్తే వారు తీసుకున్న రుణాన్ని చెల్లించేందుకు పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడేవని మంత్రి గుర్తుచేశారు.



3 లో

## అర్హులందరికీ

# సంక్షేమ పథకాలు

● జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
● కలెక్టర్లకు గ్రేడింగ్‌పై సర్కారు దృష్టి ● 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్లతో సీఎం సమావేశం ● 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' పై నిరంతరం సమీక్షిస్తానని సూచన



3 లో

సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. మంగళవారం సచివాలయంలో కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'పై కలెక్టర్లకు సీఎం కీలక సూచనలు చేశారు.

## అంతా ఇంతే!




ఇరాక్‌పై యుద్ధం ఆపగలిగితే యావత్ ప్రపంచం మీకు లైకులు కొడుతుంది సార్ !

## సముద్ర సరిహద్దులపై భారత్

# స్పెషల్ ఫోకస్



6 లో

● ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం మధ్య సంచలన నిర్ణయం ● దేశ సముద్ర, వాయు రక్షణను బలోపేతం చేయడానికి ముందడుగు
● సుమారు రూ. 5,083 కోట్ల విలువైన రెండు ముఖ్యమైన రక్షణ ఒప్పందాలకు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య భారత్ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశ సముద్ర, వాయు రక్షణను బలోపేతం చేయడానికి ఒక కీలక ముందడుగు వేసింది.

## ప్రజలే కేంద్రంగా

# పాలన సాగించాలి

● ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలి ● సంక్షేమ పథకాల అమలులో అంకితభావం అవసరం ● అభివృద్ధి - సంక్షేమానికి సమతుల్యం పాటించాలి ● కొత్త కలెక్టర్లతో మంత్రి పొంగులేటి



ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు.

వివరాలు-3లో

## మౌనమే భారత

# ప్రతిష్ఠను తగ్గిస్తోంది

● ఖమేనీ మృతిపై మోడీ మాట్లాడరెందుకు ● పశ్చిమాసియా ఉద్రిక్తతలపై రాహుల్ గాంధీ ఆందోళన

ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా సయ్యద్ అలీ ఖమేనీ హత్యపై కేంద్రం స్పందించాలని అన్నారు. ఈ విషయంలో మోడీ సర్కార్ మౌనం పాటించడం వల్ల ప్రపంచ వేదికపై భారత్‌కు ఉన్న గౌరవం తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



6 లో

# తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి



- అన్ని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణకు కేంద్రం నిధులు ఇస్తోంది
- 2014 పూర్వం మిగులు బడ్జెట్ తో ఉండేది
- అది గత ప్రభుత్వ హయంలో అప్పుల మయంగా మారింది
- ఓ ఆర్ ఆర్ అండ్ త్రిబుల్ ఆర్ అభివృద్ధికి కేంద్రం నిధులు ఇచ్చింది
- కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిపోయింది
- ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది
- పలు వివరాలతో సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్న కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక పూర్తిస్థాయి శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి రాసిన లేఖ రాశారు. 2023లో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టో ద్వారా 6 ప్రధాన గ్యారంటీలతోపాటుగా 420 హామీలను తెలంగాణ ప్రజలకు ఇచ్చింది. ఈ హామీలను నమ్మిన తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టింది. అనంతరం ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన మీరు, ఇచ్చిన హామీలను అమలు చేయమంటే రాష్ట్ర ఖజానాలో లంకెబిందెలకు బదులు ఖాళీ మట్టి కుండలు ఉన్నాయంటూ వ్యంగ్యంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీల అమలునుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ఖజానా గురించి ఇలా మాట్లాడిన మీరే, ఇటీవల ఒక సభలో మాట్లాడుతూ సోనియా గాంధీ–రాహుల్ గాంధీ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ. 1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మీరు మాట్లాడిన తీరును చూస్తుంటే, రాష్ట్ర ఖజానా నిల్ – కాంగ్రెస్ నాయకుల జేబులు ఫుల్ అన్న విషయం అర్థమవుతుందని లేఖలో పేర్కొన్నారు.

2014 లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అనేక రకాలుగా సహాయ, సహకారాలను అందిస్తూ వస్తోంది. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, మరెన్నో మూలధన పెట్టుబడులు మొదలైనవాటి రూపంలో గత 12 సంవత్సరాల కాలంలో దాదాపు రూ. 12 లక్షల కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. అందులో రూ.2.5 లక్షల కోట్ల పన్నుల వాటా నిధులు, రూ.1.85 లక్షల కోట్ల విలువైన రహదారుల నిర్మాణం, దాదాపు రూ.36,000 కోట్లకు పైగా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మరో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే పనులు, దాదాపు రూ.40,000 కోట్ల ఉపాధి హామీ నిధులు, రూ.50,000 కోట్ల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు వివిధ ఆర్థిక సంఘాల సిఫారసుల ద్వారా అందిస్తున్న రూ.40,000 కోట్లకు పైగా నిధులు, రూ.12,000 కోట్లకు పైగా విలువైన విద్యుత్ ప్రాజెక్టులు, రూ.14,000 కోట్లకు పైగా పీఎం కిసాన్ నిధులు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లకు పైగా నిధులు, విద్య డ క్రీడలకు రూ.21,000 కోట్లకు పైగా నిధులు, దాదాపు రూ.9,000 కోట్ల ఆరోగ్య సంరక్షణ నిధులు మొదలైనవి ఉన్నాయని లేఖలో వివరించారు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల కనీస మద్దతు ధరను చెల్లించి, తెలంగాణ రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించింది. మరో రూ.60,000 కోట్ల కనీస మద్దతు ధరను చెల్లించి, తెలంగాణ రైతుల నుంచి పత్తిని సేకరించింది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను ఇవ్వడమే కాకుండా, వివిధ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థల ద్వారా దాదాపు రూ. 10 లక్షల కోట్ల ఋణాలను కూడా తెలంగాణ రాష్ట్రానికి అందించింది. వీటికి అదనంగా రాష్ట్రాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన మూలధన పెట్టుబడి నిధుల కోసం రాష్ట్రాలకు 50 సంవత్సరాల కాలపరిమితితో కూడిన వడ్డీ రహిత ఋణాలను అందించి ఆయా రాష్ట్రాల అభివృద్ధికి అదనపు సహకారాన్ని అందించాలనే ప్రధానమంత్రి మోదీ సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం "స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్(ఎస్ ఏ ఎస్ సి ఐ)" పేరిట ఒక నూతన పథకాన్ని 2020–21 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందించిన ఈ సౌలభ్యాన్ని సానుకూలంగా అందిపుచ్చుకున్న రాష్ట్రాలు 2020–21 నుండి నేటి వరకూ మూలధన పెట్టుబడితో కూడిన అనేక ప్రాజెక్టులకు అవసరమైన నిధులను ఈ ఋణాల ద్వారా సమకూర్చుకున్నాయి. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి కూడా పెద్ద ఎత్తున లబ్ధి చేకూరింది. ఎస్సీ ఏ ఎస్ సి ఐ పథకం కింద 2020–21 నుంచి 2025–26 వరకు తెలంగాణ రాష్ట్రానికి రూ. 10,000 కోట్లకు పైగా వడ్డీ రహిత ఋణాలను అందించడం జరిగింది. ఈ ఋణాలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూలధన పెట్టుబడితో కూడిన కొన్ని వందల ప్రాజెక్టులు అమలుకు నోచుకున్నాయి. మురుగునీటి నాళాలు, రోడ్ల విస్తరణ, రైల్వే లైన్ల విస్తరణ, బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, ఆసుపత్రులు, మెడికల్ నర్సింగ్ కాలేజీలు, సంక్షేమ, మైనారిటీ పాఠశాలలు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, హాస్టళ్ల నిర్మాణం, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ఓ ఆర్ ఆర్ అండ్ త్రిబుల్ ఆర్ మధ్యన రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి–మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్ లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులు ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఎంఎంటీఎస్ ఫేస్ టు కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్–కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ. 114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ. 315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓ ఆర్ ఆర్ ఎండ్ త్రిబుల్ ఆర్ మధ్యన రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ. 200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ. 300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. అన్ని రాష్ట్రాలలాగే తెలంగాణ రాష్ట్రం కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రహిత ఋణాల మీద ఆధారపడటం చూస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఎలాంటి దుస్థితిలో ఉందో తెలుస్తోంది. ఇవి మాత్రమే కాదు, రాష్ట్ర ప్రభుత్వం గతంలో తీసుకున్న ఋణాలకు వడ్డీలు చెల్లించడానికి ఋణాలు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి ఋణాలు, రైతు భరోసా నిధులకు ఋణాలు, సంక్షేమ పథకాల అమలుకు ఋణాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఋణాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేని పరిస్థితి నేడు తెలంగాణలో ఉంది. 2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోంది. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పెరుగుతున్న రాష్ట్ర తలసరి అప్పు కూడా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని తెలియజేస్తోంది. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వాస్తవాలను తెలంగాణ ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కాబట్టి, మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి ఒక పూర్తిస్థాయి శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని తెలంగాణ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి కి లేఖలో కోరారు.

# ఎల్ఐసీ ఏజెంట్ల భారీ స్కామ్

- బతికున్న వారు చనిపోయినట్లు నకిలీ డెత్ సర్టిఫికెట్లు
- ఎలాంటి అనుమానాలు రాకుండా 39 ఖాతాదారుల పేరిట పాలసీలు
- పాలసీదారులు చనిపోయారంటూ నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాల అందజేత
- అనుమానంతో విచారించగా బయటపడ్డ స్కామ్

హైదరాబాద్ : డబ్బుకు ఆశపడి ఎన్నో అడ్డదారులను ఎంచుకుంటున్నారు అక్రమార్కులు. చిన్న, చితకా బిజినెస్ అంటూ అనేక దందాలను అధికారుల కళ్లు గప్పి కొనసాగిస్తున్నారు. దొరికినంత దోచుకుంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. తాజాగా ఇదే తరహా స్కామ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బయటపడింది. భద్రాచలం ఎల్ఐసి శాఖ పరిధిలోని ఇద్దరు ఎల్ఐసీ ఏజెంట్లు నిబంధనలను పాతరేసి చేతికి అందినంత దండుకున్నారు. బతికి ఉన్న వారిపై మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి కోట్లను కాజేశారు. ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా గుట్టుగా వారి కార్యకలాపాల్ని సాగించారు.

**39 ఖాతాదారుల పేరిట పాలసీలు :** పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వాపురం మండలం సీతారామపురానికి చెందిన ఏజెంట్లు వెంకటేశ్వర్లు, సరస్వతి కలిసి గతకొంత కాలంగా ఈ దందాను సాగిస్తున్నారు. వీరిద్దరు కలిసి మొత్తం 39 మంది ఖాతాదారుల పేరిట పాలసీలు తీసుకొన్నారు. ఇలా ఎల్ఐసీకి అనుమానం రాకుండా కొంతకాలం వరకు ప్రీమియం చెల్లించారు. ఆ తర్వాత ఈ ఖాతాదారులు చనిపోయినట్టు సంస్థను నమ్మించారు. దీనికి సంబంధించిన నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు అవసరమయ్యే వాటిని సంస్థకు సమర్పించేవారు. ఈ విధంగా ఇప్పటివరకు వారి పేరు మీద వచ్చిన ఒక కోటి యాభై రెండు లక్షల రూపాయల బీమా సొమ్మును కాజేశారు.

**అనుమానంతో వివరాల సేకరణ :** గత కొంతకాలంగా వారిద్దరు ఇదే తరహాలో ఎవరికీ అనుమానం రాకుండా అక్రమంగా నగదును సంపాదిస్తున్నారు. అయితే ఖాతాదారుల్లో ఎక్కువ మంది అశ్వాపురం మండల వాసులే ఉండటంతో అధికారులకు అనుమానం వచ్చింది. వెంటనే వారు విచారణ చేపట్టారు. కొంతమంది ఖాతాదారుల కుటుంబాలను నేరుగా కలిసి వివరాలు సేకరించారు. ఈ క్రమంలో పాలసీదారులంతా బతికే ఉన్నట్లు తేలింది. నకిలీ పత్రాలు సమర్పిస్తూ వారిని మోసం చేస్తున్నారని గుర్తించిన మేనేజర్ చక్రవర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితులిద్దరిపై కేసు నమోదైంది.

**కొంతమంది ఖాతాదారులకు తెలిసినప్పటికీ :** వీరిద్దరు కలిసి జరుపుతున్న ఈ దందా గురించి కొంతమంది ఖాతాదారులకు ముందే తెలుసని విచారణలో బయటపడింది. ఆ ఖాతాదారులు నిందితుల నుంచి బీమా సొమ్ములో వాటా తీసుకుని పరోక్షంగా చేతులు కలిపినట్టు తేలింది. ఈ క్రమంలో అసలు నిందితులకు మరణ ధ్రువీకరణ పత్రాలు ఎలా వచ్చాయి, ఇతర బ్రాంచిల్లోనూ ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. దీనికి సంబంధించి మరింత లోతుగా విచారణ చేస్తున్నామని, ఈ దందాలో పాల్గొన్న వారందరినీ త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ విధంగా స్కామ్లు రోజుకు ఎక్కడో ఓ చోట బయటపడుతూనే ఉన్నాయి.




**ఆదిలాబాద్లో ప్రభుత్వ ఉద్యోగాల స్కామ్ :** ఇటీవల ఇలాంటి నకిలీ సర్టిఫికెట్ల బాగోతమే ఆదిలాబాద్లోనూ వెలుగుచూసింది. కేంద్ర పారామిలిటరీ బలగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలంటూ ఆశ చూపి డబ్బును కాజేసిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో గతేడాది మే నెలలో అక్రమ నివాస ధృవీకరణ పత్రాల జారీ వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. ఉత్తర భారతదేశానికి చెందిన 110 మంది ఇచ్చోడ మండలంలో నివాసం ఉంటున్నట్లు నివాస ధృవీకరణ పత్రాల కోసం 181 సార్లు దరఖాస్తు చేసుకున్నట్లు తెలియడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. భారత సైన్యంలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల చిరునామా ఆధారంగా స్పెషల్ బ్రాంచి పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టగా నివాస ధృవీకరణ పత్రాలు తహసీల్దార్ జారీ చేసినవి కావని తేలడంతో ఈ ఘటన వెలుగుచూసింది.

# రాజ్యసభ పోరు..బీఆర్ఎస్ లెనట్టేనా?

- బీఆర్ఎస్ పోటీలో ఉంటుందా? లేదా
- రాజ్యసభలో బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటి?

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో రాజ్యసభ స్థానాలు రెండు ఖాళీ అవుతుండగా అధికార పార్టీ ఎంఐఎం మద్దతుతో కైవసం చేసుకుంటే పార్టీ మారిన ఎమ్మెల్యేల మూలంగా ఒక్క సీటు కూడా గెలుపొందలేమని పోటీ చేసేందుకు బిఆర్ఎస్ వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి దగ్గరగా ఉంటున్నామే తప్ప తాము పార్టీ మారలేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం రాజ్యసభలో బీఆర్ఎస్కు నలుగురు ఎంపీలు ఉన్నారు. వీరిలో ఇప్పుడు ఎంపీ సురేష్ రెడ్డి పదవి కాలం ముగుస్తుంది కాబట్టి, బిఆర్ఎస్ కు ఇక మిగిలింది రాజ్య సభలో ముగ్గురు ఎంపీలు మాత్రమే. మరో రెండు సంవత్సరాల తర్వాత ఇంకో ఇద్దరి పదవి కాలం కూడా ముగియనుంది. అప్పుడు కూడా బిఆర్ఎస్ కు గెలిచే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యత్వం ఆశించే వాళ్ళు కూడా, మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఆగాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏదో ఒక ఎన్నికల హడావుడి కొనసాగుతూనే ఉంది. గత కొంత కాలంగా రాష్ట్రంలో ఎన్నికల సందడి నెలకొంది, ఎన్నిక ఏదైనా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్యనే పోటీ కనిపిస్తోంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. తాజాగా తెలంగాణలో రాజ్యసభ ఎన్నికల వేడి రాజుకుంది. అయితే రాజ్యసభ ఎన్నికల్లో ఈసారి బీఆర్ఎస్ పోటీలో ఉంటుందా? లేదా? అనేది చర్చల్లో నలుగుతోంది.

**ఈసీ షెడ్యూల్ విడుదల :** దేశ వ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ఇచ్చింది. తెలంగాణలో 2 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ కూడా విడుదలైంది. మార్చి 5 నామినేషన్ దాఖలు చేయడానికి చివరి గడువు, మార్చి 16న పోలింగ్, అదేరోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. తెలంగాణలో ఖాళీ అవ్వబోయే రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి ఉన్న అభిషేక్ సింఘ్వీ , బిఆర్ఎస్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్న సురేష్ రెడ్డి స్థానాలు ఖాళీ కాబోతున్నాయి.

**సడన్ నోటిఫికేషన్తో పార్టీల్లో కసరత్తు :** అయితే అభిషేక్ సింఘ్వీ స్థానం కూడా గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన కె.కేశవరావు రాజీనామా చేస్తే వచ్చిన స్థానమే. ప్రస్తుతం టెక్నికల్ గా బీఆర్ఎస్ నుంచిఒక స్థానం మాత్రమే ఖాళీ అవుతుంది. ప్రస్తుతం లోకసభలో బీఆర్ఎస్కి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. రాజ్యసభలో ఉన్న నలుగురు సభ్యులలో ఇప్పుడు రిటైర్ అవబోయే సురేష్ రెడ్డి ఫ్లోర్ లీడర్ గా కొనసాగుతున్నారు. ఈ ఎన్నికలలో తెలంగాణ శాసనసభలో ఉన్న ఎమ్మెల్యేలు ఓటర్లుగా ఉండనున్నారు. ఆ క్రమంలో సడన్ గా రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమకున్న బలాబలాలను విశ్లేషించుకుంటున్నాయి.

**రెండు సీట్లకు ముగ్గురు పోటీదారులు? :** తెలంగాణ అసెంబ్లీలో 119 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో ఆయా పార్టీలకు ఉన్నబలంతోనే ఇద్దరు రాజ్యసభ సభ్యులు ఎన్నిక కాబోతున్నారు. కాంగ్రెస్ రెండు రాజ్యసభ స్థానల్లో పోటీ చేయనుంది. శాసనసభలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్కు ఒక స్థానానికి పోటీ చేసే అవకాశముంది. గులాబీ పార్టీ కనుక తమ అభ్యర్థిని బరిలోకి దింపితే కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే ఇద్దరు కలిపి మొత్తం ముగ్గురు పోటీలో ఉంటారు. ముగ్గురికి పోటీ జరిగితే గెలిచే ఇద్దరిలో ఒక్కొక్కరికీ 40 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం.

**బీఆర్ఎస్కు రాజ్యసభ సీటు దూరమే? :** ఆ లెక్కన ప్రస్తుతం బీఆర్ఎస్ కి 27 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు విప్ జారీ చేసినా, వారు విప్ ఫాలో అయినా 37 మంది ఎమ్మెల్యేలు మాత్రమే బీఆర్ఎస్ కు ఉంటారు. దాంతో బీఆర్ఎస్కు పెద్దల సభలో ఎంపీ స్థానం దక్కే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో లేదు. ఈ నేపథ్యంలో పోటీకి కూడా దూరంగా ఉండాలని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీలో ఉన్న కొందరు నేతలు మాత్రం ఈ రాజ్యసభ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం ద్వారా, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు విప్ జారీ చేసే అవకాశం వస్తుంది కాబట్టి పోటీల్లో నిలబడాలని అభిప్రాయపడుతున్నారంట.




**తగ్గేదేలే అంటున్న బీఆర్ఎస్ :** పార్టీ నేతల సూచనలను బీఆర్ఎస్ అధిష్టానం మాత్రం ఒప్పుకోవడం లేదంట. బీఆర్ఎస్ పోటీలో ఉంటే 40 సీట్లు అధికారికంగా కావాలి కాబట్టి.. అన్ని సీట్లు లేకపోవడంతో బిఆర్ఎస్ వెనక్కు తగ్గే అవకాశం ఉంది. పోటీ చేసినా గెలవలేము కాబట్టి, మళ్లీ ఓడిపోయామని అనిపించుకోవడం కంటే అసలు పోటీలోనే లేకుండా ఉండడమే ఉత్తమం అని బీఆర్ఎస్ భావిస్తోందట, దీనితో ఈసారి రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీ చేయడం లేదు అనేది కన్ఫామ్ అయిందంటున్నారు.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలతోనే అసలు ముప్పు :** గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి ఒక రాజ్యసభ సీటు గెలుచుకునేంత మంది ఎమ్మెల్యేలు గెలుపు పొందగా అందులో సుమారు పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా కొనసాగుతున్నారు. వీరిపై స్పీకర్ విచారణ జరిపి బిఆర్ఎస్ లోనే ఉన్నారని క్లీన్ చీట్ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు ఒకవేళ బిఆర్ఎస్ పార్టీ విప్ జారీ చేసి రాజ్యసభ ఎన్నికల్లో పాల్గొంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఓటు వేస్తారు అన్న నమ్మకం లేదు. పోటీలో ఉండి ఓడిపోయే కంటే పోటీ చేయకపోవడమే ఉత్తమం అని భారత రాష్ట్ర సమితి భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రెండు సీట్లు తామే గెలుపొందుతామన్న ధీమాలో ఉంది.

# తెలంగాణ నేతలకు రాహుల్ గాంధీ వార్నింగ్

- అధికారంలోఉన్నా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘోర ఓటమిపై ఆరా
- కార్పొరేషన్ గెలుచుకునే అవకాశం ఉన్నా చేతులెత్తేయటంపై ఆగ్రహం
- మీ పద్దతి బాగాలేదు... పార్టీప్రతిష్టని రోజురోజుకు దిగజార్చుతున్నారంటూ నిలదీత
- పద్దతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరికలు

తెలంగాణ బ్యూరో: : కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవలేదు.. ఇక అధికారంలో ఉన్నా కూడా పార్లమెంటు స్థానం కూడా వరుసగా మూడో సారి చేజార్చుకుంది. ఇక ఎమ్మెల్సీ స్థానంలో పాటు అర్బన్ బ్యాంక్ చైర్మన్ పదవి కూడా దక్కలేదు. తాజాగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘోరంగా చతికిల పడింది. అధికార పక్షం కాబట్టి మిగిలిన పార్టీల మద్దతుతో కార్పొరేషన్ గెలుచుకునే అవకాశం ఉన్నా కూడా చేతులెత్తేసింది. ఆ క్రమంలో కాంగ్రెస్ హైకమాండ్ కరీంనగర్ కాంగ్రెస్ నేతలపై సీరియస్ అయిందంట.. మున్సిపల్ కార్పొరేషన్ని చేజేతులా పోగొట్టుకోవడంతో స్వయంగా రాహుల్గాంధీ పద్దతి మార్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారంట. అదే ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా తయారైంది.

**కాంగ్రెస్ లీడర్లపై అసహనం వ్యక్తం**

అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు తయ్యారైంది కరీంనగర్ కాంగ్రెస్ పరిస్థితి. ఒకప్పుడు.. అంటే గులాబీ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు కరీంనగర్లో ప్రభావం చూపించిన కాంగ్రెస్, తర్వాత విజయాలకు ముఖం వాచిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన కరీంనగర్ అసెంబ్లీ, లోక్సభ, మున్సిపల్ కార్పొరేషన్లలో కారు జోరే కొనసాగుతూ వచ్చింది. గత రెండు ఎన్నికల నుంచి కరీంనగర్ ఎంపీగా బీజేపీ నేత బండి సంజయ్ సత్తా చాటుకుంటున్నారు. కరీంనగర్ ఎంపీగా 2009లో ఆఖరి సారి, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ గెలిచారు. ఆ క్రమంలో వరుస ఓటములతో కాంగ్రెస్ ప్రతిష్టని దిగజార్చారంటూ సాక్షాత్తు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీకి పిలిపించుకొని మంత్రులు, కాంగ్రెస్ లీడర్లపై అసహనం వ్యక్తం చేశారంట మీ పద్దతి బాగాలేదు... పార్టీప్రతిష్టని రోజురోజుకు దిగజార్చుతున్నారు.. పరిస్థితి ఇలాగే కొనసాగితే మీపై చర్యలు తిసుకుంటా...అవసరమైతే వేటు వేస్తానంటూ రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చెయ్యడంతో కాంగ్రెస్ నేతలందరూ మౌనంగా ఉండిపోయారంట...ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కూడా కరీంనగర్ లీడర్లపై అసహనం..ఆగ్రహం వ్యక్తం చేశారని విశ్వసనీయంగా తెలిసింది.. మున్సిపల్ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ చర్చనీయాంశంగా మారింది. అక్కడ ఖచ్చితంగా గెలవాలి.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కరీంనగర్ కార్పొరేషన్లో పాగా వేయగలుగుతుందని అందరూ భావించారు. అయితే ఎన్నికల సమయంలో పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు, క్షేత్రస్థాయిలో సమన్వయ లోపం కరీంనగర్ మేయర్ పీఠం దక్కకుండా చేశాయని కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టికి వెళ్లిందంట. ఇదే అంశంపై నివేదికలు తెప్పించుకున్న ఢిల్లీ పెద్దలు జిల్లా నేతలని పిలిపించి అక్షింతలు వేసి మరి పంపారంటున్నారు. తెలంగాణ లో హైదరాబాదు, వరంగల్ తరువాత అతిపెద్ద కార్పొరేషన్ కరీంనగర్. అక్కడ ఖచ్చితంగా గెలవాలని మొదటినుంటి కాంగ్రెస్ భావించింది. స్వయంగా ముఖ్యమంత్రి కరీంనగర్ లో సభపెట్టి ప్రచారం నిర్వహించి హామీలు నెరవేర్చుతానని ప్రకటించారు. సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ ఇంచార్జ్గా జిల్లా నేతలు అందరూ కలిసి కట్టుగా పనిచేయడంలో.. అభ్యర్థుల ఎంపికలలో విఫలం అయ్యారన్న చర్చ జరుగుతోంది. ఒకవైపు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు , అర్బన్ డీసీసీ అధ్యక్షుడు అంజన్ కుమార్ తమకి నచ్చిన వారికి పట్టుబట్టి టికెట్ ఇప్పించడంతో పదిహేను చోట్ల గెలిచే సీట్లని కాంగ్రెస్ కోల్పోయినట్లు తేలిందంట.

**మునిసిపాలిటి మీదే ఎక్కువ ఫోకస్ :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న మేడిపల్లి సత్యం ఈ టికెట్ల లొల్లి తనకెందుకు అనుకున్నారంట... పార్టీ పాలసీ ప్రకారం తన మాట నెగ్గకపోవడంతోనే టికెట్ విషయంలో జోక్యం చేసుకోలేదంట. చివరలో తన నియోజకవర్గ కేంద్రమైనచొప్పదండి మునిసిపాలిటి మీదే ఎక్కువ ఫోకస్ చేసి అక్కడ సత్యం దాన్ని కాంగ్రెస్ వశం చేశారు. కరీంనగర్ కార్పొరేషన్లో బీఆర్ఎస్ వీక్ అయినప్పటికి దానిని కాంగ్రెస్ తనకి అనుకూలంగా మలుచుకోవడంలో ఫెయిల్ కావడంతో .. అది బండిసంజయ్కి పెద్ద అసెట్గా మారి మెజార్టీ కార్పొరేటర్లను గెలిపించుకున్నారు.

**పార్టీ నేతలు కాంగ్రెస్ లోకి రావడానికి అవకాశం :** 14 సీట్లు గెలిచి సెకండ్ లార్జెస్ట్ పార్టీ గా నిలిచిన కాంగ్రెస్ , ఎంఐఎం ,ఇండిపెండెంట్ లు, బీఅర్ఎస్ లతో కలిసి మేయర్ పీఠం గెలుచుకునే అవకాశం ఉన్నా కూడా సమన్వయం లేక చేతులెత్తేసింది...ఇప్పుడు ఇదే అధిష్టానం కరీంనగ్ కాంగ్రెస్ లిడర్లను ఢిల్లీకి పిలిచి అక్షింతలు చెయ్యడానికి కారణం అయ్యిందంట. ఇతర పార్టీ నేతలు కాంగ్రెస్ లోకి రావడానికి అవకాశం ఉన్న కూడా, ఫెయిల్ అవ్వడమే కాకుండా వారిని కాంగ్రెస్ లోకి రావద్దని కొందరు బెదిరించారని.. సంబంధిత ఆడియో లు ముందు పెట్టి హైకమాండ్ వాతలు పెట్టిదంట. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్లో బాధ్యులుగా ఉన్న కాంగ్రెస్ నేతలు నాలుగు గ్రూపులుగా ఉండడాన్ని కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ గా తిసుకుని పద్దతి మార్చుకోవాలని గట్టిగానే హెచ్చరించిందంట.




## మే 11 నుంచి తెలంగాణలో జనాభా లెక్కలు

- మొదటి దశ కార్యకలాపాలకు సిద్ధం కావాలి
- మొట్టమొదటిసారిగా పూర్తి డిజిటల్ జనాభా లెక్కింపు
- దేశంలోనే ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవటం ఖాయం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



హైదరాబాద్ః తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రాష్ట్ర జనాభా గణన కార్యకలాపాల డైరెక్టర్ భారతి హోళికెరితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లకు రాబోయే జనాభా గణన ప్రక్రియకు సంబంధించిన వివరణాత్మక పద్ధతులు, సంసిద్ధత గురించి వివరించారు. క్షేత్రస్థాయి డేటా సేకరణ కోసం అంకితమైన మొబైల్ అప్లికేషన్ ద్వారా మొత్తం ప్రక్రియ జరుగుతుందని, రియల్–టైమ్ డేటా క్యాప్చర్, మెరుగైన కచ్చితత్వం, పారదర్శకత, వేగవంతమైన ప్రాసెసింగ్ను చేస్తుందని సీఎస్ తెలిపారు.

మే 11 నుండి మొదటి దశ జనాభా లెక్కల కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. 2027 జనాభా లెక్కల కోసం హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్మే 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతుందని సీఎస్ వెల్లడించారు. 2027 జనాభా లెక్కలు భారతదేశంలో మొట్టమొదటిసారిగా పూర్తిగా డిజిటల్ జనాభా లెక్కలు కావడం వల్ల ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.

'డిజిటల్ చొరవలో భాగంగా హౌస్ లిస్టింగ్ కార్యకలాపాలు ప్రారంభానికి 15 రోజుల ముందు స్వీయ–గణన ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీని వలన పౌరులు తమ డేటాను నియమించిన వేదిక ద్వారా స్వచ్ఛందంగా ఆన్లైన్లో సమర్పించడానికి వీలు కల్పిస్తుంది.' అని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు.

అన్ని జిల్లాల కలెక్టర్లను సమగ్ర భౌగోళిక కవరేజీ చేయాలని సీఎస్ రామకృష్ణారావు ఆదేశించారు. మారుమూల నివాసాలు, గిరిజన కుగ్రామం లేదా పట్టణ మురికివాడను గణన ప్రక్రియ నుండి వదిలివేయకూడదని నొక్కి చెప్పారు. చేరుకునేందుకు ఇబ్బందిపడే ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ప్రతీ చోటకు వెళ్లి జనాభా లెక్కలు నమోదు చేయాల్సిందేనన్నారు.ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు సహా క్షేత్రస్థాయి కార్యకర్తలకు నిర్మాణాత్మక శిక్షణ అవసరాన్ని రామకృష్ణారావు గుర్తు చేశారు. 'పూర్తిగా డిజిటల్ జనాభా గణన విజయం క్షేత్రస్థాయి సిబ్బంది సాంకేతిక నైపుణ్యం, సంసిద్ధతపై ఆధారపడి ఉంటుంది. సమావేశంలో, కలెక్టర్లు సన్నాహక కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షించాలి. లాజిస్టికల్ లేదా కార్యాచరణ అడ్డంకులను ముందుగానే పరిష్కరించాలి.' అని సీఎస్ రామకృష్ణారావు స్పష్టం చేశారు.తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్.. రాష్ట్ర స్థాయి నుండి క్షేత్రస్థాయి కార్యకర్తల కోసం నిర్మాణాత్మక శిక్షణ క్యాస్కేడ్ నమూనాను ఈ సమావేశంలో ప్రదర్శించారు. 'సజావుగా, సురక్షితమైన డేటా సేకరణను నిర్ధారించడానికి మొబైల్ ఆధారిత అప్లికేషన్లు, బ్యాకెండ్ పర్యవేక్షణ విధానాలతో సహా అధునాతన డిజిటల్ వ్యవస్థల ఉపయోగిస్తున్నాం.' అని భారతి హోళికెరి తెలిపారు.

## గల్ఫ్ దేశాల్లో 15 లక్షల మంది తెలంగాణ వాసులు

### ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధంతో కుటుంబ సభ్యుల్లో భయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ నుంచి లక్షలాది మంది జనం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి పనిచేస్తున్నారు. ఇక్కడ చేయడానికి పనుల్లేక, చేసిన పనులకు సరైన డబ్బులు రాకపోవడంతో.. విదేశాలకు వెళ్లి కష్టపడితే ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో చాలా మంది వెళ్తున్నారు. అక్కడికి వెళ్లిన వారు బాగా సంపాదిస్తుండటంతో ఫ్రెండ్స్, కుటుంబ సభ్యులు, తెలిసిన వాళ్లు కూడా ఆయా దేశాలకు వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇరాన్, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, ఒమన్, ఖతార్, కువైట్ వంటి దేశాల్లో భారీ సంఖ్యలో భారత్ నుంచి వెళ్లిన వాళ్లు ఉన్నారు. అందులో ఒక్క తెలంగాణ నుంచే దాదాపు 15 లక్షల మంది ప్రజలు ఈ గల్ఫ్ దేశాల్లో రకరకాల పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంతో అక్కడ ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితి ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారింది.అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్పై యుద్ధం ప్రకటించగా.. ఈ దాడులు మొత్తం గల్ఫ్ దేశాలకు అంటున్నాయి. దీంతో ఆయా దేశాల్లో ఉన్న తెలుగువారి భద్రతపై తెలుగు రాష్ట్రాల్లోని కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇక తెలంగాణ నుంచి గల్ఫ్ దేశాల్లో 15 లక్షల మంది తెలంగాణవాసులు ఉండగా.. అందులో 9 లక్షల మంది ఉత్తర తెలంగాణకు చెందినవారే ఉండడం గమనార్హం. ఇక సౌదీ అరేబియా, దుబాయ్, షార్జా, అబుదాబీ, ఒమన్, ఖతార్, బహ్రెయిన్, కువైట్ దేశాల్లో మొత్తంగా 90 లక్షల మంది భారతీయులు ఉండగా.. అందులో 15 లక్షల మంది తెలంగాణ, మరో 15 లక్షల మంది ఆంధ్రప్రదేశ్కు చెందిన వారు ఉన్నారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇక ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 2.5 లక్షల మంది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మరో 2 లక్షల మంది.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 1.5 లక్షల మంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి జీవిస్తున్నారు. ఇక సిద్దిపేట జిల్లాకు చెందిన 15 వేల మంది పలు రకాల పనులు చేస్తున్నారు. ఒక్క ఇజ్రాయెల్లోనే నిజామాబాద్ జిల్లా నుంచి 700 మంది పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారు యూఏఈ, ఒమన్ వంటి దేశాల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు.ఇజ్రాయెల్, అమెరికా దేశాలపై కోపంతో.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ సైన్యం క్షిపణి, డ్రోన్లతో విరుచుకుపడుతోంది. దీంతో ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లోని చాలా కంపెనీల్లో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే గత రెండు రోజులుగా వలస కార్మికులు మొత్తం బంకర్లలోనే తలదాచుకుంటున్నారు. నిత్యం సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం వరకు బాంబుల శబ్దాలు దద్దరిల్లిపోతున్నాయని.. బంకర్లలో దాక్కొని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నట్లు అక్కడి ఉన్నవారు తమ కుటుంబ సభ్యులకు చెబుతున్నారు. వారు అక్కడ క్షేమంగానే ఉన్నట్లు చెప్పినా.. ఇక్కడ ఉన్న వారు మాత్రం భయం గుప్పిట్లోనే జీవిస్తున్నారు. ఇక మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్లు వలస కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి వారికి ధైర్యం చెబుతున్నారు. ప్రభుత్వం తరఫున చేయాల్సిన సాయాన్ని చేస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాల్లో ఉన్నవారిని రక్షించేందుకు అన్ని చర్యలు చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా వెల్లడించారు.మరోవైపు.. గల్ఫ్ కార్మికుల సమాచారం తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ టోల్ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. అబుదాబీ (యూఏఈ) టోల్ఫ్రీ నంబర్ 800–46342.. వాట్సాప్ 0971543 090571.. కువైట్ 096565 501946.. బహ్రెయిన్ 00973–39418071.. మస్కట్ (ఒమన్) 800 71 234.. జోర్డాన్ 00962 770422 276.. బాగ్దాద్ (ఇరాక్) 0964 771 651 1185.. టెహ్రాన్ (ఇరాన్) 09891 281 09115.. సౌదీ అరేబియా 00 966 114 884 697.. దోహా (ఖతార్) 00974 5564 7502.. పాలస్తీనా 0970 592916418 నంబర్లకు సంప్రదించి తమ వారి క్షేమ సమాచారం తెలుసుకోవచ్చని సూచించారు.




# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ

- జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- కలెక్టర్లకు గ్రేడింగ్‌పై సర్కారు దృష్టి
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్లతో సీఎం సమావేశం
- 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' పై నిరంతరం సమీక్షిస్తానని సూచన

సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. మంగళవారం సచివాలయంలో కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'పై కలెక్టర్లకు సీఎం కీలక సూచనలు చేశారు. ఈ పథకాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తానన్నారు. 99 డేస్ యాక్షన్ ప్లాన్ 99 ప్రోగ్రాంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలన్నారు.

**ప్రతి నెల బిల్లులు:** ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ది దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలని తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**కలెక్టర్లకు గ్రేడిలగ్ పై సర్కారు దృష్టి :** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోంది ఈ నేపథ్యంలో రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఈ సదస్సులో పరిపాలనలో వేగం, సమన్వయం, లక్ష్య సాధనపై కలెక్టర్లకు సీఎం కీలక దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కే. రామకృష్ణారావు ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలతో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను బేరీజు వేసుకోవడానికి వీలుగా కలెక్టర్లందరూ తమ జిల్లాలకు సంబంధించిన సమగ్ర సమాచారంతోఈ సదస్సుకు హాజరైనట్లు తెలుస్తోంది.

జిల్లాల్లో బాగా పని చేసిన కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు చెబుతున్నారు. తమ ప్రభుత్వం పనితీరుకే ప్రయార్టీ ఇస్తామని బాగా పని చేసిన కలెక్టర్లకు ప్రమోషన్లు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అనేక సందర్భాల్లో చెబుతూ వచ్చారు. ఈ మేరకు ఏసీ రూములు వదిలి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు విడిగా కలిసి దిశానిర్దేశం చేశారని తెలుస్తోంది.

ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.

## నేడు తేలనున్న రాజ్యసభ స్థానాలు

- అవకాశం ఇవ్వాలని అడుగుతున్ననలుగురు నేతలు
- ఒకరికా? ఇద్దరికా? అధిష్టానం ఇవ్వనున్న క్లారిటీ
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది నేడు బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు.

**మావోయిస్టులు వస్తే ఆహ్వానిస్తాం :** నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## 3 వారాల్లో ఎన్నిక ముగించండి

- ఈసీకి, కలెక్టర్లకు ధర్మాసనం ఆదేశం
- ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠంపై హైకోర్టు కీలక తీర్పు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వివాదానికి కేంద్ర బిందువుగా మారిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. ఈ ఎన్నికల ప్రక్రియను రాబోయే మూడు వారాల్లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. కౌన్సిలర్లు ఎవరి ఒత్తిడికి లోనవ్వకుండా స్వచ్ఛందంగా తమ మద్దతును తెలుపుకునేలా చర్యలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. చైర్మన్ ఎన్నికపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ఎన్నికల రిటర్నింగ్ అధికారిదేనని కోర్టు తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఉన్న సందిగ్ధతను తొలగించి ఎన్నికల ప్రక్రియను మూడు వారాల్లోగా పూర్తి చేసి, నూతన పాలకవర్గాన్ని ప్రకటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కాగా, మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోవడం కలకలం రేపింది. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియపై స్టే విధించింది. అయితే, స్టే ఉత్తర్వులు వచ్చే సమయానికే ఎన్నిక ముగిసిందని, బీఆర్ఎస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి మెజారిటీ సాధించారని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది.

## మూసీ ప్రాజెక్టులో పర్యావరణ విధ్వంసం

చెట్ల నరికివేతపై ఎన్‌హెచ్ఆర్‌డీలో కేసు నమోదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మూసీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై జాతీయ మానవ హక్కుల కమిషన్? లో కేసు నమోదు అయింది. మూసీ ప్రాజెక్టు పేరుతో ఈ నది తీర ప్రాంతాల్లో విపరీతమైన పర్యావరణ విధ్వంసం జరుగుతోందని దీన్ని అడ్డకోవాలని ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మనేని హెన్ఎచ్?ఆర్?సీని ఆశ్రయించారు. ఎలాంటి సమగ్ర అధ్యయనం లేకుండా లంగర్ హౌస్, నార్సింగి, రాందేవ్‌గూడ ప్రాంతాల్లో శతాబ్దాల నాటి వేలాది చెట్లను నరికివేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పర్యావరణ ప్రభావం, సామాజిక ప్రభావంపై ఎటువంటి సోషల్ ఇంపాక్ట్ స్టడీ నిర్వహించకుండా పనులు ప్రారంభించారని ఆయన తన ఫిర్యాదులో ఆరోపించారు. ప్రజల జీవనాధారాలపై తీవ్ర ప్రభావం చూపే విధంగా మూసీ తీరాలను ధ్వంసం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అమలు సంస్థ అయిన మూసీ రివర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ.వి. నరసింహా రెడ్డికి చెట్ల నరికివేతను తక్షణమే నిలిపివేయాలని, పర్యావరణానికి హానికరమైన పనులను ఆపేలా ఎన్‌హెచ్ఆర్‌సీ ఆదేశాలు జారీ చేయాలని రామారావు ఇమ్మనేని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని కోరారు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న హెన్ఎచ్?ఆర్?సీ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. పర్యావరణ పరిరక్షణలో నిర్లక్ష్యం సహించబోమని మూసీ తీరాల రక్షణకు చట్టపరమైన పోరాటం కొనసాగుతుందని రామారావు ఇమ్మనేని స్పష్టం చేశారు.

# అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నెరవేర్చాం

- కోతలు, అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా
- నిన్న ఒక్క రోజే 18,139 మెగావాట్లు వాడకం
- భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం మరోసారి తన అప్రతిహత ప్రగతిని చాటుకుంది , రాష్ట్ర విద్యుత్ సంస్థలు మంగళవారం ఉదయం 11:01 గంటలకు నమోదైన 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను ఎటువంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాయి, ఇది రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక గరిష్ట డిమాండ్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు . రాష్ట్ర విద్యుత్ సంస్థ చరిత్రలోనే గరిష్ట డిమాండ్ ను ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసి నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేసిన విద్యుత్తు రంగంలోని ఉన్నతాధికారులు, యావత్ సిబ్బందికి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం(3/3/26)న ఓ ప్రకటన విడుదల చేశారు. "ఈ మైలురాయి తెలంగాణ ఆర్థిక వృద్ధి, కార్యనిర్వహణ సామర్థ్యం, మరియు అద్భుత సమన్వయానికి నిదర్శనం అని ప్రకటనలో పేర్కొన్నారు. భౌగోళికంగా చిన్న రాష్ట్రం అయినప్పటికీ, పెద్ద రాష్ట్రాల గరిష్ట లోడ్లను సమానంగా లేదా అధిగమించే స్థాయికి చేరుకున్నాం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రగతి పారిశ్రామిక, వ్యవసాయ, పట్టణాభివృద్ధిలో మన వేగాన్ని స్పష్టం చేస్తోంది అన్నారు.

**జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రతిభ**

18,139 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్రం, సుమారు 19,900 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను నమోదు చేసిన మధ్యప్రదేశ్, అలాగే 19,600--20,600 మెగావాట్ల మధ్య గరిష్ట డిమాండ్ నమోదైన రాజస్థాన్ వంటి పెద్ద రాష్ట్రాలకు సమానంగా నిలిచింది అన్నారు. భూభాగం, జనాభా పరంగా చిన్నదైనా తెలంగాణ తన సామర్థ్యాన్ని చాటింది అన్నారు. అదేవిధంగా పంజాబ్, హర్యానా, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి పారిశ్రామిక రాష్ట్రాల కంటే ఎక్కువ గరిష్ట డిమాండ్‌ను తెలంగాణ నమోదు చేసిందనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. భౌగోళికంగా చిన్నదైనా, అధిక విద్యుత్ వినియోగ సాంద్రత కలిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. ఐటీ, ఔషధ తయారీ, తయారీ రంగం, సాగునీటి విస్తరణ వంటి రంగాల్లో వేగవంతమైన వృద్ధి దీనికి ప్రధాన కారణం అని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది అన్నారు.

**భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా తెలంగాణ**

"తెలంగాణ కేవలం సమకాలీన అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, రాబోయే వేసవి గరిష్ట డిమాండ్‌లకు ముందస్తు ప్రణాళికలతో పూర్తిగా సిద్ధంగా ఉంది. బలమైన గ్రిడ్ వ్యవస్థ, ముందుచూపు ప్రణాళిక, సమన్వయంతో ఉన్న వ్యవస్థ మన బలం." అన్నారు. "తెలంగాణ విద్యుత్ రంగం అభివృద్ధిని ముందుకు నడిపేలా రూపుదిద్దుకుంది. కంట్రోల్ రూమ్ ల నుంచి నుంచి ఫీల్డ్ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరి కృషి వల్లే ఈ విజయాన్ని సాధించాం. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది," అని డిప్యూటీ సీఎం అన్నారు.

**వేగవంతమైన డిమాండ్ పెరుగుదల**



2023-24: గరిష్ట డిమాండ్15,623 మెగావాట్లు (08.03.2024)
2024--25 గరిష్ట డిమాండ్: 17,162 మెగావాట్లు(20.03.2025)
2025--26 (మునుపటి గరిష్టం): 17,162 మెగావాట్లు
2026 (ప్రస్తుతం): 18,139 మెగావాట్లు(03.03.2026)



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు.

# ప్రజలే కేంద్రంగా పాలన సాగించాలి

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలి
- సంక్షేమ పథకాల అమలులో అంకితభావం అవసరం
- అభివృద్ధి-సంక్షేమానికి సమతుల్యం పాటించాలి
- కొత్త కలెక్టర్లతో మంత్రి పొంగులేటి

మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు.

సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాపాలనలో 'ప్రజలే కేంద్రంగా' పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. "ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి. అధికార యంత్రాంగం అంతా ఒక టీమ్‌లా కలిసి పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి" అని ఆయన చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.

# మహిళా సంఘాలకు బీమా భరోసా

- ప్రమాద బీమా, లోన్ బీమా కింద ఇప్పటి వరకు రూ. 246 కోట్లు చెల్లింపు
- బీమా భరోసాతో ధైర్యంగా వ్యాపార విస్తరణలో ముందుకు వస్తున్న మహిళలు
- మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రమాద బీమా, లోన్ బీమా పథకాలు ఆర్థిక రక్షణ కవచంలా నిలుస్తున్నాయని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళల కుటుంబాలకు భరోసా కల్పించడం, వారి ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘం (ఎస్‌హెచ్‌జీ)లోని మహిళలు ఎవరైనా అనుకోని సందర్భంలో మరణిస్తే వారు తీసుకున్న రుణాన్ని చెల్లించేందుకు పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడేవని మంత్రి గుర్తుచేశారు. కుటుంబ సభ్యులు చెల్లించలేని పరిస్థితి ఉంటే ఇతర గ్రూపు సభ్యులే ఆ రుణభారం మోయాల్సి వచ్చేదని చెప్పారు. ఏదేని కారణంతో సభ్యురాలు బ్యాంకు రుణం చెల్లించకపోతే ఆ భారం ఇతర సభ్యులపై పడుతూ, వారు కూడా చెల్లించలేని పక్షంలో బ్యాంకులు ఆయా సంఘాలను 'బ్లాక్ లిస్ట్'లో పెట్టేవని వివరించారు. దీని వల్ల కొత్త రుణాలు మంజూరు కాక చాలా సంఘాలు ఇనాక్టివ్‌గా మారాయన్నారు. ఈ అవస్థలకు చెక్ పెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ మహిళలకు రుణ బీమాను వర్తింపజేయాలని నిర్ణయించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు జీవిత బీమాతోపాటు వారు పొందిన రుణాలపైనా బీమా వర్తింపజేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత బ్యాంకు రుణం తీసుకున్న మహిళ మరణిస్తే సంబంధిత రుణాన్ని ప్రభుత్వమే చెల్లించే విధంగా వ్యవస్థను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా పథకం కింద ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ప్రమాద మరణం సంభవించిన పక్షంలో రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బీమా పథకం అమల్లోకి వచ్చిన 2024 నుంచి ఇప్పటివరకు 231 క్లెయిమ్స్ ను పరిష్కరించి, మొత్తం రూ. 23.1 కోట్లు లబ్ధిదారుల కుటుంబాలకు అందించినట్టు మంత్రి చెప్పారు. అనుకోని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా ఈ పథకం పెద్ద ఊరటనిస్తోందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా లోన్ బీమా పథకం ద్వారా మహిళా సంఘ సభ్యులు బ్యాంకుల వద్ద తీసుకున్న బకాయి రుణాలకు గరిష్ఠంగా రూ. 2 లక్షల వరకు బీమా కవరేజీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 2,993 క్లెయిమ్స్ ను ప్రాసెస్ చేసి మొత్తం రూ. 223.7 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. లోన్ బీమా, ప్రమాద బీమా అమలులోకి వచ్చిన తర్వాత అనేక మహిళా సంఘాలు మళ్లీ క్రియాశీలకంగా మారినట్లు మంత్రి సీతక్క తెలిపారు. కొత్త సభ్యులు సంఘాలలో చేరుతున్నారని, బీమా భరోసాతో మహిళలు ధైర్యంగా వ్యాపారాలు విస్తరించుకుంటున్నారని చెప్పారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గులాబీ దళపతి, మాజీ సీఎం కేసీఆర్ తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం నాడు ఆయన ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కలిశారు. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది.

# కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ

- అసెంబ్లీ సెషన్స్, రాజ్యసభ ఎన్నికలపై చర్చ!
- రాజ్యసభ ఎన్నికల వ్యూహం పైనే కేసీఆర్‌తో ప్రత్యేకంగా భేటీ
- కాంగ్రెస్ బుల్డోజర్ రాజకీయాల గురించి కేసీఆర్‌కు వివరణ
- ఈ అంశాలపై తాజాగా ప్రాధాన్యతను సంతరించుకున్న వైనం

**రాజ్యసభ ఎన్నికల వ్యూహం..**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్, కేటీఆర్‌కు దిశానిర్దేశం చేశారు. సంఖ్యాబలం, అభ్యర్థుల ఎంపిక, ఇతర రాజకీయ సమీకరణల చర్చించనున్నారు. అదేవిధంగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన తీరుపై కూడా డిస్కస్ చేయనున్నట్లుగా తెలుస్తోంది. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎలా నిలదీయాలి, సభలో పార్టీ గొంతుకను ఎలా బలంగా వినిపించాలనే అంశాలపై కేటీఆర్‌కు కేసీఆర్ పలు సూచనలు చేయనున్నట్లుగా సమాచారం. చివరగా జిల్లాల వారీగా పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేయడం లాంటి అంశాలు కూడా ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చాయని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

**రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యంపై కేసీఆర్ ఆరా?**

రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం పై కేసీఆర్ ఆరా తీస్తున్నారు. ఇటీవల ఈ అంశంపై కేటీఆర్ మీడియా ముఖంగా ఆరోపణలు చేశారు. ఒకవైపు దేశంలో బీజేపీ బుల్డోజర్ రాజ్యం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా ఇతర నేతలు చెబుతున్నారని, మరి తెలంగాణలో జరుగుతున్న బుల్డోజర్ రాజ్యాన్ని కాంగ్రెస్ ఎందుకు ఆపడం లేదని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానానికి పంపిస్తున్న సంచుల కట్టల కోసం

సీఎం రేవంత్ రెడ్డి చూసి చూడకుండా వదిలేస్తున్నారన్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి తెలిసిన పాలన కేవలం ఇండ్లను కూలగొట్టడం, భూములు ఆక్రమించడం, రియల్ ఎస్టేట్ దందా చేయడం, దానికోసం పేదల జీవితాలను పూర్తిగా నాశనం చేయడమే అని కేటీఆర్ గుర్తు చేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ బాధిత కుటుంబాలతో మూసీ దండి మార్చ్ కార్యక్రమంలో భాగంగా మూడున్నర కిలోమీటర్ల పాదయాత్రలో ఇటీవల కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగానే కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఒక్క ప్రాజెక్టు గానీ, ఒక్క ఇల్లు గానీ, ఒక్క రోడ్డు గానీ వేయకుండా కేవలం విధ్వంసమే తన విధానంగా పెట్టుకుని ముందుకు పోతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఒక్క రెండు సంవత్సరాల పాటు మూసీ బాధితులు తమ భూములను, అపార్ట్‌మెంట్లను కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలని... వారికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు. తిరిగి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ కోసం ఎవరి భూములు, ఇళ్లు పోకుండా చూస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అపార్ట్‌మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ఎన్ని రకాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా... వినిపించుకోకుండా కర్కశంగా ఇళ్లను ఖాళీ చేయిస్తూ, బెదిరింపులకు దిగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం ఆరోపించారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## సంక్షోభం దిశగా ప్రపంచం?

ఇరాన్‌తో నెలకొన్న తాజా యుద్ధం, హోర్ముజ్ జలసంధి వద్ద తలెత్తిన ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునాదులను కదిలిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడి చమురులో దాదాపు ఐదింట ఒక వంతు వాటా ఈ ఇరుకైన సముద్ర మార్గం గుండానే సాగుతుంది. ఇరాన్ తన భౌగోళిక బలాన్ని ఉపయోగించి ఈ జలసంధిని మూసివేస్తే లేదా అక్కడ యుద్ధ నౌకల మధ్య ఘర్షణలు తలెత్తితే, చమురు రవాణా చేసే ట్యాంకర్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు లభ్యత తగ్గిపోయి, ధరలు ఊహించని రీతిలో పెరుగు తాయి, ఇది ప్రతి దేశంపై పెను ప్రభావాన్ని చూపుతుంది. చమురు ధరల పెరుగుదల నేరుగా ద్రవ్యోల్బణానికి దారితీ స్తుంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా వ్యవస్థ ఖరీదైనదిగా మారుతుంది. దీనివల్ల పొలాల నుండి నగరాలకు వచ్చే కూరగాయలు, పండ్లు, పాలు, ఇతర నిత్యా వసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతా యి. సామాన్య ప్రజల ఆదాయంలో మెజారిటీ భాగం కేవలం ఆహారం, ప్రయాణాలకే ఖర్చవుతుంది, దీనివల్ల వారి కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోతుంది. విలాసవం తమైన వస్తువులు, గృహోపకరణాల అమ్మ కాలు తగ్గిపోయి, మార్కెట్‌లో నగదు చలామణి మందగిస్తుంది. ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన ఈ అస్థిరత వల్ల కంపెనీలు తమ వ్యాపార విస్తరణను నిలిపివేస్తాయి. ముడి చమురు ధరల పెరుగుదల వల్ల తయారీ రంగంలో ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది, ఇది సంస్థల లాభాలను దెబ్బతీ స్తుంది. నష్టాలను తగ్గించుకో వడానికి కంపెనీలు కొత్త ఉద్యోగాల భర్తీని నిలిపివేయ డమే కాకుండా, ఉన్న ఉద్యోగులను తొలగించడం ప్రారంభిస్తాయి. దీనివల్ల నిరుద్యో గం విపరీతంగా పెరిగి, యువతలో అసహనం, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయి. దేశంలో నిరుద్యోగిత రేటు పెరగడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయి.

పెట్టుబడిదారుల దృక్కోణంలో చూస్తే, యుద్ధ వాతావరణం ఉన్నప్పుడు వారు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడానికి మొగ్గు చూపుతారు. స్టాక్ మార్కెట్లు కుప్పకూ లడం వల్ల దేశీయ సంపద కరిగిపోతుంది. కొత్తగా పరిశ్రమలు స్థాపించే వారు లేదా విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి వెనుకాడుతాయి, దీనివల్ల దేశంలోకి వచ్చే విదేశీ మారక ద్రవ్యం తగ్గిపోతుంది. బ్యాంకులు కూడా వడ్డీ రేట్లను పెంచడం వల్ల రుణాలు తీసుకోవడం కష్టతరంగా మారుతుంది, ఇది పారిశ్రామిక వృద్ధిని మరింత అణచివేస్తుంది. ఈ పరిణామాలన్నీ దేశ స్థూల జాతీయోత్పత్తి అంటే ఆర్థిక వృద్ధి రేటును మంద గింపజేస్తాయి. ఎగుమతులు తగ్గి దిగుమతుల భారం పెరగడం వల్ల వాణిజ్య లోటు ఏర్పడుతుంది. ప్రభుత్వం తన బడ్జెట్‌లో ఎక్కువ భాగాన్ని చమురు దిగుమతులకే కేటాయించాల్సి రావడంతో, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల వంటి రంగాలకు నిధుల కొరత ఏర్పడుతుంది. ఇరాన్ యుద్ధం వల్ల తలెత్తే ఈ హోర్ముజ్ జలసంధి సమస్య కేవలం ఒక దేశానికో లేదా ఒక ప్రాంతానికో పరిమితం కాకుండా, ప్రపంచ వ్యాప్త ఆర్థిక మాంద్యానికి, సుదీర్ఘ కాలం పాటు కొనసాగే ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుంది. ఈ ఆర్థిక సంక్షోభం కేవలం వస్తువుల ధరల పెరుగుదలతోనే ఆగదు, ఇది దేశాల ద్రవ్య విధానాలను కూడా తలకిందులు చేస్తుంది. చమురు ధరల పెరుగుదల వల్ల రూపాయి విలువ పడిపోవడం ప్రారంభమవుతుంది, దీనివల్ల విదేశాల నుండి దిగుమతి చేసుకునే యంత్రాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మందుల ధరలు కూడా భారీగా పెరుగుతాయి. కేంద్ర బ్యాంకులు పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లను పెంచుతాయి, దీనివల్ల సామాన్యులు తీసుకున్న ఇళ్లు, వాహ నాల రుణాల నెలసరి వాయిదాలు భారం అవుతాయి. ప్రజల చేతుల్లో ఖర్చు చేయ దానికి డబ్బు లేకపోవడంతో మార్కెట్‌లో డిమాండ్ తగ్గిపోతుంది, ఇది పారిశ్రామిక రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేస్తుంది. ప్రభుత్వాల ఆదాయం విషయానికి వస్తే, పారిశ్రామిక ఉత్పత్తి తగ్గడం వల్ల పన్నుల రూపంలో వచ్చే ఆదాయం గణనీయంగా పడిపోతుంది. మరోవైపు, పెరిగిన ధరల నుండి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వాల్సి వస్తుంది, దీనివల్ల దేశ ద్రవ్య లోటు పెరుగుతుంది. రక్షణ రంగంపై ఖర్చులు పెరగడం, సంక్షేమ పథకాలకు నిధులు తగ్గడం వల్ల సామాజికాభివృద్ధి కుంటుపడుతుంది. హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగినంత కాలం సముద్ర మార్గంలో ప్రయాణించే నౌకల భీమా ఖర్చులు కూడా పెరుగుతాయి, ఇది అంతర్జాతీయ వాణిజ్యాన్ని మరింత ఖరీదైనదిగా మారు–స్తుంది. ఈ పరిస్థితులు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు కూడా దారితీస్తాయి. శక్తి వనరుల కోసం దేశాల మధ్య పోటీ పెరిగి, ప్రపంచవ్యాప్తంగా అస్థిరత ఏర్పడుతుంది. చిన్న దేశాలు అప్పులఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా దివా ళా తీసే ప్రమాదం ఉంది. ఇరాన్ యుద్ధం వల్ల తలెత్తే ఈ గొలుసుకట్టు చర్యలు కేవ లం ఆర్థిక గణాంకాలను మాత్రమే కాకుండా, కోట్లాది మంది ప్రజల దైనందిన జీవి తాలను, వారి భవిష్యత్తు ప్రణాళికలను దెబ్బతీస్తాయి. శక్తి భద్రత లేకపోవడం వల్ల ప్రపంచ దేశాలు ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వైపు మొగ్గు చూపినప్పటికీ, తక్షణమే చమురుపై ఆధారపడటం తగ్గించుకోలేవు కాబట్టి ఈ సంక్షోభం సుదీర్ఘ కాలం పాటు ప్రపంచాన్ని వేధిస్తూనే ఉంటుంది. ఈ ప్రపంచ ఆర్థిక సంక్షోభం ప్రభావం కేవలం నగరాలకో లేదా పరిశ్రమలకో పరిమితం కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా కుదిపేస్తుంది. వ్యవసాయ రంగంలో ఉపయోగించే ట్రాక్టర్లు, ఇతర యంత్రాలకు అవసరమైన డీజిల్ ధరలు పెరగడం వల్ల సాగు వ్యయం భారమవుతుంది. ఎరువులు, పురుగుమందుల తయారీలో చమురు ఉప ఉత్పత్తులను ఉపయోగిస్తారు కాబట్టి, వాటి ధరలు కూడా పెరిగి రైతులకు గిట్టుబాటు ధర లభించడం కష్టతరంగా మారు తుంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయం తగ్గి, వారి జీవన ప్రమాణాలు దెబ్బతింటాయి, ఇది దేశీయ మార్కెట్‌లో వస్తువుల డిమాండ్‌ను మరింతగా తగ్గించి ఆర్థిక మందగమనాన్ని తీవ్రతరం చేస్తుంది. మరోవైపు, హోర్ముజ్ జలసంధి మూసివేత వల్ల అంతర్జాతీయ సరఫరా గొలుసు పూర్తిగా విచ్ఛిన్నమవుతుంది. ఓడరేవుల్లో సరుకులు నిలిచిపోవడం వల్ల తయారీ రంగానికి అవసరమైన ముడి పదార్థాల కొరత ఏర్పడుతుంది, దీనివల్ల ఫ్యాక్టరీలు తమ పని గంటలను తగ్గించుకోవాల్సి వస్తుంది లేదా తాత్కాలికంగా మూతపడతాయి. ఈ అనిశ్చితి వల్ల బ్యాంకులు వ్యాపారాలకు రుణాలు ఇవ్వడానికి వెనుకాడతాయి, ఇది చిన్న, మధ్యతరహా పరిశ్రమలను దివాళా తీయించే ప్రమాదానికి దారితీస్తుంది. ఫలితంగా, స్టాక్ మార్కెట్‌లో చమురు మరియు ఇంధన రంగం మినహా మిగిలిన అన్ని రంగాలు భారీ నష్టాలను చవిచూస్తాయి, దీనివల్ల సామాన్య మదుపరుల పొదుపు మొత్తం కరిగిపోతుంది. ఇరాన్ యుద్ధం కారణంగా తలెత్తే ఈ పరిస్థితులు దేశాల రక్షణ బడ్జెట్‌లను పెంచుతాయి. సామాజిక సంక్షేమం, విద్య, వైద్యంపై వెచ్చించాల్సిన నిధులను దేశాలు తమ భద్రత కోసం మళ్లించాల్సి వస్తుంది. ఒకవేళ యుద్ధం సుదీర్ఘ కాలం కొనసాగితే, అది ప్రపంచవ్యాప్తంగా రాజకీయ అస్థిరతకు, ప్రభుత్వాల పతనానికి కూడా దారితీయ వచ్చు. ఇంధన భద్రత కోసం దేశాల మధ్య ఏర్పడే ఈ పోరాటం చివరకు ప్రపంచీ కరణను దెబ్బతీసి, ప్రతి దేశం తన స్వంత అవసరాల కోసం సరిహద్దులను మూసివేసే దిశగా నెట్టవచ్చు, ఇది ఆధునిక ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని దెబ్బగా మారుతుంది. ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూసివేత వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి భారతదేశం అత్యంత అప్రమత్తంగా ఉండాలి. మన దేశం తన అవసరాలకు కావలసిన ముడి చమురులో దాదాపు 80 శాతం పైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది కాబట్టి, ఇలాంటి సంక్షోభం తలెత్తినప్పుడు దేశీయంగా చమురు నిల్వలను గరిష్ట స్థాయిలో ఉంచుకోవడం అత్యవసరం. అత్యవసర సమయాల్లో కనీసం 90 రోజుల పాటు దేశ అవసరాలను తీర్చగలిగేలా భూగర్భ నిల్వ కేంద్రాలను పెంచుకోవాలి. అలాగే, కేవలం మధ్యప్రాచ్యంపైనే ఆధారపడకుండా రష్యా, ఆఫ్రికా, అమెరికా వంటి ఇతర దేశాల నుండి చమురు దిగుమతులను వైవిధ్యీకరించడం ద్వారా సరఫరాలో అంతరాయం కలగకుండా చూసుకోవాలి. ప్రభుత్వం దీర్ఘకాలికంగా శిలాజ ఇంధనాలపై ఆధారపడటం తగ్గించి, సౌర, పవన, మరియు హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయాలి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా రవాణా రంగంలో పెట్రోల్, డీజిల్ అవసరాన్ని తగ్గించవచ్చు. ఆర్థికంగా చూస్తే, రూపాయి విలువ పడిపోకుండా ఉండటానికి విదేశీ మారక నిల్వలను బలోపేతం చేసుకోవడం, ద్రవ్యోల్బణం పెరగకుండా ముందస్తుగా వడ్డీ రేట్లను సవరించడం వంటి చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలకు రాయితీలు కల్పించడం ద్వారా ఉత్పత్తి కుంటుపడకుండా చూసి, నిరుద్యోగ సమస్య తలెత్తకుండా జాగ్రత్త వహించాలి.

# అగ్రరాజ్యం ముందు తలెత్తితే ..ఉరితాడేనా?



■ తన ఆధిపత్యం నిలుపుకునేందుకు చరిత్రలో ఎన్నో ప్రయత్నాలు ■ పెద్దన్నగా ఎవరు అధికారాలందుకున్నా మారని ధోరణులు ■ అమెరికా తన ప్రయోజనాల కోసం . ఏ దేశ నాయకుడైనా అడ్డుతొలగించుకునే యత్నాలు ■ కేవలం యుద్ధాన్నే కాకుండా, ఆర్థిక దిగ్బంధనం, దౌత్యపరమైన ఏకాంతం మరిన్ని ఆయుధాలు ■ పెద్ద చమురు నిల్వలు కలిగిన దేశాలపైనా పట్టుసాధించేందుకు వ్యూహాలు

**తేజస్విని**
**హైదరాబాద్**

అమెరికా తన శత్రువులను లొంగదీసుకోవడానికి కేవలం యుద్ధాన్నే కాకుండా, ఆర్థిక దిగ్బంధనం, దౌత్యపరమైన ఏకాంతం వంటి బహుముఖ వ్యూహాలను వాడుతుంది. ఎదురుతిరిగి పోరాడటం వల్ల ప్రాణనష్టం, దేశ విచ్ఛిన్నం తప్పదని తెలిసినప్పుడు కూడా కొందరు నాయకులు మొండిగా వ్యవహరించడం వారి పతనానికి దారితీసింది. ఒకవేళ వీరు అగ్రరాజ్యంతో రాజీపడి, వారి షరతులకు లొంగి ఉంటే తమ రాజకీయ భవిష్యత్తును, దేశ శాంతిని కాపాడుకోగలిగేవారనే విశ్లేషణలు అంతర్జాతీయ స్థాయిలో వినిపిస్తున్నాయి. బలమైన సైనిక శక్తిని ఎదుర్కోవడం కంటే దౌత్యపరమైన సర్దుబాటు ద్వారా మనుగడ సాగించడం అనేది ప్రస్తుత ప్రపంచ రాజకీయాల్లో ఒక అనివార్యమైన సత్యంగా మారింది.

**ఇరాక్ సద్దాం హుస్సేన్ పతనం (జార్జ్ డబ్ల్యూ. బుష్ కాలం)**

సద్దాం హుస్సేన్ పాలనలో ఇరాక్ ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు కలిగిన దేశాలలో ఒకటిగా ఉండేది. తొలినాళ్లలో ఇరాన్–ఇరాక్ యుద్ధం సమయంలో అమెరికా సద్దాంకు మద్దతు ఇచ్చింది. అయితే, 1990లో కువైట్‌పై సద్దాం దాడి చేయడంతో సమీకరణాలు మారాయి. చమురు ధరలపై నియంత్రణ సాధించాలనే సద్దాం ఆకాంక్ష మరియు అమెరికా మిత్రదేశమైన సౌదీ అరేబియాకు ముప్పు వాటిల్లడం వాషింగ్టన్‌కు ఆందోళన కలిగించింది. ముఖ్యంగా, సద్దాం తన చమురు వ్యాపారాన్ని అమెరికన్ డాలర్ల నుండి యూరోల్లోకి మార్చాలని నిర్ణయించుకోవడం పెట్రో–డాలర్ వ్యవస్థకు పెద్ద సవాలుగా మారింది. 2003లో జార్జ్ డబ్ల్యూ. బుష్ ప్రభుత్వం ఇరాక్‌పై దాడి చేయడానికి సామూహిక వినాశక ఆయుధాలు ఉన్నాయనే ప్రధాన కారణాన్ని చూపింది. ఐక్యరాజ్యసమితి హెచ్చరికలను పక్కన పెట్టి, ఆపరేషన్ ఇరాకీ ఫ్రీడమ్ పేరుతో బాగ్దాద్‌ను ఆక్రమించింది.
జరిపిన శోధనలో ఎటువంటి అణు లేదా
ఇది అమెరికా ఇంటెలిజెన్స్ వైఫల్యమా
చర్చ నేటికీ అంతర్జాతీయ వేదికలపై జ
సద్దాం హుస్సేన్‌కు 2006లో ఇరాక్ తా
చింది. ఆయన ఉరితీత సమయంలో అవె
స్వాగతించారు. సద్దాం పతనం తర్వాత
జారిపోయింది. అస్థిరత కారణంగా అక్క
పుట్టుకొచ్చాయి. చమురు నిల్వలపై
పెరిగినప్పటికీ, సాధారణ ప్రజల జీవితాల





**లిబియా మువమ్మర్ గద్దాఫీ హతం (బ**

మువమ్మర్ గద్దాఫీ కేవలం లిబియా నాయ
మొత్తానికి ఒక శక్తివంతమైన ప్రతినిధిగా
అత్యంత సంచలనాత్మకమైన ఆలోచన గో
దేశాలన్నీ కలిసి ఒకే కరెన్సీని రూపొంది
కరెన్సీతో విక్రయించాలని ఆయన ప్రతి
విలువ ప్రపంచవ్యాప్తంగా పడిపోయే ప్రమాదం ఉందని పాశ్చాత్య బ్యాంకింగ్ వ్యవస్థలు భయపడ్డాయి. 2011లో లిబియాలో అరబ్ స్ప్రింగ్ ఉద్యమం మొదలైనప్పుడు, గద్దాఫీ తన సొంత ప్రజలపై దాడులు చేస్తున్నారని ఆరోపిస్తూ నాటో రంగంలోకి దిగింది. బరాక్ ఒబామా నేతృత్వంలోని అమెరికా, ఈ తిరుగుబాటుకు వెన్నుదన్నుగా నిలిచింది. నో ఫ్లై జోన్ పేరుతో లిబియా గగనతలాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న నాటో బలగాలు, గద్దాఫీ సైన్యాన్ని బలహీనపరిచాయి. ఇది తిరుగుబాటుదారులు గద్దాఫీ స్థావరాలను సులభంగా ఆక్రమించడానికి దోహదపడింది. అక్టోబర్ 2011లో గద్దాఫీని వీధిలో పట్టుకుని దారుణంగా హత్య చేశారు. ఆయన మరణం తర్వాత లిబియాలో ప్రజాస్వామ్యం వస్తుందని ప్రపంచం ఆశించినప్పటికీ, వాస్తవం భిన్నంగా ఉంది. దేశం వివిధ సాయుధ ముఠాల మధ్య ముక్కలైపోయింది. ఒకప్పుడు ఆఫ్రికాలో అత్యధిక తలసరి ఆదాయం కలిగిన లిబియా, నేడు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. చమురు నిల్వలపై పట్టు కోసం ఇప్పటికీ వివిధ అంతర్జాతీయ శక్తులు అక్కడ ప్రచ్ఛన్న యుద్ధం చేస్తున్నాయి.

**వియత్నాం జో దిన్ దియెం (జాన్ ఎఫ్. కెన్నెడీ కాలం)**

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం రెండుగా చీలిపోయింది. ఉత్తర వియత్నాం కమ్యూనిస్ట్ మార్గంలో ఉండటంతో, దక్షిణ వియత్నాంలో తన మిత్రుడైన జో దిన్ దియెంను అమెరికా ప్రతిష్ఠించింది. జాన్ ఎఫ్. కెన్నెడీ ప్రభుత్వం కమ్యూనిజం వ్యాప్తిని అడ్డుకోవడమే పరమావధిగా భావించింది. దీని కోసం దియెంకు భారీగా సైనిక మరియు ఆర్థిక సాయం అందించింది. అయితే, దియెం పాలనలో అవినీతి పెరగడం మరియు బౌద్ధమతస్థులపై అణచివేత కొనసాగించడం వల్ల దేశంలో అస్థిరత ఏర్పడింది. ఇది అమెరికా ఇమేజ్‌కు భంగం కలిగిస్తుందని భావించిన కెన్నెడీ ప్రభుత్వం, దియెంను మార్చాలని నిశ్చయించుకుంది. 1963లో అమెరికా మద్దతుతోనే దక్షిణ వియత్నాం సైన్యం తిరుగుబాటు చేసి దియెంను మరియు ఆయన సోదరుడిని హతమార్చింది. దియెం హత్య తర్వాత వియత్నాం మరింత అయోమయంలో పడింది. బలమైన నాయకుడు లేకపోవడంతో ఉత్తర వియత్నాం ప్రభావం పెరిగింది. దీనిని అడ్డుకోవడానికి అమెరికా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగాల్సి వచ్చింది. కెన్నెడీ హత్య తర్వాత వచ్చిన లిండన్ బి. జాన్సన్ కాలంలో వియత్నాం యుద్ధం అమెరికా చరిత్రలోనే ఒక మాయని మచ్చగా మిగిలిపోయింది. ఆగ్నేయాసియాలో తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి అమెరికా చేసిన ఈ ప్రయోగం భారీ ప్రాణ, ఆస్తి నష్టంతో ముగిసింది.

> **ప్రపంచ రాజకీయాల్లో అమెరికా తన అగ్రరాజ్య హోదాను సుస్థిరం చేసుకోవడానికి అనుసరించే వ్యూహాలు అత్యంత శక్తివంతమైనవి, ప్రభావవంతమైనవి. చమురు వనరులపై పట్టు, డాలర్ ఆధిపత్యం, ఆధునిక సైనిక సాంకేతికత అనే మూడు ప్రధాన స్తంభాల ఆధారంగా వాషింగ్టన్ తన విదేశాంగ విధానాన్ని నడిపిస్తుంది. ఏ దేశ నాయకుడైనా అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు లేదా భౌగోళిక రాజకీయ వ్యూహాలకు అడ్డుగా నిలిచినప్పుడు, అక్కడ అధికార మార్పిడికి అగ్రరాజ్యం తన వద్ద ఉన్న గరిష్ట ఒత్తిడిని ప్రయోగిస్తుంది. సద్దాం హుస్సేన్ నుండి ఇటీవలి నికోలస్ మదురో వరకు జరిగిన పరిణామాలు గమనిస్తే, అమెరికా వ్యూహాత్మక లక్ష్యాల కోసం ఎంతటి కఠినమైన చర్యలకైనా వెనుకాడదని స్పష్టమవుతోంది.**

**సోషలిజంపై పోరు**



ం 90 మైళ్ల దూరంలో ఉన్న క్యూబాలో సోషలిస్ట్
ంగ్టన్‌కు ఇష్టం లేదు. జాన్ ఎఫ్. కెన్నెడీ
ఆఫ్ పిగ్స్ దాడి కాస్ట్రోను అధికారం నుండి
విఫల యత్నం. ఆ తర్వాత క్యూబన్ మిసైల్ క్రైసిస్
పంచ యుద్ధం అంచు వరకు తీసుకెళ్లింది.
600కు పైగా ప్రయోగాలు చేసిందని
ు. చివరికి 2016లో ఒబామా హయాంలో
కు క్యూబాపై ఆంక్షలు కొనసాగుతూనే ఉన్నాయి.
శతాబ్దపు సోషలిస్ట్ వాయిస్: వెనిజుయెలాలో
రం చేపట్టడం అమెరికాకు పెద్ద తలనొప్పిగా
దేశంలోని చమురు సంపదను జాతీయం చేసి,
కి వాడారు. జార్జ్ డబ్ల్యూ. బుష్ హయాంలో
సైనిక తిరుగుబాటు జరిగింది, దీని వెనుక
ని చావెజ్ బలంగా ఆరోపించారు. ఆయన
కూడా అమెరికా సామ్రాజ్యవాదాన్ని తీవ్రంగా
విమర్శించేవారు.

ఆర్థిక దిగ్బంధనం –మదురో పాలన: 2013లో చావెజ్ మరణం తర్వాత (బరాక్ ఒబామా హయాం) నికోలస్ మదురో అధికారంలోకి వచ్చారు. అప్పటి నుండి అమెరికా వెనిజుయెలాపై కఠినమైన ఆర్థిక ఆంక్షలు విధించింది. దీనివల్ల చమురు ఉత్పత్తి ఉన్నప్పటికీ ఆ దేశం ద్రవ్యోల్బణంతో కుదేలైంది. అమెరికా వ్యతిరేక విధానాలు అనుసరించే నాయకులు ఉన్న దేశాల్లో ఆర్థిక సంక్షోభం సృష్టించడం ద్వారా ప్రజల్లో అసంతృప్తిని రగిలించి, ప్రభుత్వాన్ని మార్చడం అనేది అమెరికా సాఫ్ట్ పవర్ వ్యూహంలో భాగంగా కనిపిస్తుంది. 2026 జనవరి 3న, అమెరికా ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్ పేరుతో వెనిజులాపై ఒక భారీ సైనిక దాడిని నిర్వహించింది. తెల్లవారుజామున ప్రారంభమైన ఈ ఆపరేషన్‌లో భాగంగా, అమెరికా దళాలు వెనిజులాలోని వాయు రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసి, కారకాస్‌లోని మదురో నివాసంపై దాడి చేశాయి. ఈ క్రమంలో నికోలస్ మదురో మరియు ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను అమెరికా సైన్యం అదుపులోకి తీసుకుని, విచారణ నిమిత్తం న్యూయార్క్ నగరానికి తరలించింది. వీరిద్దరిపై నార్కో–టెర్రరిజంకు సంబంధించి అనేక తీవ్రమైన ఆరోపణలు మోపబడ్డాయి. ఈ దాడిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమర్థించుకుంటూ, ఇది ఒక చట్టబద్ధమైన చర్యగా పేర్కొన్నారు. మదురో అరెస్ట్ తర్వాత వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ దాడిలో వెనిజులా భద్రతా దళాలతో పాటు క్యూబా సైనికులు కూడా మరణించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

**ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణం**

2026 ఫిబ్రవరి 28న, అమెరికా మరియు ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై భారీ సైనిక దాడులను ప్రారంభించాయి. ఈ దాడుల ప్రధాన లక్ష్యం ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని దెబ్బతీయడం మరియు ఆ దేశ అణు కార్యక్రమాలను నిలిపివేయడం. టెహ్రాన్‌లో జరిగిన ఒక అత్యున్నత స్థాయి సమావేశంపై జరిగిన దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించినట్లు మార్చి 1న ఇరాన్ అధికారిక మీడియా ధృవీకరించింది. ఖమేనీతో పాటు ఇరాన్ రక్షణ మంత్రి, ఆర్మీ చీఫ్ మరియు రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్లు కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ చర్యను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమర్థించుకుంటూ, ఇరాన్ ప్రజలు తమ దేశాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య పూర్తిస్థాయి యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్ తన నాయకత్వంపై జరిగిన దాడులకు ప్రతికారంగా ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై వందలాది క్షిపణులు మరియు డ్రోన్లతో దాడులు చేస్తోంది. దీనికి ప్రతిగా అమెరికా మరియు ఇజ్రాయెల్ వాయుసేనలు ఇరాన్‌లోని క్షిపణి కేంద్రాలు, వాయు రక్షణ వ్యవస్థలు మరియు నౌకాదళ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ ప్రభుత్వం 40 రోజుల సంతాప దినాలను ప్రకటించినప్పటికీ, అంతర్గతంగా ఆ దేశం తీవ్రమైన రాజకీయ అస్థిరతను ఎదుర్కొంటోంది. ఈ యుద్ధం వల్ల ప్రపంచ చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉండటంతో అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోల్ ధరలు పెరిగే అవకాశం ఉంది. అమెరికా వంటి అగ్రరాజ్యంతో నేరుగా తలపడటం వల్ల కలిగే పరిణామాలు ఎంత తీవ్రంగా ఉంటాయో నికోలస్ మదురో, అయతొల్లా అలీ ఖమేనీ వంటి నాయకుల పతనం స్పష్టం చేస్తోంది. ఒక దేశ నాయకుడు తన సిద్ధాంతాలకు లేదా సార్వభౌమాధికారానికి కట్టుబడి అమెరికా విదేశాంగ విధానాలను ఎదిరించినప్పుడు, వాషింగ్టన్ తన వద్ద ఉన్న అత్యాధునిక సైనిక సాంకేతికతను, గూఢచార వ్యవస్థను ప్రయోగిస్తుంది. మదురో విషయంలో జరిగిన ఆపరేషన్ అబ్సల్యూట్ రి జా ల్వ్ దీనికి ఒక పెద్ద ఉదాహరణ.





అమెరికా తన శత్రువుల వాయు రక్షణ వ్యవస్థలను క్షణాల్లో నిర్వీర్యం చేయగల సామర్థ్యం కలిగి ఉండటమే కాకుండా, శత్రువుల రాడార్లను, కమ్యూనికేషన్లను స్తంభింపజేసే రహస్య సాంకేతికతను వాడుతుంది. ఇటువంటి అజేయమైన శక్తితో తలపడటం వల్ల ఆయా దేశాల్లోని వేలాది మంది సైనికులు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, నాయకులు కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తోంది.




ఒకవేళ ఈ నాయకులు [illegible] వ్యవహరించకుండా అమెరికా పెట్టిన షరతులకు లొంగిపోయి ఉంటే, వారి పరిస్థితి నేడు మరోలా ఉండేది. వ్యూహాత్మక లొంగుబాటు లేదా దౌత్యపరమైన ఒప్పందాలు చేసుకుని ఉంటే, వారు తమ అధికారాన్ని కోల్పోయినప్పటికీ ప్రాణాలతో ఉండటమే కాకుండా ఒక సురక్షితమైన జీవితాన్ని గడిపే అవకాశం ఉండేది. అమెరికా విధించిన ఆర్థిక ఆంక్షలు తొలగిపోయి, వారి దేశాలు ఆర్థికంగా కుప్పకూలకుండా ఉండేవి. శత్రుత్వం కంటే స్నేహపూర్వక లొంగుబాటు అనేది ఆ దేశ ప్రజలకు యుద్ధం, ఆకలి చావుల నుండి విముక్తిని ప్రసాదించేది. కానీ అమెరికా ప్రయోజనాలకు అడ్డుగా నిలబడటమే పరమావధిగా భావించినందున, వారు నేడు భౌతికంగా హతమవ్వడమో లేదా విదేశీ జైళ్లలో విచారణను ఎదుర్కోవడమో జరుగుతోంది. అమెరికా ఏ దేశంపై అయినా తన ఆధిపత్యాన్ని చెలాయించడానికి ప్రధానంగా తన ఆర్థిక శక్తిని, సైనిక ఆధిక్యతను వాడుకుంటుంది. డాలర్ ఆధిపత్యం వల్ల ఏ దేశాన్నైనా ప్రపంచ మార్కెట్ నుండి ఒంటరిని చేయగల శక్తి అమెరికాకు ఉంది. ఒక నాయకుడు లొంగకపోతే, మొదట ఆర్థికంగా దిగ్బంధించి, ఆపై సైనిక చర్య ద్వారా ఏరివేయడం అమెరికా అనుసరిస్తున్న నిరంతర వ్యూహం. ఈ ప్రక్రియలో అమెరికా తన ప్రాణనష్టాన్ని కనిష్టంగా ఉంచుకుంటూ, శత్రువును గరిష్టంగా దెబ్బతీయడానికి ప్రయత్నిస్తుంది. అందుకే అగ్రరాజ్యంతో ఘర్షణ కంటే దౌత్యపరమైన సర్దుబాటు లేదా లొంగుబాటు అనేది నాయకుల వ్యక్తిగత భద్రతకు, దేశ శాంతికి ఏకైక మార్గంగా అంతర్జాతీయ రాజకీయ విశ్లేషణలు చెబుతున్నాయి. కానీ ఇది ఎంతకాలం కొనసాగుతుందో ,అమెరికాని ఎదిరించే శక్తి కూటమి ఎప్పటికైనా ఆవిర్భవిస్తుందో లేదో వేచి చూడాల్సిందే.

# దేశంలో పెరుగుతున్న ఆర్థిక నేరాలు

**- అశోక్ గుంటుక**
**9908144099**

భారతదేశ ఆర్థికవ్యవస్థలో ఆర్థికనేరాలు మరియు మోసాలు నిరంతరం కొనసాగుతున్నాయి. గత మూడు దశాబ్దాల్లో జరిగిన భారీ మోసాలు వేల కోట్ల రూపాయల నష్టాలను కలిగించి, బ్యాంకింగ్ వ్యవస్థను, పెట్టుబడి దారులను, షేర్‌హోల్డర్లను మరియు సామాన్య ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఈ మోసాలు రెగ్యులేటరీ సంస్థలు, బ్యాంకులు మరియు ప్రభుత్వ విధానాల్లో ఉన్న లోపాలను బయటపెట్టాయి. 1990ల నుండి ప్రారంభమైన ఆధునిక ఆర్థిక మోసాల చరిత్ర 2026లో కూడా కొనసాగుతోంది. ముఖ్యంగా సైబర్ నేరాలు మోసాలు పెరిగాయి. తాజా డేటా ప్రకారం, 2025లో సైబర్ మోసాల వల్ల రూ. 22,495 కోట్ల నష్టం జరిగింది, ఇది 2024తో పోలిస్తే 24 శాతం పెరిగింది. మొత్తం 28.15 లక్షల కేసులు నమోదయ్యాయి, అందులో 76 శాతం పెట్టుబడి మోసాలు. 2020–2025 మధ్య సైబర్ మోసాల వల్ల మొత్తం నష్టం రూ. 52,976 కోట్లు. బ్యాంకు మోసాలు 2016 నుండి 2025 వరకు రూ. 4.98 లక్ష కోట్లు. అందులో 91.4 శాతం కార్పొరేట్ లోన్ మోసాలు.

**హర్షద్ మెహతా స్కాం:** 1992లో జరిగిన హర్షద్ మెహతా స్టాక్ మార్కెట్ స్కాం భారత ఆర్థిక వ్యవస్థను కుదిపేసింది. హర్షద్ మెహతా, స్టాక్ బ్రోకర్‌గా, బ్యాంకుల మధ్య లావాదేవీల్లో నిధులను దుర్వినియోగం చేసి షేర్ల ధరలను కృత్రిమంగా పెంచాడు. నకిలీ బ్యాంక్ రిసీట్లు మరియు రెడీ ఫార్వర్డ్ డీల్స్ ద్వారా రూ. 4,0005,000 కోట్ల మోసం జరిగింది. ఈ మోసం వల్ల స్టాక్ మార్కెట్ కుప్పకూలి, లక్షలాది పెట్టుబడి దారులు నష్టపోయారు. హర్షద్ మెహతా 2001లో జైలులో మరణించాడు. ఈ ఘటన తర్వాత సెబి 1992లో చట్టబద్ధ అధికారాలు పొందింది. ఈ స్కాం ఆర్థిక మార్కెట్లలో పారదర్శకత మరియు నియంత్రణల అవసరాన్ని బలంగా చూపించింది, ఇది తరువాతి సంస్కరణలకు దారితీసింది.

**సత్యం కంప్యూటర్స్ స్కాం:** 2009లో సత్యం కంప్యూటర్స్ అకౌంటింగ్ స్కాం భారత కార్పొరేట్ చరిత్రలో పెద్ద మలుపు. సంస్థ ఛైర్మన్ బి. రామలింగ రాజు బ్యాలెన్స్ షీట్లో తప్పుడు ఖాతాలు చూపి లాభాలను కృత్రిమంగా పెంచాడు. రూ. 7,136 కోట్ల మోసం వెలుగులోకి వచ్చింది. షేర్‌హోల్డర్లు భారీ నష్టాలు చవిచూశారు. అనంతరం టెక్ మహీంద్రా ఈ సంస్థను స్వాధీనం చేసుకుంది. ఈ ఘటన కార్పొరేట్ గవర్నెన్స్ మరియు ఆడిటింగ్ ప్రమాణాలలో సంస్కరణలకు దారితీసింది. ఈ మోసానికి రాజు 2015లో శిక్ష పడింది. కానీ ఈ స్కాం భారత ఐటీ రంగంపై విశ్వాసాన్ని దెబ్బతీసింది.

విజయ్ మాల్యా కేసు:
2010 లో విజయ్ మాల్యా కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్
లోన్ డిఫాల్ట్ కేసు ప్రముఖమైంది. పబ్లిక్ సెక్టర్ బ్యాంకుల నుంచి రూ. 9,000 కోట్లకు పైగా రుణాలు తీసుకుని చెల్లించలేదు. వడ్డీతో మొత్తం బకాయిలు మరింత పెరిగాయి. బ్యాంకులు, ఉద్యోగులు నష్టపోయారు. 2026 ఫిబ్రవరి నాటికి, మాల్యా యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నాడు. ఎక్స్‌ట్రడిషన్ ప్రక్రియ కొనసాగుతోంది. కానీ రహస్య లీగల్ మ్యాటర్ వల్ల ఆలస్యమవుతోంది. బాంబే హైకోర్టు అతను ఇండియాకు తిరిగి రాకుండా తన పిటిషన్‌ను విచారించదని చెప్పింది. మాల్యా పాస్‌పోర్ట్ రద్దు చేయబడింది, యూకే కోర్టులు అతను దేశం విడిచి వెళ్లకుండా ఆదేశాలు ఇచ్చాయి.

**నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కాం:** 2018లో పీఎన్‌బీ స్కాం బ్యాంకింగ్ లోపాలను బహిర్గతం చేసింది. నీరవ్ మోదీ మరియు మెహుల్ చోక్సీ లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్ దుర్వినియోగం చేసి రూ. 13,000 కోట్లకు పైగా మోసం చేశారు. స్విఫ్ట్ మరియు కోర్ బ్యాంకింగ్ లోపాలు వెలుగులోకి వచ్చాయి. 2026 ఫిబ్రవరి నాటికి, నీరవ్ మోదీ యూకే జైలులో ఉన్నాడు, ఎక్స్‌ట్రడిషన్ అప్పీల్ తిరస్కరించబడింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా లోన్ కేసు ట్రయల్ మార్చి 23 నుండి ప్రారంభమవుతుంది. ఆలస్యం పిటిషన్ తిరస్కరించబడింది. అతని సోదరుడు నెహల్ మోదీ యూఎస్ జైలులో ఉన్నాడు. ఇడి అతన్ని ఎఫ్ ఈ ఓ గా ప్రకటించాలని కోరుతోంది.

**ఇతర మోసాలు::** స్టెర్లింగ్ బయోటెక్: రూ. 8,100 కోట్ల మోసం. శారదా చిట్‌ఫండ్: వేలాది చిన్న పెట్టుబడిదారులు నష్టపోయారు. సహారా గ్రూప్: సుబ్రత రాయ్ విచారణ ఎదుర్కొన్నాడు. డీహెచ్‌ఎఫ్‌ఎల్: రూ. 30,000 కోట్ల లోన్ డైవర్షన్.

**ఇటీవలి ఉదాహరణలు:** మహదేవ్ బెట్టింగ్ యాప్ (2023లో బయటపడిన ఆన్‌లైన్ బెట్టింగ్ స్కాం. 2026లో కూడా ఈ డి దర్యాప్తు కొనసాగుతోంది. రూ. 5,000 కోట్లకు పైగా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్ అంచనా). కానీ 2025లో బ్యాంకు మోసాలు రూ. 34,771 కోట్లకు చేరాయి. ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే సుమారు 209 శాతం పెరిగాయి.

**ఇటీవలి సైబర్ మోసాలు:** సైబర్ మోసాలు తీవ్రంగా పెరిగాయి. 2025లో రూ. 22,495 కోట్ల నష్టం, అందులో 76శాతం పెట్టుబడి మోసాలు. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అత్యధిక నష్టాలు నమోదు అయ్యాయి. 2026లో కూడా ఈ సైబర్ నేరాలు కొనసాగుతున్నాయి.

**రాజ్‌కోట్‌లో రూ. 1,500 కోట్ల మల్టీ–స్టేట్ మోసం,** 9 అరెస్టులు జరిగాయి. ఉత్తరప్రదేశ్‌లో 34 మంది అరెస్టు, రెండు గ్రామాలు సైబర్ మోసాల జోన్‌లుగా పరిగణింప బడుతున్నాయి. సౌత్ ఈస్ట్ ఏషియాలో భారతీయులు ఇటువంటి స్కాం ఫ్యాక్టరీలలో చిక్కుకున్నారు. 2025లో 1,500 మందిని తిరిగి తీసుకొచ్చారు. ఏ ఐ డీప్‌ఫేక్, వాయిస్ క్లోనింగ్ మోసాలు పెరిగాయి. పుణెలో ఒక్క రోజులో రూ. 2.14 కోట్ల మోసాలు. సీనియర్ సిటిజన్స్ ఈ సైబర్ ఫ్రాడ్ లకు సంబంధించి అత్యధిక రిస్క్‌లో ఉన్నారని భావింపబడుతున్నది.

**అనిల్ అంబానీకి సంబంధించిన కేసులు:** తాజాగా, అనిల్ అంబానీ మరియు రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) పై సీబీఐ, ఇడి విచారణలు తీవ్రమయ్యాయి. 2026 ఫిబ్రవరి 24న సీబీఐ రెండో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 2,220 కోట్ల మోసం ఆరోపణలు. అంబానీ ఇల్లు మరియు ఆఫీసులలో సెర్చ్‌లు. ఈ డి, ముంబైలో అతనిరూ. 3,716 కోట్ల ఆస్తిని అటాచ్ చేసింది. మొత్తం రూ. 40,185 కోట్ల బకాయిలు. అనిల్ అంబానీ పై ఈడి విచారణ కొనసాగుతోంది.

**ఈ ఆర్థిక నేరాలకు ఎవరు జవాబుదారులు?** ఈ మోసాలకు నేరస్థులు, బ్యాంకులు, రెగ్యులేటర్ వ్యవస్థలు (ఆర్‌బీఐ, సెబి) మరియు ప్రభుత్వం అందరూ బాధ్యులు. డ్యూ డిలిజెన్స్ లోపాలు, అంతర్గత నియంత్రణల బలహీనతలు, అధికారుల నిర్లక్ష్యం ఈ రకమైన మోసాలకు కారణం. ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్ వంటి చట్టాలు ఉన్నప్పటికీ, అమలులో మాత్రం తీవ్రమైన ఆలస్యం జరుగుతుంది. న్యాయ వ్యవస్థలో కేసుల ఆలస్యం కూడా న్యాయాన్ని ఆలస్యం చేస్తుంది. ఈ మోసాలు ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీశాయి, మార్కెట్ విశ్వాసం తగ్గింది. సైబర్ మోసాలు సామాన్యులను మానసికంగా, ఆర్థికంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నష్టాల భారం చివరకు పన్ను చెల్లింపుదారుల పైననే పడుతుంది.

## పెద్దన్న యుద్ధోన్మాదం :

పశ్చిమాసియాని నేరుగా అమెరికా యుద్ధరంగం గా మార్చివెయ్యడం ఖండనీయం. ఇజ్రాయెల్ తో కలిసి, ఇరాన్ పై దాడులు జరిపి ఆ దేశపు సుప్రీం అయితుల్లా ఖమేనీ సహా పదుల సంఖ్యలో ఉన్నతాధికారుల్ని, మాజీ దేశ అధ్యక్షుడిని, వందలాది పౌరుల్ని పొట్టనపెట్టుకోవడం, ఆవాసాల్ని ధ్వంసం చెయ్యడం అమెరికా దుందుడుకు వైఖరికి నిదర్శనం. దౌత్య పరమైన చర్చలు జరుగుతుండగానే, ప్రమాదకర స్థాయి కవ్వింపులేవీ కనబడకుండానే ఒక సార్వభౌమ దేశంపై దాడులు చెయ్యడాన్ని ప్రపంచదేశాలు ఖండించాల్సిందే. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు, నాగరిక విధానాలకు ఈ చర్యలు పూర్తి వ్యతిరేకం. ట్రంప్ అధ్యక్షపదవి లోకి రాకముందు, వచ్చాక ఒకటే చెప్తూ ఉన్నారు – అమెరికా పై దేశాల్లో, పై దేశాలపై యుద్ధాన్ని ప్రోత్సహించదు, వేలుపెట్టదు..తన అంతర్గత విషయాల్ని చూసుకోవడం మినహా అంటూ. ఈ మధ్యనైతే మరీనూ. భారత్ పాక్ ల మధ్య యుద్ధం జరగకుండా ఆపానంటూ. తన పనికి నోబెల్ శాంతి బహుమతి రావాలంటూ. అలా నోటితో అంటూనే చేతల్లో మాత్రం వెనెజులా అధ్యక్షుడిని బందీగా ఎత్తుకుపోయింది అమెరికా. నేడు ఇజ్రాయెల్ తో కలిసి ఇరాన్ పై ప్రత్యక్ష దాడులకు దిగింది. గత నాలుగు దశాబ్దాలుగా తనకి వ్యతిరేకంగా ఉన్న ఇరాన్ ని ఆంక్షలతో కట్టడి చెయ్యలేక, అణ్వాయుధాల సాకుతో, అక్కడి అంతర్గత ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో మారణహోమం మొదలుపెట్టింది. ఇరాన్ అందుకు ప్రతిగా పశ్చిమాసియాలోని అమెరికా మిత్రదేశాలపై దాడుల్ని గురిపెడుతూనే హోర్మేజ్ జలసంధిని మూస్తున్నట్లు ప్రకటించింది. ఆ జలసంధి మూసివేతతో ఆయిల్ సరఫరా అంతరాయం ఏర్పడి ప్రపంచ దేశాలన్నీ నష్టపోతాయి. ఆర్థికనష్టం మాట అటుంచితే, ఇలా ఒక దేశాన్ని తనకు నచ్చినప్పుడు ధ్వంసం చెయ్యడం అన్ని దేశాలకీ ప్రమాదం. ఈ ధోరణిని స్పష్టంగా వ్యతిరేకించాలి. వాణిజ్య యుద్ధంలో తన పర భేదాలు లేవంటూ ట్రంప్ ఇప్పటికే తన విధానాల ద్వారా తెలియజెప్పారు. ఏ యుద్ధమైనా, ఎవరిపైన అయినా ఎప్పుడైనా చేస్తానంటూ ఆయన హుంకరిస్తే, అందుకు ప్రపంచదేశాలు మౌనం వహిస్తే ఆ ధోరణితో బలహీన దేశాలు బలిపీఠం ఎక్కుతాయి. కొత్త తీవ్రవాదం పుట్టుకు వస్తుంది. ఆర్థిక వ్యవస్థ, భద్రత, ప్రగతి గాలిలో దీపాలౌతాయి. అందుకనే ఇరాన్ పై దాడిని అందరూ ముక్తకంఠం తో ఖండించాల్సిన సందర్భమిది.

**డా. డి .వి.జి.శంకరరావు, మాజీ ఎంపీ, విజయనగరం. 9440836931**

# బిజినెస్

## విలక్షణ విజయాన్ని సంబరించే బ్రాండ్ ప్రచారం




బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తమ కొత్త ప్రచార కార్యక్రమం 'ద వన్ అండ్ ఓన్లీ' ద్వారా నిజమైన విజయం అనేది ప్రత్యేకతలోనే ఉందని శక్తివంతంగా ప్రతిపాదించింది. ప్రపంచంలో అనేకమంది మధ్య కేవలం ఒక్కరు మాత్రమే తన లోపంలేని కాంతి, ఆత్మవిశ్వాసం, శైలి మరియు ప్రతిష్ఠతో ప్రత్యేకంగా నిలుస్తారని ఈ ప్రచారం తెలియజేస్తుంది. అవంతి నాగ్ రథ్, కిరణ్ దీప్ చహల్, మహికా శర్మల వంటి ప్రతిభావంతులైన వ్యక్తుల ద్వారా బ్రాండ్ తన విలక్షణత, సొగసు, ప్రభావాన్ని ప్రతిబింబించింది. ఆధునిక భారతీయ సంస్కృతిలో ఆశయభరితమైన విజయాన్ని రూపుదిద్దుతున్న ఈ బ్రాండ్, నూతన తరం సాధకులను ప్రేరేపిస్తూ గుర్తింపు కంటే ఆరాధన మరియు ప్రభావాన్ని లక్ష్యంగా చేసుకునే దిశగా నడిపిస్తోంది. వివిధ వేదికలపై విస్తృత స్థాయిలో ప్రారంభించిన ఈ సమగ్ర ప్రచారం ద్వారా బ్రాండ్ తన సాంస్కృతిక నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ విజయానికి కొత్త నిర్వచనాన్ని అందిస్తోంది.

## ఎస్కార్ట్స్ కుబోటా దక్షిణానికి ప్రత్యేక వరి ట్రాక్టర్ శ్రేణి




ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ తన పవర్‌ట్రాక్ బ్రాండ్ కింద 'శౌర్య' పేరుతో కొత్త 'సౌత్ స్పెషల్' వరి ట్రాక్టర్ శ్రేణిని విడుదల చేసింది. 39 నుండి 52 హెచ్‌పి సామర్థ్యాల్లో ఐదు నమూనాలతో వచ్చిన ఈ శ్రేణి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాగాణి మరియు వరి సాగు అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. బురద మరియు నీరు నిలిచే పొలాల్లో సమర్థవంతంగా పనిచేయేందుకు కీలక భాగాలకు ప్రత్యేక సీలింగ్ రక్షణ, తక్కువ మలుపు వ్యాసార్థం, 8 ముందుకు మరియు 2 వెనుక గేర్లు, శక్తివంతమైన హైడ్రాలిక్ లిఫ్ట్, ద్వంద్వ శక్తి పంపిణీ ఏర్పాట్లు వంటి సౌకర్యాలు కల్పించారు. దీర్ఘకాలం పనిచేసే రైతుల సౌలభ్యం కోసం ఎత్తైన వేదిక, జారని ఉపరితలం, సర్దుబాటు సీటు వంటి భద్రతా లక్షణాలు కూడా అందించారు. సంస్థ నాయకత్వం ప్రకారం, దక్షిణ భారతదేశంలో వరి సాగు విభాగంలో తమ స్థిర స్థానం మరింత బలపడటానికి ఈ శ్రేణి దోహదపడుతుంది; ప్రాంతాల వారీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేసిన ఈ ట్రాక్టర్లు రైతులకు అధిక పనితీరు, నమ్మకాన్ని అందించనున్నాయి.

## ఆరూధ కొత్త దీర్ఘ-సంక్షిప్త ఈక్విటీ నిధి ప్రారంభం




బంధన్ మ్యూచువల్ ఫండ్ ఆధ్వర్యంలోని ఆరూధ ప్రత్యేక పెట్టుబడి వేదిక, ప్రత్యేక పెట్టుబడి నిధుల విధానంలో ఓపెన్ ఎండ్ వ్యూహంగా 'ఆరూధ ఈక్విటీ లాంగ్-షార్ట్ ఫండ్'ను ప్రారంభించింది. మార్చి 5, 2026 నుంచి మార్చి 18, 2026 వరకు కొత్త నిధి ఆఫర్ అందుబాటులో ఉండగా, మార్కెట్ హెచ్చుతగ్గులు మరియు పెరిగిన అస్థిరత మధ్య సమతుల్య పోర్ట్‌ఫోలియో కోరుకునే పెట్టుబడిదారులను లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యూహం కనీసం 80 శాతం నుండి గరిష్టంగా 100 శాతం వరకు ఈక్విటీ మరియు సంబంధిత సాధనాల్లో పెట్టుబడి పెట్టగలదు; అదనంగా 25 శాతం వరకు షార్ట్ ఉత్పన్న ఎక్స్‌పోజర్ తీసుకునే వీలుంది. అధిక నమ్మకంతో ఎంపిక చేసిన దీర్ఘ స్థితులను పరిమిత సంక్షిప్త స్థితులతో మేళవిస్తూ, పెరుగుతున్న మరియు పడిపోతున్న మార్కెట్లలో అవకాశాలను అందిపుచ్చుకోవడం దీని ఉద్దేశం. దీర్ఘ ఈక్విటీ, సంక్షిప్త ఈక్విటీ, కవర్డ్ కాల్స్ మరియు రుణ భాగాలపై ఆధారపడి రూపొందించిన ఈ వ్యూహం, ఎద్దు దశల్లో లాభావకాశాలను పెంచడం, స్థిర దశల్లో ఆదాయం సృష్టించడం, పడికట్టు దశల్లో నష్టనివారణకు తోడ్పడడం లక్ష్యంగా పెట్టుకుంది. నిర్మాణాత్మక ప్రమాద నిర్వహణతో ఈక్విటీ తరహా రాబడులను అందించడమే ఈ నిధి ప్రధాన ఉద్దేశంగా సంస్థ వెల్లడించింది.

## మెట్రోకు బలమైన రాపిడో అనుసంధానం




హైదరాబాద్ మెట్రో ప్రయాణ వ్యవస్థలో రాపిడో కీలక భాగస్వామిగా ఎదిగి, ఫస్ట్ మరియు లాస్ట్ మైల్ అనుసంధానాన్ని బలోపేతం చేస్తోంది. రోజుకు సుమారు 1.5 లక్షల రైడ్లు మెట్రో స్టేషన్లకు అనుసంధానమవుతుండగా, దాదాపు 30 వేల మెట్రో టికెట్లు యాప్ ద్వారానే బుక్ అవుతున్నాయి. నగరవ్యాప్తంగా రోజుకు 10 లక్షలకు పైగా సిటీ రైడ్లు నమోదవుతుండటం, ప్రజలు సమగ్ర ప్రయాణ ప్రణాళికను వేగంగా స్వీకరిస్తున్నారనే సంకేతం ఇస్తోంది. బైక్ మరియు ఆటో సేవల ద్వారా స్టేషన్‌కు చేరడం, అక్కడి నుంచి గమ్యస్థానానికి వెళ్లడం సులభతరం కావడంతో ప్రయాణికులు వేర్వేరు వేదికల అవసరం లేకుండా ఒకే అనుభవంగా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా కార్యాలయాలు, కళాశాలల పీక్ సమయాల్లో సగానికి పైగా రైడ్లు నమోదవుతుండటం, ఈ సేవ నిత్య ప్రయాణ మౌలిక వసతిగా మారుతున్నదని సూచిస్తోంది. మెట్రో పరిధి విస్తరిస్తున్న వేళ, నగర రవాణాలో నిరంతర అనుసంధాన వేదికగా రాపిడో స్థానం మరింత బలపడుతోంది.

## భారత పెట్టుబడిదారులకు అంతర్జాతీయ మార్కెట్ల ప్రాప్యత విస్తరణ




ఇండియా ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజ్ (ఐఎఫ్ఎస్‌సి) లిమిటెడ్ మరియు హెచ్‌ఎస్‌బిసి అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్ర బ్యాంకింగ్ యూనిట్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా ఇండియా ఐఎన్‌ఎక్స్ గ్లోబల్ యాక్సెస్ వేదికను వినియోగిస్తూ భారతీయ పెట్టుబడిదారులకు అంతర్జాతీయ పెట్టుబడి ఉత్పత్తులపై నిర్మాణాత్మక, పారదర్శక ప్రాప్యతను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐఎఫ్ఎస్సీ పరిధిలో నియంత్రిత వ్యవస్థలో విదేశీ మార్కెట్లకు ప్రవేశం కల్పించడం ద్వారా దేశీయ ఆస్తులకతీతంగా పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలను వైవిధ్యపరచుకునే అవకాశాలు పెరుగుతాయి. ఇండియా ఐఎన్‌ఎక్స్ ప్రతినిధుల ప్రకారం, ఈ భాగస్వామ్యం భారత మూలధనాన్ని ప్రపంచ అవకాశాలతో అనుసంధానించే గేట్వే వలె పనిచేస్తుంది. హెచ్‌ఎస్బీసీ ప్రతినిధులు కూడా ప్రపంచ నైపుణ్యాన్ని స్థానిక వేదికతో కలిపి ఖాతాదారులకు సమాచారపూర్వక నిర్ణయాలు తీసుకునేలా చేయడం, దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాల సాధనకు దోహదపడడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రపంచ ఆస్తి తరగతులపై పెరుగుతున్న ఆసక్తి దృష్ట్యా, ఈ చొరవ భారతీయ పెట్టుబడిదారులకు సరిహద్దు అవకాశాలను మరింత సమర్థంగా అందించనుంది.

## ఈపీఎఫ్ వడ్డీ రేటు 2025-26కి 8.25%లో నిలిచింది

భవిష్య నిధి (ఈపిఎఫ్) చందాదారులకు వచ్చే వడ్డీ రేటు ఈ ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతంగా కొనసాగించాలని ఈపిఎఫ్ఓ సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) సమావేశంలో నిర్ణయించింది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలో జరిగిన 239వ సిబిటి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే రేటు వర్తించినందున, ఈసారి ఎలాంటి మార్పు చేయకుండా కొనసాగింపు కొనసాగించడం విశేషం. సిబిటి ప్రతిపాదనను కేంద్ర ఆర్థికశాఖకు పంపనుంది.

ప్రభుత్వం అధికారికంగా వడ్డీ రేటును నోటిఫై చేసిన తర్వాత, భవిష్య నిధి ఖాతాలకు వడ్డీ మొత్తం జమ అవుతుంది.

ప్రస్తుతం ఈపిఎఫ్ఓలో సుమారు 7 కోట్ల చందాదారులు ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరాల్లో వడ్డీ రేటు 2022-23లో 8.15%, 2023-24 నుండి 8.25% వద్ద నిలిచింది. ఈ స్థిరమైన వడ్డీ రేటు ఉద్యోగ భవిష్య నిధి ఖాతాదారులకు నిరంతర ఆదాయాన్ని అందించడం ద్వారా, పొదుపుదారుల నిధులపై విశ్వసనీయతను కొనసాగించడానికి సహాయపడుతుంది. ఈ నిర్ణయం సాంకేతికంగా సాధారణ ఖాతాదారుల ప్రయోజనాలను కాపాడటమే కాకుండా, ఆర్థిక మార్కెట్లో ఈపిఎఫ్ పెట్టుబడుల స్థిరత్వాన్ని కూడా బలోపేతం చేస్తుంది.

అంతేకాక, నిస్తేజంగా ఉన్న ఖాతాల్లోని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను కూడా సిబిటి సమావేశంలో ప్రత్యేకంగా పరిశీలించింది. తొలి దశలో రూ.1,000 కంటే తక్కువ మొత్తాలున్న 1.33 లక్షల ఖాతాలను గుర్తించి, వాటికి మొత్తం రూ.5.68 కోట్లను సెటిల్‌చేయాలని నిర్ణయించారు. ఈ చర్య ద్వారా చిన్న మొత్తాల ఖాతాదారులు తమ నిధులను సులభంగా రికవర్ చేసుకోవచ్చు, అలాగే ఈపిఎఫ్ మేనేజ్‌మెంట్ పాక్షికంగా అక్రమ లేదా విస్మృత ఖాతాలను పరిష్కరించగలుగుతుంది.

ఈపిఎఫ్ఓ, వడ్డీ రేటు మరియు ఖాతాల నిర్వహణలో స్థిరత్వం కొనసాగించడమే కాక, భవిష్యత్తులో పెట్టుబడులను మరింత విస్తరించడానికి ప్రయత్నిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ బాండ్లు, రియల్ ఎస్టేట్ లోనూ కొన్ని నిధుల పెట్టుబడులు పరిశీలనలో ఉన్నాయి. ఇది ఖాతాదారులకు తక్కువ రిస్క్, స్థిర లాభాల కలయికను అందించే విధంగా ఉద్దేశించబడింది.

అలాగే, ఈపిఎఫ్ఓ నిధులను సౌకర్యవంతంగా ఆన్‌లైన్ ద్వారా చూసుకోవడానికి, ట్రాన్సాక్షన్లు చెక్ చేసుకోవడానికి మరియు వడ్డీ వివరాలను సమీక్షించడానికి సాంకేతిక మద్దతు కూడా పెరిగింది.

ఇందుకే, ఈ నిర్ణయం ఉద్యోగ భవిష్య నిధి చందాదారుల కోసం స్థిరమైన, విశ్వసనీయ మరియు భద్రమైన పెట్టుబడి వాతావరణాన్ని కొనసాగించడానికి కీలకమని చెప్పవచ్చు. ఈపిఎఫ్ఓ చందాదారులు తమ పొదుపులను సురక్షితంగా పెంచుకుంటూ, భవిష్యత్తులో స్థిర ఆదాయం పొందడానికి ఈ వడ్డీ రేటు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

## దేశీయ డిమాండ్ ప్రభావంతో బంగారం, వెండి ధరల్లో మార్పులు




బంగారం ధరలు అంతర్జాతీయ మార్కెట్ ధోరణులను ప్రతిబింబిస్తూనే, దేశీయంగా కూడా పసిడి ద్రవ్యం కోసం డిమాండ్ మరింతగా ఉంది. 24 క్యారెట్ (99.9 % శుద్ధి) బంగారం ధర 10 గ్రాములకు సుమారు ₹1,66,469 నుండి ₹1,73,090 పరిధిలో తయారీదారులుగా ఉంది, అయితే 22 క్యారెట్ (ఆభరణాల కోసం) ధర ₹1,52,486 నుండి ₹1,58,660 మధ్య కొనసాగుతోంది.

ఈ ధరల్లో తయారీ ఛార్జీలు, జీఎస్టీ మరియు ఇతర స్థానిక అదనపు ఖర్చులు చేర్చబడలేవు, అందువల్ల చివరి విక్రయ విలువ మరింతగా ఉండవచ్చు. వెండి ధర యందులో కూడా వ్యవహారికంగా రోజుకు మారుతూ, సుమారు ₹3.15 లక్ష నుండి ₹3.20 లక్షకుపైగా కిలోకు ఉండటంతో బంగారంతో పాటు వెండి కూడా ధరలో ఉన్నత స్థాయిని చూపుతోంది.

ప్రతి నగరంలో బంగారం ధరలు తేడాతో నమోదు కావచ్చు, కానీ సాధారణంగా ప్రధాన నగరాల్లో ఈ సూచనలు ఉపయోగకరంగా ఉంటాయి.

ఉదాహరణకు ఢిల్లీ వంటి నగరాల్లో 24 క్యారెట్ బంగారం ధర ₹1,70,660 (10 గ్రా)గా, 22 క్యారెట్ ₹1,56,450గా ఉంది. ఇతర పెద్ద నగరాల గోల్డ్ ధరలు కూడా ఇందుకు దగ్గరగా కొనసాగుతున్నాయి, ఉదాహరణకు హైదరాబాద్, ముంబై, చెన్నై వంటి ప్రదేశాల్లో కూడా సారూప్య రేట్లు కనిపిస్తున్నాయి.

ఈ బంగారు ధరల మార్పులు అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో రావటమే కాక, అంతర్జాతీయ వాయిదా మార్కెట్లలో బంగారం ధర పోటీ, డాలర్ మారకం రేటు, వడ్డీ ధోరణులు వంటి అంశాలు కూడా ప్రధాన కారకాలు. అంతర్జాతీయ బంగారం ధరలలో ఒక పదే సంఖ్య డాలర్ల పెరుగుదల లేదా తగ్గుదల కూడా దేశీయ ధరలను ప్రభావితం చేస్తుంది.

కొన్నిసార్లు అంతర్జాతీయ యధార్థ పరిస్థితులు హెచ్చుతగ్గులతో ఉంటే, స్థానిక కొనుగోలుదారులు కొంత ఊరట లేదా జాగ్రత్తగా కొనుగోలు చేసేందుకు చూడవచ్చు.

బంగారం ధరలను ప్రత్యక్షంగా పర్యవేక్షించే వారు, ప్రత్యేకంగా వివాహాల సీజన్ లేదా ఆర్థిక సందర్భాల్లో కొనుగోలు చేయాలనుకునేవారు, ఈ మార్పులను బాగా గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. తయారీదారుల అదనపు ఖర్చులు, జీఎస్టి రేటు వంటి అంశాలు కూడా మొత్తం ధరపై ప్రభావం చూపుతాయి.

పెట్టుబడి దృష్ట్యా పరిశీలించినప్పుడు, బంగారం సాధారణంగా భద్రతా ఆస్తిగా భావించే వరుణం, కానీ ధరల పెరుగుదల లేదా తగ్గుదల గురించి నిర్ణయం తీసుకునే ముందు మార్కెట్ పరిస్థితులను బాగా పరిశీలించడం మంచిది

## భారత స్టార్టప్ గెలాక్స్ ఐ ఉపగ్రహాన్ని అమెరికాకు రవాణా



భారత అంతరిక్ష స్టార్టప్ గెలాక్స్ ఐ స్పేస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తన మొదటి మల్టీ-సెన్సార్ ఇమేజింగ్ ఉపగ్రహాన్ని అమెరికా వెంబడి స్పేస్‌ఎక్స్ రాకెట్ ద్వారా ప్రయోగించేందుకు సిద్ధం అయ్యింది. సిఇఒ సుయాష్ సింగ్ ప్రకారం, ఈ ఉపగ్రహం ప్రపంచంలో మొట్టమొదటి ఆప్టోసార్ ఉపగ్రహం మరియు భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ నిర్మాణం కావడం విశేషం. దాదాపు 160-170 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం 10 దృష్టి ఉపగ్రహాల కూటమిలో మొదటి ఉపగ్రహంగా ఉండనుంది. సహ వ్యవస్థాపకుడు ప్రణిత్ మెహతా పేర్కొన్నట్లుగా, రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపడం ద్వారా గెలాక్స్ ఐ సంస్థ భవిష్యత్ నాలుగు సంవత్సరాలలో తమ నక్షత్ర సముదాయాన్ని రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

గెలాక్స్ ఐ ఉపగ్రహానికి ప్రత్యేకతగా ఆల్-టైమ్ సింథటిక్ ఎపర్చర్ రాడార్ (సార్) మరియు హై-రిజల్యూషన్ ఆప్టికల్ డేటా ను ఒకే ప్లాట్‌ఫామ్‌లో ఫ్యూజ్ చేయగల సామర్థ్యం ఉంది. దీని ద్వారా ఎక్కడైనా, ఏవైనా వాతావరణ పరిస్థితుల్లోనైనా స్పష్టమైన దృశ్యమాన సమాచారాన్ని అందించగలుగుతుంది. రాత్రి సమయంలో లేదా మేఘావృతం ఉన్నప్పుడు కూడా ఉపగ్రహం అధునాతన జియోస్పేషియల్ విశ్లేషణలను నిర్వహించగలదు, ఇది ప్రభుత్వాలు, రక్షణ మరియు పరిశ్రమలకు గణనీయమైన ఫలితాలను ఇస్తుంది. ఇమేజ్ డేటా వినియోగదారులకు సులభంగా అందుబాటులో ఉంటుంది, తద్వారా తెలిసిన మరియు కొత్త అనేక అవకాశాలను అన్వేషించవచ్చు.

గెలాక్స్ ఐ ఉపగ్రహం ఇప్పటికే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) యుఆర్ రావు ఉపగ్రహ కేంద్రం (యుఆర్ఎస్‌సి) లో నిర్మాణ నమూనా మరియు రౌండ్ పరీక్షల ద్వారా అన్ని కీలక వ్యవస్థలపై పరీక్షించబడింది. ఉపగ్రహ యాంటెన్నా విస్తరణ, రాకెట్ కంపన భారాన్ని నిలబెట్టుకోవడం, గురుత్వాకర్షణ కేంద్రం మరియు జడత్వ క్షణం వంటి ముఖ్య పరీక్షలు విజయవంతంగా పూర్తి అయ్యాయి. ఐఐటీ మద్రాస్ నుండి ఐదుగురు విద్యార్థులు/పూర్వ విద్యార్థుల బృందం స్థాపించిన గెలాక్స్ ఐ, తన డీప్-టెక్ నిపుణత మరియు పరిశోధన సామర్థ్యంతో భారత్‌ను అంతరిక్ష పరిశ్రమలో మరింత ముందుకు తీసుకెళ్తుంది.

## హైదరాబాద్‌లోని 20 ప్రారంభ దశ స్టార్టప్‌లలో డ్రేపర్ స్టార్టప్ హబ్ పెట్టుబడి

DRAPER STARTUP HOUSE

సిలికాన్ వ్యాలీ వెంచర్ క్యాపిటలిస్ట్ టిమ్ డ్రేపర్ స్థాపించిన గ్లోబల్ డ్రేపర్ నెట్‌వర్క్ మద్దతుతో నిర్మాణాత్మక ప్రారంభ దశ పెట్టుబడి మరియు త్వరణ వ్యూహాన్ని ప్రకటించిన డ్రేపర్ స్టార్టప్ హౌస్ హైదరాబాద్ డ్రేపర్ స్టార్టప్ హబ్‌గా మారింది. హబ్ ₹50 లక్షల నుండి ₹50 కోట్ల వరకు టిక్కెట్ పరిమాణాలతో 20 ప్రారంభ దశ స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది, ఇది కో-వర్కింగ్ మరియు కో-లివింగ్ కమ్యూనిటీ మోడల్ నుండి క్యాపిటల్-బ్యాక్డ్ యాక్సిలరేటర్ ప్లాట్‌ఫామ్‌గా మారడాన్ని సూచిస్తుంది.

గచ్చిబౌలిలో వ్యవస్థాపకులు మరియు పర్యావరణ వ్యవస్థ వాటాదారుల సమావేశంలో సహ వ్యవస్థాపకులు చైతన్య, సాయి కృష్ణ మరియు దీపిక ఈ ప్రకటన చేశారు, హైదరాబాద్ స్టార్టప్ క్యాపిటల్ పైప్‌లైన్‌ను బలోపేతం చేయడానికి హబ్ ఇప్పుడు ప్రారంభ దశ వ్యవస్థాపకులను చురుకుగా గుర్తించి, మార్గదర్శకత్వం చేసి, హామీ ఇస్తుందని చెప్పారు.

మొదట గ్లోబల్ డ్రేపర్ స్టార్టప్ హౌస్ నెట్‌వర్క్‌లో భాగంగా ప్రారంభించబడిన హైదరాబాద్ కేంద్రం వ్యవస్థాపక సహ-పని మరియు సహ-జీవన స్థలంగా పనిచేసింది. ఈ పరివర్తనతో, ఇది అధికారికంగా ప్రారంభ దశ పెట్టుబడిలోకి ప్రవేశిస్తూనే కమ్యూనిటీ చొరవలను కొనసాగిస్తుంది.

టెస్లా, స్కైప్, కాయిన్‌బేస్, రాబిన్‌హుడ్, బైడు మరియు స్పేస్‌ఎక్స్ వంటి కంపెనీలలో ప్రారంభ పెట్టుబడులకు పేరుగాంచిన టిమ్ డ్రేపర్ స్థాపించిన డ్రేపర్ ఎకోసిస్టమ్ కింద హబ్ పనిచేస్తుంది.

హైదరాబాద్ హబ్ నుండి ఉద్భవిస్తున్న స్కేలబుల్ వెంచర్లకు మద్దతు ఇవ్వడంలో నెట్‌వర్క్ ఆసక్తిని వ్యక్తం చేసింది.

ఏప్రిల్‌లో జరగనున్న 12-రోజుల డ్రేపర్ ఫౌండర్స్ ప్రోగ్రామ్ యొక్క రెండవ ఎడిషన్‌ను కూడా హబ్ ప్రకటించింది. రెసిడెన్షియల్ యాక్సిలరేటర్ స్క్రీనింగ్ ప్రక్రియ ద్వారా వ్యవస్థాపకులను ఎంపిక చేస్తుంది మరియు సంస్థాగత మూలధనం కోసం స్టార్టప్‌లను సిద్ధం చేసే లక్ష్యంతో మెంటర్‌షిప్, పెట్టుబడిదారుల యాక్సెస్ మరియు గ్లోబల్ ఎకోసిస్టమ్ ఎక్స్‌పోజర్‌ను అందిస్తుంది.

హైదరాబాద్ స్పృహతో నిర్మాణాత్మక ఆవిష్కరణ మౌలిక సదుపాయాలను నిర్మిస్తోందని వ్యాపార నాయకుడు మరియు ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ ఆర్కిటెక్ట్ అజిత్ రంగ్నేకర్ అన్నారు. నగరం ఒక మలుపు దశలో ఉందని మరియు ప్రపంచవ్యాప్తంగా స్కేలబుల్ కంపెనీలను ఉత్పత్తి చేయడానికి నిర్మాణాత్మక ప్రారంభ-దశ రిస్క్ క్యాపిటల్ మరియు క్రమశిక్షణా మార్గదర్శకత్వం అవసరమని గురువు మరియు సలహాదారు వివేక్ వర్మ అన్నారు.

పాఠశాల మరియు కళాశాల స్థాయిలో నిర్మాణాత్మక వ్యవస్థాపక కార్యక్రమాలను ప్రవేశపెట్టడానికి విద్యా సంస్థలతో సహకరించాలని కూడా హబ్ యోచిస్తోంది. ప్రస్తుతం భాగస్వామ్యాలు జరుగుతున్నాయి.

## ప్రపంచ చమురు నిల్వలు, భారత్‌లో పెట్రోల్-డీజిల్ ధరల పరిస్థితి




ప్రపంచ చమురు మార్కెట్‌పై గల భౌగోళిక మరియు రాజకీయ పరిస్థితులు ప్రతి దేశ ఆర్థిక పరిస్థితిని ప్రభావితం చేస్తాయి. ఇటీవల వెనెజువెలా, ఇరాన్ వంటి దేశాలపై సైనిక చర్యలు జరిగినప్పటికీ, అంతర్జాతీయ చమురు ధరలపై ప్రాథమిక ప్రభావం పరిమితంగా ఉంది. ప్రపంచ చమురు సరఫరాలో కీలక పాత్ర పోషించే ఒపెక్ (ఒపెక్) దేశాలు---ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్---మరియు వెనెజువెలా, ఆఫ్రికా దేశాలు కలిపి ప్రపంచపు అత్యధిక చమురు నిల్వలను కలిగి ఉంటాయి. రష్యా వంటి దేశాలను కూడా కలుపుకుని "ఒపెక్+"గా పరిగణిస్తారు. గణాంకాల ప్రకారం, ప్రపంచంలో సుమారు 1.7 ట్రిలియన్ బ్యారెల్ల ముడి చమురు నిల్వలు ఉన్నాయి, అందులో వెనెజువెలా 303 బిలియన్, సౌదీ అరేబియా 267 బిలియన్, ఇరాన్ 209 బిలియన్ బ్యారెల్లతో ముందున్నాయి.

చమురు నిల్వల పరిమాణం మాత్రమే కీలకం కాదు. ఉత్పత్తి సామర్థ్యం కూడా ముఖ్యమైనది. ఉదాహరణకు, వెనెజువెలా అత్యధిక నిల్వలు కలిగినప్పటికీ, రాజకీయ అస్థిరతలు, వెలికితీత సాంకేతిక పరిమితులు వల్ల ఉత్పత్తి పరిమితం. విరుద్ధంగా, అమెరికా 74 బిలియన్ బ్యారెల్ల మాత్రమే నిల్వలు కలిగి ఉండగా, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అత్యధిక ఉత్పత్తిదారుల్లో ఒకటిగా నిలుస్తుంది. భారతదేశం చమురు అవసరాలకు సుమారు 85% వాణిజ్య చమురుపై ఆధారపడుతుంది, ఎందుకంటే దేశంలోని సహజ నిల్వలు సుమారు 4.5--5 బిలియన్ బ్యారెల్లలో మాత్రమే ఉన్నాయి.

హోర్ముజ్ జలసంధి అంతర్జాతీయ చమురు రవాణాలో కీలక మార్గంగా ఉంటుంది. ఇరాన్ పరిస్థితులు ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర ఇటీవల 70 డాలర్ల కింద నుండి 83 డాలర్లకు పెరిగింది. అయితే, భారత్‌లో భూగర్భ నిల్వలు మరియు వివిధ స్టోరేజ్ కేంద్రాలు---విశాఖపట్నం, మంగళూరు, పడూరు, బికనేర్, చండిఖోల్---దేశంలో 74--80 రోజుల చమురు అవసరాలకు కవచం కల్పిస్తున్నాయి. ఈ కారణంగా అంతర్జాతీయ ధరలు పెరుగుతున్నా, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగాల్సిన పరిస్థితి లేదు.

ప్రభుత్వం మరియు ఆయిల్ కంపెనీలు ఎల్లప్పుడూ ధరల నియంత్రణ, సరఫరా భద్రతను క్రమంగా నిర్వహిస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా దేశంలో పెట్రోల్-డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తక్కువగా ఉన్నప్పటికీ కంపెనీలు ధరలను తగ్గించకపోవడం వలన వాణిజ్య మార్జిన్లను సర్దుబాటు చేస్తున్నారు. అంతేకాక, భవిష్యత్తులో చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ దిగుమతుల కోసం ప్రభుత్వ స్థాయిలో ఇతర మార్గాలను కూడా పరిశీలిస్తున్నారు, తద్వారా దేశీయ ఇంధన భద్రతను ఎల్లప్పుడూ కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రస్తుతం ప్రపంచ చమురు మార్కెట్‌లో గల వోలాటిలిటీ భారతీయ వినియోగదారులకు ప్రత్యక్ష భయాన్ని కలిగించకపోవడం గమనార్హం. భారతదేశానికి చమురు సరఫరా 35--50% వరకు హోర్ముజ్ జలసంధి మార్గం ద్వారా వస్తుంది. ఈ మార్గం తాత్కాలికంగా మూసివేయబడినా, దేశంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన స్టోరేజ్ ఫెసిలిటీల కారణంగా ఎటువంటి సరఫరా సంక్షోభం ఎదురుకావడంలేదు. విశ్లేషకుల ప్రకారం, ఈ భద్రతా నిల్వలు అత్యవసర పరిస్థితుల్లో కూడా 9--10 రోజుల చమురు అవసరాలను తీర్చగలవు. అలాగే ఆయిల్ కంపెనీలు 64--70 రోజుల ఉత్పత్తి నిల్వలను నిర్వహిస్తున్నాయి, ఇది అంతర్జాతీయ చమురు ధరల కుదుపు లేదా ఉద్రిక్తత సమయంలో కూడా దేశీయ ధరల స్థిరత్వానికి కారణమవుతోంది.

## డిసెంబర్ త్రైమాసికంలో కరెంటు ఖాతా లోటు పెరుగుదల




దేశ కరెంటు ఖాతా లోటు డిసెంబర్ త్రైమాసికంలో 13.2 బిలియన్ డాలర్లు (సుమారు రూ.1.19 లక్షల కోట్లు)గా నమోదై, స్థూల దేశీయోత్పత్తిలో 1.3 శాతానికి సమానమైంది. గత ఆర్థిక సంవత్సరంలోని ఇదే త్రైమాసికంలో ఇది 11.3 బిలియన్ డాలర్లు (జీడీపీలో 1.1 శాతం)గా ఉండగా, ప్రస్తుత సారి పెరుగుదల కనిపించింది. అయితే ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు మొత్తం కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటే, కరెంటు ఖాతా లోటు 30.1 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.2.71 లక్షల కోట్లు) పరిమితమై, జీడీపీలో 1 శాతంగా నిలిచింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 36.6 బిలియన్ డాలర్లు, అంటే జీడీపీలో 1.3 శాతం నమోదైంది. 2025 అక్టోబర్-డిసెంబర్ కాలంలో వస్తువుల వాణిజ్య లోటు 93.6 బిలియన్ డాలర్లకు పెరగగా, ఏడాది క్రితం ఇదే కాలంలో ఇది 79.3 బిలియన్ డాలర్లు. సేవల రంగంలో మాత్రం మెరుగుదల కనిపించింది; సేవల లావాదేవీల నికర ఆదాయం 51.2 బిలియన్ డాలర్ల నుంచి 57.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. ముఖ్యంగా కంప్యూటర్ సేవలు మరియు వ్యాపార సేవల ఎగుమతులు వృద్ధికి తోడ్పడ్డాయి. పెట్టుబడుల ద్వారా లభించే నికర ఆదాయం 16.4 బిలియన్ డాలర్ల నుంచి 12.2 బిలియన్ డాలర్లకు తగ్గింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం మాత్రం 2.8 బిలియన్ డాలర్ల నుంచి 3.7 బిలియన్ డాలర్లకు పెరిగింది.

## కోల్‌కతా-షాంఘై, చెన్నై-రీయూనియన్‌కు ఇండిగో డైరెక్ట్ ఫ్లైట్లు




ఇండిగో మార్చి 29 నుంచి కోల్‌కతా--షాంఘై మధ్య రోజువారీ నాన్-స్టాప్ విమానాలను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ సర్వీసులు ఎయిర్‌బస్ ా320 విమానాలతో నిర్వహించబడతాయి. ఇటీవల గ్వాంగ్‌జౌ కు సేవలను పునరుద్ధరించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంస్థ తెలిపింది. భారతదేశం-చైనా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మార్గాన్ని ప్రవేశపెడుతున్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ నుంచి చైనాకు సముద్ర ఉత్పత్తులు, తోలు వస్తువులు, ప్రత్యేక వస్త్రాల ఎగుమతులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రత్యక్ష విమానాలు వ్యాపార ప్రయాణాన్ని సులభతరం చేయనున్నాయి. ఇక ఏప్రిల్ 29 నుంచి చెన్నై--రీయూనియన్ మధ్య వారానికి మూడుసార్లు ప్రత్యక్ష విమానాలను ప్రారంభిస్తున్నట్లు ఇండిగో మరో ప్రకటనలో వెల్లడించింది. ఈ మార్గంలో కూడా ఎయిర్‌బస్ ా320 విమానాలనే వినియోగిస్తారు. రీయూనియన్ ద్వీపం ఇండిగోకు 46వ అంతర్జాతీయ గమ్యస్థానంగా, చెన్నై నుంచి 13వ అంతర్జాతీయ గమ్యస్థానంగా నిలుస్తోంది. రీయూనియన్ ద్వీపం మడగాస్కర్ మరియు మారిషస్ మధ్య ఉన్న అగ్నిపర్వత సౌందర్యం, ముఖ్యంగా పిటాన్ డి లా ఫోర్నైస్ వంటి ప్రదేశాలతో ప్రసిద్ధి చెందింది. ఈ కొత్త మార్గం ఫ్రెంచ్ సాంస్కృతిక ప్రభావాలు మరియు ఉష్ణమండల ద్వీప ఆకర్షణలను అనుభవించాలనుకునే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని సంస్థ పేర్కొంది.

## వెండి ధర తగ్గింది



యుద్ధభయాలతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు సోమవారం తొలుత బాగా పెరిగినా, రాత్రి సమయానికి మళ్లీ దిగివచ్చాయి. రాత్రి 11.55 గంటల సమయానికి ఔన్సు (31.10 గ్రా) మేలిమి బంగారం ధర 19 డాలర్లు పెరిగి 5297 డాలర్లకు చేరగా, ఔన్సు వెండి ధర 5 డాలర్లు తగ్గి 88 డాలర్లకు పరిమితమైంది. ఫలితంగా హైదరాబాద్ బులియన్ విపణిలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,69,940 వద్ద, కిలో వెండి ధర రూ.2,82,788 వద్ద స్థిరపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్ మారకం విలువలో మార్పులు, అమెరికా కేంద్ర బ్యాంకు వడ్డీ రేట్లపై అంచనాలు, భౌగోళిక ఉద్రిక్తతలు వంటి అంశాలు పసిడి, వెండి ధరలపై ప్రభావం చూపుతున్నాయి. మొదట పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడుల వైపు మళ్లడంతో ధరలు ఎగిసిపడగా, తరువాత లాభాల స్వీకరణ కారణంగా కొంతమేర సవరణ చోటుచేసుకున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దేశీయంగా వివాహాల సీజన్ కొనసాగుతున్నప్పటికీ, అధిక ధరల కారణంగా వినియోగదారుల కొనుగోలు ఆసక్తి కొంత మితంగా ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ పరిస్థితులు, రూపాయి-డాలర్ మారకం, ముడి చమురు ధరల కదలికల ఆధారంగా బంగారం, వెండి ధరల్లో మరింత హెచ్చుతగ్గులు ఉండే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఇరాన్ వివాదం టాటా గ్రూప్‌పై ప్రస్తుతానికి ప్రభావం లేదు

TATA

టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మంగళవారం తెలిపారు, కొనసాగుతున్న ఇరాన్ వివాదం ఇప్పటివరకు టాటా గ్రూప్ లేదా భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపలేదని. అయితే, పశ్చిమ ఆసియాలో దీర్ఘకాలిక అస్థిరత కొన్ని సవాళ్లను సృష్టించవచ్చని ఆయన హెచ్చరించారు. జంషెడ్‌పూర్‌లో జంషెడ్‌జీ నుస్సేర్వాంజీ టాటా 187వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ, టాటా గ్రూప్ మధ్యప్రాచ్యానికి చెందిన సున్నపురాయిని దిగుమతి చేసుకుంటూ, అనేక భౌగోళిక ప్రాంతాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నందున, ఏవైనా దీర్ఘకాలిక అంతరాయం సరఫరా గొలుసులు, లాజిస్టిక్స్, డెలివరీ షెడ్యూల్‌లు మరియు వ్యాపార స్థిరత్వంపై ప్రభావం చూపవచ్చని అన్నారు. చంద్రశేఖరన్ పేర్కొన్నారు, గత ఐదు-ఆరు సంవత్సరాల్లో గ్రూప్ ఉద్యోగ శక్తి సుమారు ఐదు-ఆరు లక్షల నుండి పెరిగి దాదాపు పదకొండు లక్షలకు చేరింది. 2030 నాటికి పదిహేను లక్షల మంది ఉద్యోగులను చేరవేయడమే లక్ష్యం. కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని 28 నుండి 30 శాతానికి పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పరిణామాలు ఉద్యోగ భద్రతపై చర్చలకు దారితీస్తున్నప్పటికీ, ఏఐ ఉక్కు, ఆటోమొబైల్స్ మరియు ఫైనాన్స్ రంగాలలో కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ఆయన తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహా సంస్థలు ప్రధాన కార్యకలాపాల్లో ా× పరిష్కారాలను అనుసంధానించడంతో, భద్రత, సామర్థ్యం మరియు వ్యాపార వృద్ధికి దోహదం జరుగుతుందని చంద్రశేఖరన్ వివరించారు. జంషెడ్‌పూర్ వార్షికోత్సవం, 1919లో జామ్‌సెట్జీ గౌరవార్థం పేరుపెట్టిన ఈ నగరంలోని కార్పొరేట్ వృద్ధి మరియు పట్టణ అభివృద్ధి సమ్మేళనం, పరిష్కారాత్మక పారిశ్రామిక నమూనాగా కొనసాగుతుందని ఆయన ఉల్లేఖించారు.

## ఫినో పేమెంట్స్ బెట్టింగ్‌లను ప్రోత్సహించలేదని ఖండన

Fino
Fino Payments Bank

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ఎగవేత, బెట్టింగ్ కార్యకలాపాలకు సంబంధించిన ఆరోపణలను ఫినో పేమెంట్స్ బ్యాంక్ ఖండించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ) మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రిషి గుప్తాను అరెస్ట్ చేసిన నేపథ్యంలో బ్యాంక్ స్పందిస్తూ, అన్ని జీఎస్టి నిబంధనలు కట్టుబాటుగా పాటిస్తున్నామని స్పష్టం చేసింది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ ద్వారా వచ్చిన అక్రమ నిధులను షెల్ కంపెనీలు, పేమెంట్ అగ్రిగేటర్ల ద్వారా మళ్లించడం కేసులో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తుండగా, ఇది ఫినో పేమెంట్స్‌కు సంబంధం లేనట్లు వారు తెలిపారు. బ్యాంక్ పేర్కొన్నట్లు, సంబంధిత ప్రోగ్రామ్ మేనేజర్ల వ్యాపారాలు మరియు వారి చర్యలకు ఫినో పేమెంట్స్ లేదా దాని అధికారుల కు ఎలాంటి సంబంధం లేదు.

## ఐఫోన్ 17ఇ లాంచ్: తక్కువ బడ్జెట్‌లో లేటెస్ట్ ఐఫోన్ అనుభవం



ఆపిల్ తన ఐఫోన్ 17 సిరీస్‌లో కొత్త మోడల్ ఐఫోన్ 17ఇ ను లాంచ్ చేసింది. ఈ ఫోన్ ప్రధానంగా తక్కువ బడ్జెట్‌లో ఐఫోన్ అనుభవాన్ని కోరుకునే వినియోగదారుల కోసం రూపకల్పన చేయబడింది. భారత మార్కెట్లో ఐఫోన్ 17ఇ 256జిబి మోడల్ ధర ₹64,900గా, 512జిబి మోడల్ ధర ₹84,900గా ఉంది. ఈ ఫోన్ బ్లాక్, వైట్, సాఫ్ట్ పింక్ రంగుల్లో లభిస్తుంది, మరియు మార్చి 11 నుండి అమ్మకాలు ప్రారంభం కానున్నాయి. ఐఫోన్ 17ఇలో ఆపిల్ యొక్క తాజా ఏ19 చిప్ (3ఎన్ఎమ్) ఉండడం వల్ల ప్రాసెసింగ్ వేగం బాగా ఉంటుంది, కానీ 4-కోర్ జిపియు మాత్రమే కలిగినందున ఐఫోన్ 17తో పోలిస్తే గ్రాఫిక్స్ పరఫార్మెన్స్ కొంచెం తక్కువ. డిస్‌ప్లే పరంగా 6.1 అంగుళాల ఓఎల్ఈడి స్క్రీన్ ఉంది, కానీ పాత నాచ్ డిజైన్ మరియు 60హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ మాత్రమే ఉండడం, ఈ ఫోన్‌ను ప్రీమియం మోడల్స్‌తో పోలిస్తే కొంచెం సాదాసీదాగా చేస్తుంది. కెమెరా విభాగంలో, వెనుక వైపు 48 మెగాపిక్సెల్ ఫ్యూజన్ కెమెరా 4కె వీడియో రికార్డింగ్‌కు మద్దతు ఇస్తుంది, మరియు ముందు 12ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంటుంది. బ్యాటరీ పరంగా ఒక్కసారి ఛార్జ్ చేస్తే 26 గంటల వీడియో ప్లేబ్యాక్ వస్తుందని ఆపిల్ వెల్లడించింది.

# సముద్ర సరిహద్దులపై భారత్ స్పెషల్ ఫోకస్..!

### ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం మధ్య సంచలన నిర్ణయం..
### దేశ సముద్ర, వాయు రక్షణను బలోపేతం చేయడానికి ముందడుగు
### సుమారు రూ. 5,083 కోట్ల విలువైన రెండు ముఖ్యమైన రక్షణ ఒప్పందాలకు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం



న్యూఢిల్లీ మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య భారత్ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశ సముద్ర, వాయు రక్షణను బలోపేతం చేయడానికి ఒక కీలక ముందడుగు వేసింది. రక్షణ మంత్రిత్వ శాఖ సుమారు రూ. 5,083 కోట్ల విలువైన రెండు ముఖ్యమైన రక్షణ ఒప్పందాలకు ఆమోదం తెలపింది. అనిశ్చిత ప్రపంచ పరిస్థితులు, సముద్ర సరిహద్దులను భద్రపరచాల్సిన అవసరం ఎక్కువగా ఉన్న సమయంలో మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.
కేంద్ర ప్రభుత్వం నారాతో రూ. 2,901 కోట్ల ఒప్పందంపై సంతకం చేసింది. దీని కింద భారత కోస్ట్ గార్డ్ సముద్ర భద్రత కోసం ఆరు అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు ఎంకె 3 లను అందించనుంది. ఇవి ఆధునిక ట్విన్-ఇంజన్ హెలికాప్టర్లు, ఇవి ఇప్పటికే ఉన్న హెలికాప్టర్ల కంటే మరింత సామర్థ్యం, సురక్షితమైనవిగా పరిగణిస్తున్నారు. ఈ హెలికాప్టర్లు భూమి ఆధారిత వైమానిక స్థావరాల నుండి బయలుదేరి సముద్రంలోని ఓడల నుండి పనిచేయగలవు. సముద్ర నిఘా, అనుమానాస్పద కార్యకలాపాల పర్యవేక్షణ, సహాయ, రక్షణ కార్యకలాపాలు, మత్స్యకారుల భద్రత వంటి వివిధ కార్యకలాపాలకు వీటిని ఉపయోగించనున్నారు. కృత్రిమ ద్వీపాల నిర్మాణం, సముద్ర స్థావరాలు, పర్యావరణ పరిరక్షణ వంటి ప్రాజెక్టులలో కూడా వీటి విస్తరణ సహాయపడుతుందని కంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దేశవ్యాప్తంగా 200 కి పైగా మీవీజు కంపెనీలు ఈ ప్రాజెక్టులో పాల్గొంటాయి. దీని ద్వారా దాదాపు 6.5 మిలియన్ గంటల ఉపాధి లభిస్తుందని అంచనా. అంటే ఈ ఒప్పందం భద్రతకు మాత్రమే కాకుండా, ఉపాధి, దేశీయ పరిశ్రమలకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.
రెండవ ఒప్పందం సర్ఫేస్-టు-ఎయిర్ వర్టికల్ లాంచ్ షిల్ క్షిపణి వ్యవస్థ కోసం రూ. 2,182 కోట్లు కేటాయించింది. ఈ ఒప్పందం రష్యా ప్రభుత్వ యాజమాన్యంలోని రక్షణ ఎగుమతి సంస్థ, జెఎస్సీ రోసోబోరోనెక్స్‌పోర్ట్‌తో సంతకం చేసింది కేంద్రం. ఈ క్షిపణి వ్యవస్థ భారత నావికాదళంలో ఫ్రంట్‌లైన్ యుద్ధనౌకలను వైమానిక ముప్పుల నుండి రక్షించుకోవడానికి వీలు కల్పిస్తుంది. అన్ని వాతావరణ పరిస్థితులలోనూ వేగంగా స్పందించగల సామర్థ్యం, శత్రు విమానాలు, డ్రోన్‌లు, క్షిపణి దాడుల నుండి నౌకలను రక్షించగల సామర్థ్యం దీని ప్రత్యేక లక్షణం. ఇది నేవీ, వాయు రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది.
ఈ మేరకు రెండు కీలక ఒప్పందాలు కుదరినట్లు భారత రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ క్రమంలోనే భారతదేశం-రష్యా రక్షణ భాగస్వామ్యాన్ని కూడా బలపరుస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, భారతదేశం తన దేశసరిహద్దుల భద్రత, సముద్ర ప్రయోజనాలపై రాజీపడదని స్పష్టంగా సూచిస్తుంది.

## కనువిందు చేసిన రెడ్ మూన్

### ఆకాశంలో కనిపించిన అద్భుతం
### భారత్‌తో సహా పలు ప్రాంతాలలో వీక్షించిన ప్రజలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 2026లో హోలీ పండగనాడు చంద్ర గ్రహణం నాడు ఆకాశంలో ఏర్పడిన రెడ్ మూన్ దేశ ప్రజలను కనువిందు చేసింది. గ్రహన కాలంలో భూమి నీడ దాదాపు 58 నిమిషాలపాటు చంద్రుడిపై పూర్తిగా పడటంతో చంద్రుడు ఎరుపు-నారింజ రంగులో . పశ్చిమ ఉత్తర అమెరికా, పసిఫిక్, తూర్పు ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో సైతం స్పష్టంగా కనిపించింది. , ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతాతో సహ భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని ప్రజలకు చంద్రగ్రహణం కనిపిస్తుంది. ఇంకా యాంగోన్, షాంఘై, జోహన్నెస్‌బర్గ్, లాగోస్, కైరో, బ్యాంకాక్, జకార్తా, బెర్లిన్, మాస్కో, సియోల్, రోమ్, ఢాకా, బుడాపెస్ట్, మనీలా, ఏథెన్స్, సింగపూర్, మెల్‌బోర్న్, బుకారెస్ట్, సిడ్నీ, సోఫియా, టోక్యో, బీజింగ్, అంకారా, బ్రస్సెల్స్, ఆమ్‌స్టర్‌డామ్, పారిస్, లండన్, మాడ్రిడ్‌లోని ప్రజలు బ్లడ్ మూన్ స్పష్టంగా చూసారు. భూమి సూర్యుడి నుంచి దాదాపు 149.6 మిలియన్ల కిలోమీటర్ల దూరంలో ఉంది. కానీ, సూపర్ మూన్ ఏర్పడే సమయంలో సూర్యుడు భూమికి దగ్గరగా ఉంటాడు. పౌర్ణమికి దగ్గరగా ఇది జరుగుతుంది. చల్లని సూపర్ మూన్ లేదా వోల్ఫ్ మూన్ 2026 డిసెంబర్ 24న రోజున కనిపిస్తుందని శాస్త్రవేత్తలు చెపుతున్నారు.

# మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది

● ఖమేనీ మృతిపై మోడీ మాట్లాడరెందుకు? ●పశ్చిమాసియా ఉద్రిక్తతలపై రాహుల్ గాంధీ ఆందోళన



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి లోక్సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా సయ్యద్ అలీ ఖమేనీ హత్యపై కేంద్రం స్పందించాలని అన్నారు. ఈ విషయంలో మోదీ సర్కార్ మౌనం పాటించడం వల్ల ప్రపంచ వేదికపై భారత్కు ఉన్న గౌరవం తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఎక్స్లో పోస్ట్ చేశారు.'ఈ ఘర్షణపై భారత్ నైతికంగా, స్పష్టంగా వ్యవహరించాలి. అంతర్జాతీయ చట్టాల పరిరక్షణ, మానవ ప్రాణాల రక్షణ కోసం స్పష్టంగా మాట్లాడే ధైర్యం మనకు ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమత్వం, వివాదాలు శాంతియుత పరిష్కారంపై ఆధారపడి ఉంది. ఎప్పటికీ అదే విధంగా కొనసాగాలి. ప్రపంచ వ్యవస్థను నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యకు ప్రధానమంత్రి మద్దతు ఇస్తారా? ప్రధాని మోదీ ఈ విషయంలో మాట్లాడాలి. ఇప్పుడైనా మౌనం వీడాలి. ఈ మౌనం ప్రపంచంలో భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది' అని రాహుల్ గాంధీ అన్నారు.
**పశ్చిమాసియా ఉద్రిక్తతలపై రాహుల్ ఆందోళన :** అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య పెరుగుతున్న ఘర్షణలపై రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సున్నితమైన ప్రాంతాన్ని పెద్ద యుద్ధానికి దారి తీసే పరిస్థితి వైపు నెట్టివేస్తున్నాయని అన్నారు. భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు ఈ అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయని పేర్కొన్నారు. ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలపై చేస్తున్న దాడులను ఖండించాల్సిందే అని చెప్పారు. ఇది మరింత హింసకు దారి తీస్తుందని తెలిపారు. సంభాషణ, సహనం మాత్రమే శాంతికి మార్గమని రాహుల్ గాంధీ అన్నారు.
**ప్రధాని మోదీ మౌనం వీడాలంటూ సోనియా వ్యాఖ్య :** ఖమేనీ లక్ష్యంగా చేసిన హత్యపై నరేంద్ర మోదీ ప్రభుత్వం మౌనం వహిస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కూడా స్పందించారు. మౌనంగా ఉండటం అనేది తటస్థ వైఖరి కాదని, పరాజయమని అన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ చేపట్టిన భారీ దాడిని ప్రధాని మోదీ విస్మరించారని ఆరోపించారు. కేవలం యూఏఈపై ఇరాన్ ప్రతీకార దాడిని ఖండించడానికి మాత్రమే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రభుత్వానికి నిస్సందేహంగా మద్దతు ప్రకటించారని అన్నారు. హత్యకు కేవలం 48 గంటల ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన నుంచి తిరిగి వచ్చారని తెలిపారు.
నాలుగో రోజు కూడా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్ అధికారిక మీడియా భవనం సహ క్షిపణులు, రాడార్ వ్యవస్థలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానికదాడులు చేశాయి. ఇక ఇరాన్లో ఇప్పటి వరకు 787మంది మృతి చెందారు. ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేస్తూనే ఉంది. అమెరికా సైనిక స్థావరాలపై లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ఇదిలా ఉండగా హర్ముజ్ జలసంధిని మూసి వేసినట్లు ప్రటించింది.మరోవైపు లెబనాన్ రాజధాని బీరుట్‌పై కూడా ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఉద్ధృతం చేసింది. తాజాగా భూతలదాడులు చేపట్టింది. హెజ్బొల్లా కమాండ్ సెంటర్‌తో సహా ఆయుధ నిల్వ కేంద్రాన్ని ధ్వంసం చేసింది. ఇజ్రాయెల్ వైమానిక స్థావరం దిశగా డ్రోన్లు ప్రయోగించినట్లు హెజ్బొల్లా తెలిపింది. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా దాడులు కొనసాగుతాయని ప్రకటించింది. దాడులు ఆపకుంటే ప్రతీకారచర్యలు తీవ్రంగా ఉంటాయని హెజ్బొల్లా హెచ్చరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 52మంది మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ తెలిపింది. మరో 154 మంది గాయపడ్డారని వెల్లడించింది.

# యుద్ధంలో మీరు కలసి రా..రా?

● ముస్లిం ఓట్ల కోసం స్టార్మర్ పాకులాడుతున్నారని బ్రిటన్ పై ట్రంప్ ఆరోపణ



వాషింగ్టన్ : ఇరాన్పై అమెరికా జరుపుతున్న దాడుల్లో బ్రిటన్ భాగస్వామి కాకపోవడంపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తమ దేశంలోని ముస్లిం ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. సోమవారం (యూఎస్ కాలమానం ప్రకారం) బ్రిటన్కు చెందిన ఓ ప్రముఖ వార్తాపత్రికకు ఇచ్చిన టెలిఫోనిక్ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."బ్రిటన్ ఇకపై గుర్తించదగిన దేశం కాదు. ప్రధాని స్టార్మర్ ముస్లిం ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పాకులాడుతున్నారు. ఆయన మాకు ఏ మాత్రం సహకరించలేదు. బ్రిటన్ నుంచి మాకు ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని నేను ఎప్పుడూ ఊహించలేదు. మేము బ్రిటన్ను చాలా ప్రేమిస్తాం. కానీ ఇలా జరుగుతుందని అనుకోలేదు." అని - డొనాల్డ్ ట్రంప్ అన్నారు.
బ్రిటన్ ప్రధాని రాజకీయ కారణాలతో ముస్లిం ఓటర్ల కోసం ప్రాకులాడుతున్నారా? అని విలేకరి ప్రశ్నించగా, "అది నిజం కావచ్చు" అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. "లండన్ ఇప్పుడు చాలా మారిపోయింది. అక్కడ ఒక భయంకరమైన మేయర్ (సాదిక్ ఖాన్) ఉన్నాడు. అక్కడ ఇంకొంత మంది వ్యక్తులు ఉన్నారు. లండన్ ఇప్పుడు పూర్తిగా భిన్నమైన ప్రదేశం" అని ట్రంప్ విమర్శలు గుప్పించారు.
**స్టార్మర్ ఏమన్నారంటే? :** వాస్తవానికి ఇంతకు ముందు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హౌస్ ఆఫ్ కామన్స్లో పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధవాతావరణంపై మాట్లాడారు. "ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో యునైటెడ్ కింగ్డమ్ పాల్గొనలేదు. ఇది కావాలనే తీసుకున్న నిర్ణయం. పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలంటే, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడం ఒక్కటే మార్గమని నేను భావిస్తున్నాను. అలాగే ఇరాన్ తన అణ్వస్త్ర ఆకాంక్షలను విరమించుకోవాలి. అలాగే పశ్చిమాసియాలో అస్థిరతకు కారణమయ్యే కార్యకలాపాలన్నింటినీ ఇరాన్ ఆపేయాలని మేము కోరుకుంటున్నాం. ఇది బ్రిటన్ ప్రభుత్వ దీర్ఘకాలిక విధానం" అని కీర్ స్టార్మర్ అన్నారు. అలాగే ట్రంప్ చేసిన విమర్శలపై స్టార్మర్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు."మా నిర్ణయం పట్ల ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కానీ బ్రిటన్ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఏది సరైనదో, దాన్నే నిర్ణయించడం నా బాధ్యత. అందుకే ఇరాన్పై దాడి చేయకూడదనే నిర్ణయానికే నేను కట్టుబడి ఉన్నాను."
**- కీర్ స్టార్మర్, బ్రిటన్ ప్రధాని :** మరోవైపు ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడి చేయడాన్ని కీర్ స్టార్మర్ తప్పుపట్టారు. అది బ్రిటన్ మిత్రదేశాలకు, వాటి ప్రయోజ నాలకు ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు.**బ్రిటీష్ మిలటరీ బేస్ల విషయం ఏమిటి? :** అమెరికా తమ దాడుల కోసం బ్రిటీష్ స్థావరాలను ఉపయోగించుకోవడానికి అనుమతి కోరినట్లు స్టార్మర్ ధ్రువీకరించారు. అయితే తమ మిలటరీ బేస్లు కేవలం 'రక్షణాత్మక ప్రయోజనాల' కోసం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్ క్షిపణులు సామాన్యులను, బ్రిటీష్ పౌరులను చంపకుండా, మా మిత్రదేశాల్లో విధ్వంసం సృష్టించకుండా ఆపే శక్తి, సామర్థ్యాలు అమెరికా వద్ద ఉన్నాయి. అందుకే బ్రిటీష్ స్థావరాల వినియోగాన్ని కేవలం రక్షణాత్మక చర్యలకే పరిమితం చేశాం. ఇరాన్పై అమెరికా చేసే దాడుల్లో యూకే పాల్గొనదు" అని ఆయన తేల్చిచెప్పారు.
**రగులుతోన్న పశ్చిమాసియా :** ఫిబ్రవరి 28న ఇరాన్పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడి చేశాయి. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ/ రోరింగ్ లయన్' పేరుతో ఇరాన్లోని కీలక సైనిక, అణు స్థావరాలపై దాడి చేశాయి. ఈ క్రమంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అతని కార్యాలయంలోనే అంతమొందించాయి. దీనితో టెహ్రాన్ ప్రతీకార చర్యలకు దిగింది. ఇజ్రాయెల్తో పాటు, అమెరికా సైనిక స్థావరాలు కలిగిన బహ్రెయిన్, కువైట్, ఖతార్, యూఏఈ, జోర్డాన్లపై క్షిపణులతో, డ్రోన్లతో దాడులు చేస్తోంది. దీనితో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. ప్రపంచ దేశాలు చర్చల ద్వారా శాంతియుత పరిష్కారం చేసుకోవాలని చెబుతున్నప్పటికీ, యుద్ధం మాత్రం భయంకరంగా కొనసాగుతూనే ఉంది.

# పాక్షికంగా తెరుచుకున్న గగనతలం

● యుఏఈ నుంచి భారత్‌కు చేరుకున్న తొలి విమానం ●యూఏఈ నుంచి భారత్‌కు చేరుకున్న ఎయిరిండియా ఫ్లైట్

● 149 మంది ప్రయాణికులకు ఘనస్వాగతం పలికిన ఎయిరిండియా ● ఎయిర్‌పోర్టుల నుంచి పరిమిత విమాన సర్వీసులు ఆరంభం



న్యూఢిల్లీ : ఎట్టకేలకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గగనతలం పాక్షికంగా తెరుచుకుంది. దీంతో అక్కడి నుంచి భారత్‌కు విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం 149 మంది ప్రయాణికులు, 8 మంది సిబ్బందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం దుబాయ్ నుంచి న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది.పశ్చిమాసియాలో సైనిక ఘర్షణ జరుగుతున్న వేళ గత 24 గంటల్లో భారత్‌లోకి ప్రవేశించిన తొలి అంతర్జాతీయ విమాన సర్వీసు ఇదే. ఇక యూఏఈలో ఇరుక్కుపోయిన భారతీయులను తీసుకొచ్చేందుకు ఫుజైరా నుంచి దిల్లీ, ముంబయి, కొచ్చిలకు నాలుగు ప్రత్యేక విమానాలను నడుపుతామని స్పైస్ జెట్ ప్రకటించింది. యూఏఈ నుంచి భారత్‌కు పాక్షికంగా విమాన సర్వీసులు ప్రారంభమైన విషయాన్ని తెలుపుతూ భారత విదేశాంగ శాఖకు చెందిన ప్రవాస భారతీయుల తరలింపు విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది.
**దుబాయ్ ఎయిర్‌పోర్టుల నుంచి పరిమిత విమాన సర్వీసులు : కేంద్రం**
భారత్ - యూఏఈ మధ్య నడిచే రెగ్యులర్ విమాన సర్వీసుల్లో చాలావరకు ఇప్పటికీ సస్పెన్షన్ దశలోనే ఉన్నాయని భారత విదేశాంగ శాఖకు చెందిన ప్రవాస భారతీయుల తరలింపు విభాగం పేర్కొంది. మార్చి 2వ తేదీ సాయంత్రం నుంచి యూఏఈ, భారత్ మధ్య పరిమిత సంఖ్యలో విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయని వెల్లడించింది. యూఏఈలోని దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, దుబాయ్ వరల్డ్ సెంట్రల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుల నుంచి భారత్‌కు విమాన సర్వీసులు నడుస్తున్నాయని తెలిపింది.
దుబాయ్‌లోని ఈ రెండు ఎయిర్‌పోర్టులను పూర్తిగా మూసివేయలేదని, కానీ వాటిలోకి ప్రవేశించే ప్రయాణికులను కఠినంగా స్క్రీనింగ్ చేస్తున్నారని విదేశాంగ శాఖ చెప్పింది. ఇక భద్రతాపరమైన ముప్పు కారణంగా యూఏఈలోని మిగతా ఎయిర్‌పోర్టులను మూసివేసి ఉంచారని తెలిపింది. ఇక ఇవే వివరాలతో దుబాయ్‌లోని రెండు ఎయిర్‌పోర్టులు కూడా అధికారిక ప్రకటనలు విడుదల చేశాయి.
**● ఆ విమానానికి ఎయిర్ ఇండియా ఘన స్వాగతం**
దుబాయ్ నుంచి 149 మంది ప్రయాణికులతో వచ్చిన తమ విమానాన్ని దిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా ఘన స్వాగతం పలికింది. ఈవివరాలతో ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేసింది. ఫ్లైట్ నంబర్ ఏఐ916డీలో దుబాయ్ నుంచి వచ్చిన అతిథులు, క్రూ సిబ్బందికి స్వాగతం పలికినందుకు సంతోషంగా ఉందని తెలిపింది. మంగళవారం రోజు విదేశం నుంచి భారత్‌కు చేరుకున్న తొలి విమాన సర్వీసు ఇదేనని చెప్పింది. భారతీయుల ఈ ప్రయాణాన్ని సాధ్యం చేసినందుకు భారత ప్రభుత్వానికి, పౌర విమానయాన డైరెక్టర్ జనరల్(డీజీసీఏ)కు, దుబాయ్‌లోని స్థానిక అధికార వర్గాలకు ఎయిర్ ఇండియా ధన్యవాదాలు తెలిపింది.
**యూఏఈ టు భారత్ నాలుగు ప్రత్యేక విమాన సర్వీసులు : స్పైస్ జెట్** స్పైస్ జెట్ కూడా యూఏఈకి విమాన సర్వీసులను ప్రారంభించనుంది. మార్చి 4 నుంచి కొన్నిరోజుల పాటు యూఏఈలోని ఫుజైరా నుంచి భారత్‌కు నాలుగు ప్రత్యేక విమాన సర్వీసులను నడుపుతామని వెల్లడించింది. ఫుజైరా నుంచి దిల్లీ, ముంబయి, కొచ్చి (కేరళ) మధ్య ఈ విమాన సర్వీసులు నడుస్తాయని తెలిపింది. వీటిలో రెండు విమానాలు ఫుజైరా - ముంబయి రూట్‌లోనే నడుస్తాయని చెప్పింది. ప్రయాణికుల అవసరాలు, పౌర విమానయాన సంస్థ అనుమతుల ప్రకారం విమాన సర్వీసుల సంఖ్యను పెంచే ప్రయత్నం చేస్తామని తెలుపుతూ స్పైస్ జెట్ ఒక ట్వీట్ చేసింది.
నేను ఇంటికి చేరుకున్నా- వాళ్లందరికీ థ్యాంక్స్ : పీవీ సింధు యూఏఈ గగనతలం మూసివేత కారణంగా కొన్ని రోజులు దుబాయ్‌లో ఇరుక్కుపోయిన భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు స్వదేశానికి చేరుకున్నారు. తాను సురక్షితంగా బెంగళూరుకు చేరుకున్నాను అంటూ ఆమె ట్వీట్ చేశారు. దుబాయ్‌లో కొన్ని రోజుల పాటు అనిశ్చితిలో, ఆందోళనతో గడపాల్సి వచ్చిందన్నారు. ఎట్టకేలకు ఇంటికి చేరుకున్నందుకు సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. విమానాశ్రయాల గ్రౌండ్ టీమ్స్, దుబాయ్ అధికార వర్గాలు, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఇమిగ్రేషన్ విభాగాలు, కష్టకాలంలో తన బాగోగులను చూసిన వ్యక్తులందరికీ పీవీ సింధు థ్యాంక్స్ చెప్పారు. ప్రస్తుతానికి రెస్ట్ తీసుకోవడం, తదుపరి పోటీలకు సిద్ధం కావడం, భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసుకోవడంపై ఫోకస్ చేస్తానన్నారు. వాస్తవానికి దుబాయ్ మీదుగా ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌కు పీవీ సింధు బయలుదేరారు. బర్మింగ్‌హామ్‌లో జరిగే ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్స్‌లో పాల్గొనాలని ఆమె భావించారు. కానీ దుబాయ్‌లో అకస్మాత్తుగా ఇరుక్కుపోవడంతో ఆ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయారు.

# యుద్ధ ప్రచారానికి నా పాటలు వాడేస్తారా?

### ట్రంప్ పై పాప్ స్టార్ కేశా నిప్పులు



వాషింగ్టన్: ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా మధ్య యుద్ధ జ్వాలలు ఎగిసిపడుతున్న వేళ, అమెరికాలోని ప్రముఖ గాయనీమణులు ట్రంప్ ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. యుద్ధాన్ని గ్లామరైజ్ చేస్తూ, హింసను ప్రేరేపించే వీడియోలకు తమ పాటను వాడుకోవడంపై పాప్ స్టార్ కేశా తో పాటు పలువురు దిగ్గజ కళాకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్వేతసౌధం అనుసరిస్తున్న తీరు అమానవీయంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా యుద్ధం ప్రకటించారు. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు గరిష్ట స్థాయికి చేరిన తరుణంలో, అమెరికా శ్వేతసౌధం తన అధికారిక టిక్‌టాక్ ఖాతాలో ఒక యుద్ధ విమానం క్షిపణిని పేల్చుతున్న వీడియోను పోస్ట్ చేసింది. ఈ వీడియోకు కేశా పాడిన హిట్ సాంగ్ "టిక్‌టాక్" ను బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌గా వాడటం సంచలనంగా మారింది. సుమారు 1.45 కోట్ల వీక్షణలు పొందిన ఈ వీడి యోపై కేశా సోమవారం నిప్పులు చెరిగారు. "నా పాటను హింసను ప్రోత్సహించడానికి, యుద్ధాన్ని బెదిరించడానికి వాడటం అసహ్యకరమైనది. యుద్ధాన్ని ఇంత తేలికగా తీసుకోవడం అమానవీయం" అంటూ ఆమె తీవ్రంగా ఖండించారు.
**ఎప్‌స్టీన్ ఫైల్స్ పై కూడా..**కేశా తన ఆగ్రహాన్ని కేవలం సంగీతానికే పరిమితం చేయకుండా, డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిగత రికార్డులపై కూడా విమర్శలు గుప్పించారు. వివాదాస్పద ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు అనేకసార్లు ప్రస్తావనకు వచ్చిందనే వాస్తవం నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి యుద్ధ వీడియోలను వాడుతున్నారని ఆమె ఆరోపించారు. "ప్రేమ ఎప్పుడూ ద్వేషాన్ని అధిగమిస్తుంది, మానవ జీవితం పట్ల ఈ నిర్లక్ష్యం నేను విశ్వసించే విలువలకే విరుద్ధం" అని ఆమె స్పష్టం చేశారు.
**వైట్ హౌస్ కౌంటర్:**కేశా విమర్శలపై శ్వేతసౌధ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చియాంగ్ అత్యంత వ్యంగ్యంగా స్పందించారు. గాయకులందరూ ఈ వివాదాల్లోకి దిగడం వల్ల తమ వీడియోలకు మరింత పబ్లిసిటీ వస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. "ప్రజలు అసలు వీరు దేని గురించి ఫిర్యాదు చేస్తున్నారో చూడాలనుకుంటున్నారు, తద్వారా మా వీడియోలకు వ్యూస్ పెరుగుతున్నాయి.. మీ దృష్టికి ధన్యవాదాలు" అంటూ ఆయన ఎక్స్ (ఠ) లో పోస్ట్ చేయడం చర్చనీయాంశమైంది.




# యూట్యూబ్‌లో మోదీ హవా

### 3 కోట్లు దాటిన సబ్‌స్క్రైబర్లు




న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ కి దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ చాలామంది అభిమానులు ఉన్నారు. బయటే కాకుండా సామాజిక మాధ్యమాల్లో కూడా ఆయన హవా కొనసాగుతోంది. తాజాగా ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం యూట్యూబ్ లో మోదీ ఛానల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 30 మిలియన్లు (3 కోట్లు) దాటింది. దీంతో ఈ వేదికపై ప్రపంచంలోనే అత్యధిక సబ్‌స్క్రైబర్లు ఉన్న రాజకీయ నేతగా మోదీ రికార్డు సృష్టించారు. రెండో స్థానంలో బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో ఉన్నారు. 2007లో ప్రధాని మోదీ యూట్యూబ్ ఛానల్ ప్రారంభించారు. ఇప్పటివరకు ఆయన 33వేలకు పైగా వీడియోలను షేర్ చేశారు. కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే ప్రధాని మోదీకి ఉన్న సబ్‌స్క్రైబర్‌ల సంఖ్య ఏడు రెట్లు ఎక్కువ. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ (×అర్ఘుస్త్రఝుఎ)లోనూ మోదీ ఫాలోవర్ల సంఖ్య 10 కోట్లు దాటిన విషయం తెలిసిందే.

# ఏఐ సృష్టించిన నకిలీ తీర్పులు

### ట్రయల్ కోర్టులపై సుప్రీంకోర్టు ఆగ్రహం
### ఇది కేవలం పొరపాటు కాదు మిస్‌కాండక్ట్ అని సుప్రీం వ్యాఖ్య
### ఏపీ లోని ఆస్తి తగాదా కేసులో వెలుగు చూసిన ఘటన
### అటార్నీ జనరల్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు నోటీసులు జారీ
### తదుపరి విచారణ మార్చి 10కి వాయిదా



ఉనికిలో లేని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సృష్టించిన నకిలీ తీర్పులను ప్రామాణికంగా తీసుకుని ఒక సివిల్ కేసులో ట్రయల్ కోర్టు వ్యవహరించిన తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కేవలం నిర్ణయం తీసుకోవడంలో జరిగిన పొరపాటు కాదని, న్యాయమూర్తుల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇలాంటి చర్యలు న్యాయవ్యవస్థ విశ్వసనీయతకే భంగం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పరిధిలోని ఓ ఆస్తి తగాదా కేసులో ఈ విషయం వెలుగుచూసింది. అడ్వకేట్ కమిషనర్ నివేదికపై ప్రతివాదుల అభ్యంతరాలను తోసిపుచ్చుతూ ట్రయల్ కోర్టు కొన్ని సుప్రీంకోర్టు తీర్పులను ఉదహరించింది. అయితే, ఆ తీర్పులు అసలు లేనే లేవని, అవి ఏఐ సృష్టించిన నకిలీవని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తెచ్చారు. ఏపీ హైకోర్టు కూడా అవి నకిలీ తీర్పులేనని గుర్తించి హెచ్చరించినప్పటికీ, కేసు మెరిట్స్ ఆధారంగా పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిని సవాలు చేస్తూ పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.
ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం.. ఏఐ సృష్టించిన నకిలీ తీర్పుల ఆధారంగా న్యాయస్థానాలు నడుచుకోవడం సంస్థాగతంగా ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. దీనికి చట్టపరమైన పర్యవసానాలు ఉంటాయని హెచ్చరించింది. ఈ వ్యవహారంపై అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు నోటీసులు జారీ చేసింది. కోర్టుకు సహాయం చేసేందుకు సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్‌ను అమికస్ క్యూరీగా నియమించింది. తదుపరి విచారణను మార్చి 10కి వాయిదా వేస్తూ, అప్పటివరకు అడ్వకేట్ కమిషనర్ నివేదిక ఆధారంగా ముందుకెళ్లవద్దని ట్రయల్ కోర్టును ఆదేశించింది.

# యుద్ధం వేళ.. ఇరాన్‌లో భూకంపం



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్-అమెరికాతో యుద్ధం కొనసాగుతోన్న వేళ.. ఇరాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 4.3గా నమోదైంది. దక్షిణ ఇరాన్‌లోని గెరాష్ ప్రాంతంలో ఈ ప్రకంపనలు వచ్చాయి. ఆస్తి, ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.ఫిబ్రవరి 28న ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా చేపట్టిన సైనిక ఆపరేషన్ కొనసాగుతోంది. పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. తమ వద్ద లెక్కలేనన్ని ఆయుధాలున్నాయని, 24 గంటల్లో ఇరాన్ (×ఝుఅ)పై భీకరదాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీచేశారు.

# దాడుల్లో దెబ్బతిన్న ఇరాన్ అణుశుద్ధి కర్మాగారం

### ప్రధాన అణు శుద్ధి వ్యవస్థలు మాత్రం సురక్షితం
### ధ్రువీకరించిన ఐఏఈఏ

న్యూఢిల్లీ : ఇరాన్ అణు కార్యక్రమంపై మరోసారి ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ తాజా ఉపగ్రహ చిత్రాల ఆధారంగా కీలక ప్రకటన చేసింది. ఇరాన్‌లోని నతాంజ్ అణు శుద్ధి కేంద్రం వద్ద ఇటీవల కొంత నష్టం జరిగినట్లు ధ్రువీకరించింది. అయితే రేడియేషన్ లీక్ లేదా ప్రజలకు ప్రమాదం కలిగే పరిస్థితి లేదని స్పష్టం చేసింది.
**రేడియోలాజికల్ ప్రభావం ఉండే అవకాశం లేదు :** అమెరికా--ఇ జ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన వైమానిక దాడుల నేపథ్యంలో ఈ నష్టం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. నతాంజ్‌లోని భూగర్భ యురేనియం శుద్ధి కేంద్రానికి వెళ్లే ప్రవేశ భవనాలకే ప్రధానంగా దెబ్బ తగిలిందని ఐఏఈఏ తెలిపింది. అసలు అణు శుద్ధి సదుపాయాలకు అదనపు నష్టం జరగలేదని పేర్కొంది. "తాజా శాటిలైట్ చిత్రాల ప్రకారం నతాంజ్ భూగర్భ ఫ్యూయల్ ఎన్‌రిచ్‌మెంట్ ప్లాంట్ ప్రవేశ ద్వారాలకు మాత్రమే నష్టం ఉంది. రేడియోలాజికల్ ప్రభావం ఉండే అవకాశం లేదు" అని ఐఏఈఏ ఎక్స్ వేదికగా ప్రకటించింది.
**గత ఏడాది అక్కడే!** ఇదే కేంద్రం గత ఏడాది జూన్‌లో జరిగిన 12 రోజుల ఘర్షణల్లో తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. అప్పట్లో అమెరికా బలగాలు యురేనియం శుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని బాంబుదాడులు జరిపాయి. ఆ తర్వాత అక్కడికి ఐఏఈఏ పరిశీలకుల ప్రవేశం కూడా నిలిచిపోయింది. ఇక ఈ పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమని నెతన్యాహు స్పందిస్తూ, ఇరాన్ మళ్లీ అణు కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని ఆరోపించారు.
**తక్షణ చర్యలు అందుకే! :** ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, "ఇరాన్ కొత్త భూగర్భ బంకర్లను నిర్మిస్తోంది. వాటి ద్వారా క్షిపణి, అణు కార్యక్రమాలు దాదాపు దాడులకు అందకుండా మారే ప్రమాదం ఉంది. అందుకే తక్షణ చర్యలు తీసుకోవాల్సి వచ్చింది" అని అన్నారు. ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో అవకాశం ఉండేది కాదంటూ ఇరాన్‌పై దాడులను సమర్థించారు.
**ప్రపంచ భద్రతకు ప్రమాదకరం?** మరోవైపు, ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రఫేల్ గ్రోసీ కూడా తాజా పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇరాన్‌లో ఐఏఈఏ పరిశీలకులు ఎవరూ లేరని, టెహ్రాన్‌తో చర్చలు చాలా పరిమితంగా సాగుతున్నాయని వెల్లడించారు. అణు కేంద్రాలపై పారదర్శకత లేకపోవడం ప్రపంచ భద్రతకు ప్రమాదకరమని హెచ్చరించారు.






# కల్వకుంట్ల కవితతో బీఆర్ఎస్‌కు ఇబ్బందులు

● బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేలా కవిత అడుగులు ● తెలంగాణ వాదమే లక్ష్యంగా ముందుకు
● ఢిల్లీ లిక్కర్ కేసును రౌత్ ఎవెన్యూ కోర్ట్ సిబిఐని తప్పు పట్టడంతో క్లీన్ చీట్ ● రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయం
● టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారడంతో తెలంగాణ వాదానికి ప్రయారిటీ ● ఉద్యమకారులకు అండగా ఉంటానని స్పష్టం
● బీసీ వాదానికి సైతం మద్దతు ఇవ్వడంతో నమ్మకం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాజకీయాల్లో కవిత కొత్త గేమ్‌ప్లాన్ ఆ సానుభూతి తాను కొత్తగా పెట్టబోయే పార్టీకే దక్కాలని కవిత వ్యూహరచన చేస్తున్నారంట. లిక్కర్ కేసులో క్లీన్ చిట్ వచ్చిన ప్రభావం ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు దక్కకుండా ఉండేలా కవిత ఇప్పటి నుంచి అడుగులు వేస్తున్నారట. కవిత రాజకీయం అంతా ఇపుడు బీఆర్ఎస్‌పైనే ఫోకస్ అవుతున్నట్లు కనిపిస్తోంది. జనంలో బీఆర్ఎస్ ని ఎంత పలుచన చేస్తే అంతే స్థాయిలో తన కొత్త పార్టీకి బలం చేకూరుతుంది అన్నది ఆమె వ్యూహంగా ఉందుంటున్నారు. అందుకే ఆమె లిక్కర్ స్కాం తీర్పుని అనుకూలంగా మార్చుకుంటూ అదే సమయంలో బీఆర్ఎస్ మీద విమర్శలు ఎక్కు పెడుతున్నారట. దానికి తగ్గట్లే బీఆర్ఎస్‌కి కవిత దూరం అవ్వడంతో.. ఆప్ అధినేత కేజ్రీవాల్ మాదిరిగా తమ పార్టీని బీజేపీ సీబీఐ కేసుల పేరుతో టార్గెట్ చేసిందని చెప్పకునే అవకాశం లేకుండా పోయింది. కవిత రాజకీయంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో దక్కిన ఊరటను రాజకీయంగా అనుకూలంగా మలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. కవితపై సీబీఐ కోర్టు కేసు కొట్టేసినప్పుడు, ఆమె అరెస్ట్ కారణంగానే బీఆర్ఎస్ రాజకీయంగా నష్టపోయిందని ఆ పార్టీ కీలక నేతలు వ్యాఖ్యానించారు. దాంతో కేసు నడుస్తున్న సమయంలో, తర్వాత బీఆర్ఎస్ నేతలు చేసిన కామెంట్స్‌ను అస్త్రంగా చేసుకుని...రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేలా కవిత అడుగులు వేస్తున్నారట.

**కవిత రాజకీయ భవిష్యత్‌పై చర్చ**

గులాబీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ యాక్టివిటీస్‌లో చురుగ్గా ఉన్న కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత. ఉద్యమ సమయంలోనే సొంతగా తెలంగాణ జాగృతి సంస్థను స్థాపించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వ్యాప్తికి కృషి చేస్తూ వస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి కవిత నిజామాబాద్ ఎంపీగా గెలిచారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ లోక్ సభ నుంచి పోటీ చేసిన కవిత ఓటమి పాలు అయ్యారు. అయితే ఆమెకు 2020లో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు కేసీఆర్. కవిత మంత్రి కావాలని అనుకున్నారు అని చెబుతారు. కానీ అది జరగలేదు

**పార్టీ పెద్దలు దూరం పెడుతున్నారా?**

కేవలం ఎమ్మెల్సీగానే కొనసాగుతున్న కల్వకుంట్ల కవితకు తన తండ్రి పార్టీలో కూడా సముచిత పదవి దక్కలేదు. అధికారం కోల్పోకముందే ఆమెసోదరుడు కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పార్టీలో చక్రం తిప్ప మొదలుపెట్టారు. అలాగే హరీష్ రావు సహా ఇతర నేతలకు ప్రాముఖ్యత దక్కడంతో కవిత పార్టీతో కొంత గ్యాప్ పాటస్తూ వచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీ లిక్కర్ స్కాం లో ఆమె ఇరుక్కుని, అరెస్టు కావడం జరిగిపోయాయి. ఈ కేసు తరువాత కవితను పార్టీ పెద్దలు ఇంకా దూరం పెట్టారని ఆమె వర్గీయులు విమర్శిస్తుంటారు. అందుకే ఆమె బెయిల్‌పై విడుదలయ్యాక కూడా బీఆర్ఎస్ కార్యక్రమాల్లో కనిపించలేదంట.

**జైలు జీవితం తర్వాత కవితకు కొత్త ఉత్సాహం**

లిక్కర్ స్కాం కేసులో కేసీఆర్ తనయురాలికి ఎట్టకేలకు పూర్తి ఊరట దక్కింది. దాంతో ఆమె ఇపుడు కొత్త ఉత్సాహంతో కనిపిస్తున్నారు. తొందరలో పార్టీని పెట్టాలని అనుకుంటున్న ఆమెకు తాజా తీర్పు నెత్తిన పాలు పోసినట్లు అయిందనేది పొలిటికల్ సర్కిల్స్‌లో నడుస్తున్న టాక్. నిజానికి కవిత మీద విమర్శలు ఎక్కువగా చేసింది బీఆర్ఎస్ నేతలే అని అంటున్నారు. ముఖ్యంగా లిక్కర్ క్వీన్ గా విమర్శించడం కల్వకుంట్ల వారి ఆడబిడ్డకు తీవ్ర ఆవేదన కలిగించాయం. నిజానికి లిక్కర్ స్కాం విషయంలో కవిత దాదాపు అయిదు నెలలు జైలు జీవితం అనుభవించారు. అయితే పార్టీ తరపున తనకు తగినంత మద్దతు దక్కలేదని ఆమె చాలా సార్లు ఆవేదన చెందారని గుర్తు చేస్తున్నారు జాగృతి నేతలు.

**కేటీఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహం**

అయితే లిక్కర్ స్కాం లో కలిగిన ఊరటను బీఆర్ఎస్ వాడుకోకుండా కవితపై అభియోగాలు మోపుతోంది. కవిత అరెస్ట్ రాజకీయంగా తమకు నష్టం చేసిందని స్వయంగా కేటీఆరే వ్యాఖ్యానించారు. తన వల్లనే వరుస ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైంది ఆ పార్టీ నేతలు చెప్పడంపై కవిత మండిపడుతున్నారు. స్వయంకృతాపరాధంతోనే ఆ పార్టీ ఓటమలు మూటగట్టుకుంటోందని ఆమె విమర్శలు గుప్పిస్తున్నారు. ఏదేమైనా లిక్కర్ కేసులో నిర్దోషిగా బయటపడ్డ కవిత.. అనవసరంగా తనను జైలు పాలు చేయడం, తండ్రి పార్టీలో తనను ఏకాకిని చేయడం సెంటిమెంటుగా ఉపయోగపడుతుందని భావస్తున్నారంట.

**బీఆర్ఎస్ సైలెంట్ కావాలన్నదే కవిత స్కెచ్?**

బీఆర్ఎస్ విషయంలో కవిత ఎక్కడా తగ్గడం లేదు. రానున్న కాలంలో జనంలోకి మరింతగా ఇదే పాయింట్ తో కవిత దూసుకెళ్లాలని చూస్తున్నారంట. లిక్కర్ క్వీన్ అని విమర్శించిన వారి నోళ్ళు మూతపడేలా ఆమె తన వాయిస్ పెంచేలా మాట్లాడుతున్నారట. లిక్కర్ స్కాం తీర్పుతో బీఆర్ఎస్ సైలెంట్ అవాలన్నదే ఆమె స్కెచ్‌గా కనిపిస్తోంది. అంతే కాదు తన రాజకీయ భవితకు ఇదే పునాది కావాలని ఆకాంక్షిస్తున్నారట. అయితే కాంగ్రెస్, బీజేపీలకు ధీటుగా కవిత కొత్త పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకుని వెళ్తారు అన్నది ఆసక్తికరంగా తయారైంది. కవిత స్వయంగా సత్తా చాటుకోవడనికి అవలంభిస్తున్న స్రాటజీలతో.. ఆమె ఫ్యూచర్‌తో పాటు బీఆర్ఎస్ ఫేట్ కూడా ఆధారపడి ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

**బీసీ వాదానికి మద్దతు**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు పెంచాలని జరుగుతున్న పోరాటంలో స్థానసైతం బీసీలకు మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించింది. రాజకీయ పార్టీ ఏర్పాటు లో భాగంగా బీసీ రిజర్వేషన్లు పెంచాలని పలుమార్లు ప్రకటించడంతో పాటు దీక్షల్లో సైతం పాల్గొన్నారు. దీంతో కవిత రాజకీయ పార్టీలో బీసీలకు అవకాశాలు ఇస్తారన్న చర్చ జరుగుతోంది. బీసీలకు ఎక్కువ మందికి అవకాశాలు కల్పిస్తే తన రాజకీయ పార్టీ మరింత పటిష్టమవుతుందన్న నమ్మకంతో బీసీ వాదానికి పూర్తి మద్దతు తోపాటు ఎక్కువమందికి పోటీ చేసేందుకు అవకాశాలు కల్పిస్తారని జాగృతి సేనలు బల్లగుద్ది చెప్పడం విశేషం. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సింహం గుర్తుపై పలువురిని పోటీ చేయించగా ఆశించిన ఫలితం లభించినట్లు తెలుస్తోంది. మున్సిపల్ చైర్మన్ పదవి కైవసం చేసుకున్నప్పటికీ పలు మున్సిపాలిటీలలో కవిత పోటీ చేయించిన అభ్యర్థులు గెలుపొందడం సరికొత్త రాజకీయానికి తెరలేపే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే గనక జరిగితే తెలంగాణ రాష్ట్రం కోసం ఆవిర్భవించిన బిఆర్ఎస్ మరింత డీలపడే అవకాశాలు సైతం కనిపిస్తున్నాయి. ఏమి జరుగుతుందో తెలియాలంటే మరికొన్ని నెలలు ఆగాల్సిందే.

హైకోర్టుకు మరోసారి

# బాంబు బెదిరింపు

రంగంలోకి దిగిన బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ-మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ-మెయిల్ పంపినట్లు సమాచారం. ఈ-మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.

# భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

● హెచ్‌ఏఎల్ హైదరాబాద్‌లో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు
● భద్రతా అవగాహన ర్యాలీ ప్రారంభం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సాధారణంగా ప్రతియేటా పరిశరమల్లో మార్చి 4న మొదలై మార్చి 10 వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జరుపుకుంటారు. పారిశ్రామిక రంగంలో భద్రతా సంస్కృతిని బలోపేతం చేయడమే లక్ష్యంగా, హైదరాబాద్‌లోని హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) ఏవియానిక్స్ డివిజన్‌లో 'జాతీయ భద్రతా వారోత్సవాలు' ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఫ్యాక్టరీల విభాగం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా ఉద్యోగులు, కార్మికులలో అవగాహన కల్పించేందుకు భారీ భద్రతా ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏవియానిక్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దేవళ్ల రామమోహన రావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం" అని నొక్కి చెప్పారు. "2026 జాతీయ భద్రతా వారోత్సవాల ఇతివృత్తం 'భద్రతను పెంపొందించడానికి ప్రజలను నిమగ్నం చేయండి, అవగాహన కల్పించండి శక్తివంతం చేయండి' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పని చేయాలి," అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఏఎల్ ఉన్నతాధికారులు ప్రాజెక్ట్స్ చీఫ్ ఏవి మురళీ కృష్ణ, కమిటీ అఫ్ మానేజ్మెంట్ సభ్యులు, భద్రతా కమిటీ ప్రతినిధులు, సాంకేతిక సేవల విభాగం అధికారులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేవలం ప్రారంభోత్సవంతోనే కాకుండా, భద్రతపై అవగాహనను మరింత విస్తృతం చేసేందుకు మార్చి 10 వరకు హెచ్‌ఏఎల్ యాజమాన్యం వివిధ రకాల కార్యక్రమాలను రూపొందించింది. ఇందులో భాగంగా ఉద్యోగులకు భద్రతపై శిక్షణ తరగతులు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు.

# రాయితీతో వ్యవసాయ డ్రోన్‌లు

● రూ.4 లక్షల సబ్సిడీ అందజేస్తాం
● రైతులకు శుభవార్త ప్రకటించిన మంత్రి తుమ్మల
● రాష్ట్రంలో యాంత్రీకరణను వేగవంతానికి చర్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో వ్యవసాయాన్ని మరింత ఆధునికీకరించేలా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇప్పటికే సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, రైతులకు కావాల్సిన పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఇక ప్రస్తుతం వ్యవసాయ రంగంలో టెక్నాలజీ శరవేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా వ్యవసాయ రంగంలో డ్రోన్లు రంగ ప్రవేశం చేశాయి. పురుగు మందులు, సూక్ష్మ పోషకాలను పంటకు అందించేందుకు డ్రోన్లను విరివిగా ఉపయోగిస్తున్నారు.

ఈ నేపథ్యంలోనే రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు ఆధునిక టెక్నాలజీ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు.. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ డ్రోన్లను సబ్సిడీపై అందించాలని సర్కార్ నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తాజాగా తెలిపారు.

రాష్ట్రంలో యాంత్రీకరణను వేగవంతం చేయడం కోసం ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గానూ.. సబ్ మిషన్ అగ్రికల్చర్ మెకనైజేషన్(ఎస్ఎంఏఎం) పథకం కింద రైతులకు పలు వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై అందించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు ఈ డ్రోన్లను సబ్సిడీ కింద అందించనున్నట్లు పేర్కొన్నారు.

తొలి దశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు 10 చొప్పున డ్రోన్లను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఒక్కో డ్రోన్‌పై 40 శాతం సబ్సిడీతో.. గరిష్టంగా రూ.4 లక్షల వరకు సబ్సిడీ ఉంటుందని తెలిపారు.




# బీసీ రాజ్యాధికారమే లక్ష్యం

● గ్రామ గ్రామాన బీసీ భావజాలాన్ని విస్తరిస్తాం ● తెలంగాణ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకుంటాం ● నిజాం నిరంకుశ పోరాటంలో బీసీలు ● తొలి విడత తెలంగాణ ఉద్యమంలో పోలీసుల తూటాలకు బీసీలు బలి ● మలి విడత ఉద్యమంలో సైతం అత్యధిక శాతం బీసీలు ఆత్మ బలిదానాలు ● గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమం చేపడతాం ● గ్రామ స్థాయిలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకే పర్యటనలు ● భవిష్యత్తులో ప్రణాళికలు సిద్ధం చేసేందుకు కమిటీలు ● "మాస్" అధ్యక్షుడు కటకం నర్సింగరావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తామని మన ఆలోచన సాధన సమితి "మాస్" అధ్యక్షుడు కటకం నర్సింగరావు అన్నారు. గ్రామస్థాయిలో బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలన్న సదుద్దేశంతో గ్రామాల్లో పర్యటిస్తూ చైతన్యవంతులైన బీసీలను కార్యవర్గంలోకి తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని బీసీ ఉద్యమానికి ఆదర్శంగా తీసుకుంటామన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమ ఫలితాలు ఎంచుకొని రాజ్యాంగానికి లోబడి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. గ్రామ గ్రామాన బీసీలను చైతన్య పరచాలన్న పరచాలన్న సదుద్దేశంతో పర్యటిస్తున్నట్లు తెలిపారు. చిన్నకోడూర్ మండల కేంద్రంలోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్లో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు "గ్రామ గ్రామాన బీసీ భావజాలాన్ని మన ఆలోచన సాధన సమితిని విస్తృత పరచడానికి మండల కమిటీలు వేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో బహుజనులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు. 1969 తొలి విడత తెలంగాణ ఉద్యమం లో ఎంతోమంది బీసీలు పోలీసుల లాఠీల తూటాలకు బలయ్యారని గుర్తు చేశారు.

మలి విడత తెలంగాణ ఉద్యమంలో సైతం 1200 పైగా తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసుకుంటే ఎక్కువ శాతం బీసీలే ఆత్మహత్యలు చేసుకోవడం ఆవేదన కలిగిస్తుంది అన్నారు.

స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం ఎంతోమంది తమ విలువైన జీవితాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. నిరంతరం బిసి ఉద్యమం కొనసాగిస్తే భవిష్యత్తులో ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిగివచ్చి బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మంగిలి పల్లి శంకర్,, ఆర్గనైజింగ్ డైరెక్టర్ నర్సింగ్ ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె ప్రభు గంగపుత్ర,శ్రీకాంత్ కమిటీ వేయడం జరిగింది. సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని చిన్నకోడూరు మండలం యొక్క అడ్-హాక్ కమిటీ ని ఎన్నుకున్నారు.ఈ క్రింది వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మండల కన్వీనర్ గా బత్తిని గణేష్ గౌడ్, కో-కన్వీనర్ గా తాడూరు ముత్తేష్ రజక, కో కన్వీనర్ కుండే తిరుపతి కురుమ, సభ్యులుగా చెరుకు నారాయణ ముదిరాజ్, మిట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ వడ్డెర, సాయిరాం నాయీ, గౌటె లక్ష్మణ్ గంగపుత్ర లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం తో తమకు ఇచ్చిన నటువంటి బాధ్యతలను నిర్వర్తిస్తామని తెలుపడం జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు పంపరి కనకయ్య, పల్లె నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు గ్రామ గ్రామాన బీసీ భావజాలాన్ని మన ఆలోచన సాధన సమితిని విస్తృత పరచడానికి మండల మరియు మున్సిపాలిటీ స్థాయి కమిటీలు వేయాలని నిర్ణయించడం జరిగింది.మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు,అధికార ప్రతినిధి మంగిలి పల్లి శంకర్, ఆర్గనైజింగ్ డైరెక్టర్ నర్సింగ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె ప్రభు గంగపుత్ర ,శ్రీకాంత్, కమిటీ వేయడం జరిగింది. సిద్దిపేట లో భాగంగా నేడు సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట మున్సిపాలిటీ యొక్క అడ్-హాక్ కమిటీ ని నియమించారు. అడుహక్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కన్వీనర్: మల్యాల శ్రీనివాస్ గంగపుత్ర, కో-కన్వీనర్: అల్లెపు సందీప్ వడ్డెర, సభ్యులుగా పంపరి కన కయ్య గంగపుత్ర, అక్కు కృష్ణ మేర, దేశెట్టి భిక్షపతి లింగబలిజ, కాముని రాజు గంగ పుత్ర,బండమీది రాములు బోయ, కట్కూరి శ్రీకాంత్ గంగపుత్ర,అనుకూల స్వామి నాయీ బ్రాహ్మణ లను ఎన్నుకోవడం జరిగింది. తమపై నమ్మకంతో ఇచ్చిన టువంటి ఈ బాధ్యతను స్వీకరించి నమ్మకంగా పనిచేస్తామని నియమితులైన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది లగిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు.

# మానస హిల్స్‌లో కొండలు పిండి.. పిండి

● మంత్రి పొంగులేటి సంస్థ 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్'పై చర్యలు తీసుకోవాలి ● ఎలాంటి ఓపెన్ బిడ్డింగ్ లేకుండా 17 ఎకరాల ప్రభుత్వ భూమి కట్టబెట్టారు ● తక్షణమే అడ్డగోలు భూ కేటాయింపులను రద్దు చేయాలి ● అక్రమ మైనింగ్ నిలిపివేసి, ఆ సంపదను పెనాల్టీతో సహా రికవరీ చేయాలి ● బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ సాగిస్తున్న అక్రమ మైనింగ్, రియల్ ఎస్టేట్ దందాలపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్ర ధ్వజమెత్తారు. రాజేంద్రనగర్ మానస హిల్స్ లో ఎలాంటి అనుమతులు లేకుండా కొండలను పిండి చేస్తున్న మంత్రి పొంగులేటి సంస్థ 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్'పై మండిపడ్డారు.సీఎం రేవంత్ అల్లుడి అనుయాయులకు ఎలాంటి ఓపెన్ బిడ్డింగ్ లేకుండా 17 ఎకరాల ప్రభుత్వ భూమి కట్టబెట్టడంపై హరీష్ రావు మండిపడ్డారు. పేదల ఇళ్లను కూల్చే హైడ్రాకు.. మంత్రులు, వాళ్ల బంధువులు చేస్తున్న అక్రమ క్వారీలు, భూకబ్జాలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వెంటనే అక్రమ మైనింగ్ నిలిపివేసి, దోచుకున్న సంపదను పెనాల్టీతో సహా రికవరీ చేయడంతో పాటు అడ్డగోలు భూ కేటాయింపులను రద్దు చేయాలని హరీష్ రావు డిమాండ్.

ఓఆర్ఆర్‌కు ఆనుకుని ఉన్న రాజేంద్రనగర్ మండలంలోని మానసహిల్స్ ప్రాంతంలో, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎలాంటి చట్టబద్ద అనుమతులు లేకుండా అక్రమ క్వారీలు నిర్వహిస్తూ కొండలను పిండి చేసి కోట్లు దండుకుంటుంటే ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటున్నట్టు అని నిలదీశారు. నిబంధనలకు తూట్లు పొడుస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ క్వారీలతో సహజ సంపదను కొల్లగొట్టే గలీజ్ దందా చేస్తుంటే రెవెన్యూ, మైనింగ్, కాలుష్య నియంత్రణ మండలి, హెచ్ఎండీఏ అధికారులు ఎందుకు అటువైపు కన్నెత్తి చూడటం లేదు? అని ప్రశ్నించారు. రాత్రి పగలు తేడా లేకుండా భారీ యంత్రాలతో బండరాళ్లను తొలుస్తూ, అక్రమంగా తరలిస్తూ యదేచ్ఛగా వ్యాపారం చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదు? అని నిలదీశారు. సాధారణ వ్యక్తులకు ఒక న్యాయం? మంత్రికి ఒక న్యాయమా? ఇతరులు చేస్తే అక్రమ వ్యాపారం? హరీష్ రావు ప్రశ్నించారు. మంత్రి కుటుంబం చేస్తే ఆ అక్రమం సక్రమం అవుతుందా? నెలల తరబడి కొండలను పిండి చేసి, భారీగా కాంక్రీటు తరలింపు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు ఎందుకు మౌనం పాటిస్తున్నాయి? విద్యుత్ మంత్రి భట్టి విక్రమార్క, పర్యావరణ మంత్రి కొండా సురేఖ, గనుల శాఖ మంత్రి వివేక్ సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు మొద్దు నిద్ర నటిస్తున్నట్లు? ఆయా శాఖల్లోని విజిలెన్స్ విభాగాలు పని చేయడం లేదా? లేక సహచర మంత్రి చీకటి వ్యాపారానికి ఉద్దేశ్యపూర్వకంగానే సహకరిస్తున్నాయా? అని హరీష్ రావు నిలదీశారు. ఇందులో ఎవరెవరికి ఎంతెంత వాటాలు ముడుతున్నాయి? అధికారుల నుండి మంత్రులు, ముఖ్యమంత్రి వరకు ఎందరి చేతులు తడుస్తున్నాయి? క్వారీకి ఎలాంటి అనుమతులు లేకున్నా మంత్రి కుటుంబం అయితే సరిపోతుందా?

ఇలా ఏ అనుమతి లేకుండా అక్రమంగా క్వారీ నిర్వహిస్తూ కొండలను మాయం చేస్తూ భారీ స్థాయిలో రాళ్లు--కాంక్రీటు తరలించడం చట్టవిరుద్ధం అనే విషయం తెలియదా? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒక వైపు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దందా కోసం పేదల ఇండ్లు కూల్చుతడు అని హరీష్ రావు ప్రశ్నించారు. మరోవైపు అదే ముఖ్యమంత్రి తన అల్లుడి అనుయాయుల క్వారీ కోసం ఎలాంటి బిడ్డింగ్ లేకుండా గంపగుత్తగా 17 ఎకరాల ప్రభుత్వ భూమి నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ పద్ధతిలో కట్టబెడతడు ఇదేనీ మీ నీతి అని నిలదీశారు. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం జరుగుతున్నదని, ఓపెన్ బిడ్డింగ్ పిలవాలని మేం డిమాండ్ చేస్తే మూడు రోజులు అయినా తేలు కుట్టిన దొంగల్లా ఉలుకరు పలకరు. ఇంకోవైపు మంత్రి పొంగులేటి అక్రమ క్వారీతో ఏకంగా కొండలనే ఖతం చేస్తడు. అసలు రాష్ట్రంలో ఉన్నది ప్రభుత్వమా? లేక రియల్ ఎస్టేట్ కంపెనీనా? ప్రభుత్వ భూములు రక్షించాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులే భూ బకాసురులుగా మారి భూములను భక్షిస్తుంటే ఇక రక్షించే వారెవరు? అని హరీష్ రావు ప్రశ్నించారు. 'తెలంగాణ అంటే బిజినెస్' అని చిల్లర నిర్వచనాలు చెప్పే రేవంత్ రెడ్డి అండ్ కో.. మీ దనదాహం తీర్చుకోవడం కోసం తెలంగాణను గంపగుత్తగా అమ్ముకుంటారా? "ప్రభుత్వ భూములంటే పెద్దలిచ్చిన ఆస్తి అని, తెలంగాణ జాతి సంపద అని, ఆ భూములను అమ్మితే భవిష్యత్తులో స్మశానాలు నిర్మించాలంటే కూడా భూమి లేకుండా పోతుందని" నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కార్చిండు. ఇప్పుడు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్లో ఉన్న కొండలను స్వయంగా మీ మంత్రి, మీ అల్లుడు మాయం చేస్తుంటే ఎందుకు సహకరిస్తున్నారు? అని పేర్కొన్నారు. శని, ఆదివారాలు వచ్చిందంటే చాలు పేదల ఇళ్ల మీదకు వెళ్ళే హైడ్రా బుల్డోజర్ కు ప్రభుత్వ భూమిలో ఉన్న ఈ అక్రమ క్వారీ కనిపించడం లేదా? సాధారణ ప్రజలకు ఒక న్యాయం? ముఖ్యమంత్రి అల్లుడి అనుయాయులు, మంత్రులకు ఒక న్యాయమా?అని అని నిలదీశారు. ఈ మైనింగ్ దందాలలో మీకు ఎలాంటి వాటా లేకపోతే, వెంటనే మీ సహచర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంస్థ రాఘవ కన్స్ట్రక్షన్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అక్రమ క్వారీని వెంటనే మూసివేయించాలని, ఇప్పటి వరకు కొల్లగొట్టిన సహజ సంపద మొత్తాన్ని పెనాల్టీతో సహా రికవరీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి అల్లుడు అనుయాయులు, మంత్రి పొంగులేటి సంస్థ నిర్వహిస్తున్న అక్రమ క్వారీకి సంబంధించిన ఫోటోలు, పూర్తి వివరాలను మీడియా సాక్షిగా విడుదల చేస్తున్నామన్నారు. అయినప్పటికీ మీకు ఈ గలీజు మైనింగ్ దందా కనిపించకపోతే చెప్పండి, స్వయంగా నేనే వచ్చి చూపిస్తాను. అక్కడే నిజానిజాలు నిగ్గుతెల్చుదాం! అని సవాల్ విసిరారు.

# బీసీలకు న్యాయం జరిగేదెప్పుడు..?

● పార్లమెంటులో బీసీ బిల్లుపై ప్రస్తావన ఏది?
● జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వరా?
● స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ తొలగించరా? ● పాలక ప్రతిపక్షాలపై బీసీల ఆగ్రహం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు గడిచిపోయినా..బీసీలు ఇంకా అన్ని రంగాల్లో అణచివేయబడుతున్నారు. పట్టుమని పదిశాతం లేని అగ్రవర్ణాల పాలనలో రాజ్యాధికారంలో వాటా అందని ద్రాక్షగా మిగిలిపోయింది. దేశ జనాభాలో 56శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. పార్లమెంటులో బీసీ బిల్లుకై బీసీ సంఘాలు చేస్తున్న ఉద్యమాలను పాలక ప్రతిపక్షాలు పట్టించుకోకపోవడం మన దౌర్భాగ్యం. పాలకులు మారినా..ప్రభుత్వాలు మారినా బీసీల బతుకులు మాత్రం మారడం లేదు. ముఖ్యంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ, ఆర్.కృష్ణయ్య చేస్తున్న ఉద్యమాలు పోరాటాల ఫలితంగానే బీసీల్తో చైతన్యం వచ్చింది. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలకు బీసీల సెగ తగిలింది. కృష్ణయ్య గత 50ఏళ్లకు పైగా కేవలం బీసీల హక్కులు, డిమాండ్లకై వేలాది ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసన కార్యక్రమాలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఇతర రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రులు అయినా తెలుగు రాష్ట్రాలు ఆ భాగ్యానికి నోచుకోలేదు. గత ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలో వస్తే బీసీనే ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించింది. వచ్చే ఎన్నికల నాటికి మరోసారి బీసీ సీఎం అభ్యర్థి ని ప్రకటించే అవకాశం లేక పోలేదు. రాజ్యాధికారంలో ఏది ఏమైనా తెలుగు రాష్ట్రాల్లో బీసీ సంఘాలు బలంగా ఉన్నాయి. ఇదే స్ఫూర్తితో రాజకీయ పార్టీలకతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లును సాధించడమే లక్ష్యంగా బీసీ సంఘాలు ఏకతాటిపైకి రావాల్సి ఉంది. ఇక పంచాయతీ ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్టం చేసింది. బీసీ బిల్లుపై రెడ్డి సామాజిక వర్గం హైకోర్టును ఆశ్రయించడంతో అదికాస్తా వాయిదాలప పర్వం కొనసాగుతోంది. అందుకు రాజ్యంగ సవరణ ఒక్కటే నని బీసీ సంఘాలు వెల్లడిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలవుతున్న రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ అడ్డంకిని తొలగిస్తూ, బీసీలకు జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక సంస్థల పాలనలో బీసీలకు న్యాయబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించాలంటే 50 శాతం సీలింగ్‌ను తొలగించడం అనివార్యం. సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ పరిమితులు అడ్డంకిగా మారుతున్నాయని, వాటిని తొలగించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి, 243-టిలను సవరించాలి. బీసీల జనాభా, సామాజిక పరిస్థితులు, రాజకీయ వ్యవస్థలో ఉన్న అసమానతలను పరిగణనలోకి తీసుకుని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ఆధారిత పూర్తి స్థాయి రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగ సవరణ చేయడం ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో --- తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో --- స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించిన చట్టాలను న్యాయస్థానాలు రద్దు చేసాయి. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, జనాభా మేరకు ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించడమే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి . రాజకీయ వ్యవస్థలో రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ సముచితమైన విధానం కాదు ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.






**త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో తమిళనాడు లో ఎన్నికల కోలాహలం మొదలైంది. పార్టీలు వ్యూహరచనల్లో బిజీబిజీగా ఉన్నాయి. పొత్తులపై, ఎత్తులకు పైఎత్తులపై తీవ్రంగా కసరత్తు జరుపుతున్నాయి. తమిళనాడులో ఇప్పటిదాకా అక్కడ అధికారంలోకి వచ్చింది డీఎంకే, లేదంటే అన్నా డీఎంకే.. ఈ రెండే.. వాటితో కలిసి మరో నాలుగైదు పార్టీలు ఉంటాయి . ఇక్కడంటే రెండు తెలుగు రాష్ట్రాలు కాబట్టి జాతీయ పార్టీలతో కలుపుకుని పది పార్టీలు దాకా అనుకున్నాం.. అక్కడ ఒకే రాష్ట్రం.. మహా అయితే పది కంటే ఉంటాయా అనుకుంటున్నారా అస్సలు కాదు.. అక్కడ పార్టీల సంఖ్య ఎప్పుడో సెంచరీ దాటేసింది.. అవును తమిళనాడు అంటే కేవల తమిళం మాతృ భాష కలిగిన రాష్ట్రం మాత్రమే కాదు.. శతాధిక పార్టీల నాడు.. తమిళనాడు.. అని చెప్పక తప్పదు. ఈ క్రమంలో కొత్త పార్టీలు కూడా ప్రజలను ఆకర్షించి అధికార పగ్గాలందుకోవాలని ప్రయత్నిస్తున్న సందర్భం ఇది. ఓ సారి తమిళ రాజకీయాల గురించి ఓ సారి పరికించి చూస్తే....**

## శశికళ కొత్త పార్టీ



అన్నాడీఎంకే బహిష్కృత నేత, దివంగత సీఎం జయలలిత నెచ్చెలి వీకే శశికళ త్వరలో పార్టీని స్థాపించనున్నట్లు ప్రకటించారు. జయలలిత 75 జయంతి సందర్భంగా రామనాథపురం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో చిన్నమ్మ తన పార్టీకి సంబంధించిన జెండాను ఆవిష్కరించారు. నలుపు, తెలుపు, ఎరుపు రంగులతో పాటు అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత ఫోటోలను జెండాలో ఉంచారు. అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత చూపిన బాటలోనే తమ పార్టీ పయనిస్తుందని ఆమె చెప్పారు. అణగారిన వర్గాలు, పేదలు, సామాన్య ప్రజానీకం కోసమే తమ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ధైర్యం, త్యాగానికి గుర్తింపు పొందిన రామనాథపురాన్ని పార్టీ ప్రకటనకు ఉద్దేశపూర్వకంగా ఎంపిక చేసుకున్నానని చెప్పారు. రాబోవు తమిళ నాడు అసెంబ్లీ ఎన్నికలలో శశికళ ప్రభావం ఏమేరకు ఉంటుందన్నది చూడాలి



తమిళనాడు అనగానే చాలా గుర్తొస్తాయి.. అందులో ముందుగా అక్కడ రాజకీయాల తీరు .. ప్రత్యేకమైన నేతల మధ్య వైరం.. ఇంకా చెప్పాలంటే ప్రస్తుత రాజకీయాల్లో కీలకమైన ఉచిత పథకాలు పురుడు పోసుకున్న గడ్డ.. ఇక గడిచిన కొన్ని దశాబ్దాలుగా అక్కడ రాజ్యమేలిన పార్టీలు ఏవీ అంతే రెండే రెండు పార్టీల పేర్లు గుర్తొస్తాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న డీఎంకే, ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే పార్టీ. ఇక జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపి లు ఈ రెండు పార్టీలతో గత కట్టి పోటీ చేస్తూ ఉండడం కూడా తెలిసిందే. ఈ పార్టీల తర్వాత ఆమధ్య పార్టీని స్థాపించిన విజయకాంత్ అనారోగ్యంతో ఆయన మరణం తర్వాత ఆ పార్టీని ఆయన సతీమణి ప్రేమలత నడిపిస్తున్నారు.. మొన్న ఆమధ్య కమలహాసన్ ఏర్పాటు చేసిన మొక్కలు నీది మయ్యం పార్టీ ఒకటి.. ఏడీఎంకే నుంచి బహిష్కరణ జరిగిన తర్వాత దివంగత జయలలిత నెస్చెలి శశికళ మేనల్లుడు స్థాపించిన అమ్మ మక్కల్ మున్నేట్ర కలగం. ప్రస్తుతం తమిళనాడు రాజకీయాల్లో చర్చినియాంశంగా ఉన్న నటుడు విజయ స్థాపించిన టీవీకే.. అన్న డీఎంకే పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడపాడి పలని స్వామి పై ఆగ్రహంతో రగిలిపోతున్న శశికళ ఆ పార్టీని ఆ పార్టీ ఓటు బ్యాంకును దెబ్బ కొట్టేందుకు కొత్తగా ప్రకటించిన మరో కొత్త పార్టీ.. ఇలా అన్ని పార్టీలు గురించి మాట్లాడుకున్న పదికిమించి పార్టీలు లేవు కదా అనుకోవద్దు..

తమిళనాడులో చిన్నాచితకతో కలిపి అధికారాన్ని దక్కించుకున్న పెద్ద పార్టీలు కలిపి 134 కంటే ఎక్కువ పార్టీలు ఉన్నాయి.. ఇందులో 60 రాజకీయ పార్టీల కంటే ఎక్కువ ప్రతి ఎన్నికలలో పోటీ చేస్తుంటాయి.. ఒక్కో కూటమిలో పది నుంచి 15 కంటే ఎక్కువ పార్టీలు కూడా కలిసి పోటీ చేసిన సందర్భాలు ప్రతి ఎన్నికల్లో చూస్తుంటాం.. గత 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సింగిల్ గా పోటీ చేసిన పార్టీల విషయం అటుంచితే కూటమిగా పోటీ చేసిన పార్టీల సంఖ్య అక్షరాల 63.. అవును మీరు ఏమాత్రం ఆశ్చర్యపోనక్కర్లేదు. తమిళనాడులో ఉన్నన్ని రాజకీయ పార్టీలు దేశంలో మరే రాష్ట్రంలోనూ ఉండవని ఎలాంటి సంకోచం లేకుండా చెప్పొచ్చు..

అన్ని పార్టీల పేరు చెప్పడానికి సమయం సరిపోదు.. మచ్చుకు కొన్ని పార్టీల లిస్టు గమనించండి మీకే తెలుస్తుంది. డీఎంకే, అన్నా డీఎంకే, కాంగ్రెస్, బీజేపీ, ఏం.డి.ఏం.కే, డి.ఎం.డి.కే, ఏం.ఎం.కే, పై.ఏం.కే, ఎస్. ఎం.కే , టి.ఏం.సి, ఎన్.టి.కే, విసికే, వామపక్షాలు, ద్రవిడ దేశం పార్టీ, విజయ్ స్థాపించిన టి.వి.కే, ఐ. జే.కే, ఎస్.ఏం.కే, ఏం.జే.కే, ఏ.ఐ.ఎఫ్.బి, ఐ. ఎన్.ఎల్, ఐ.యు.ఏం.ఎల్, పి.బి.కే, ఎస్.డి.పి.ఐ, శశికళ కొత్త పార్టీ.. ఇలా గత ఎన్నికల్లో నాలుగు కూటములు ఒక్కో కూటమి తో 15 పార్టీల వరకు కలిసి పోటీ చేశాయి.. అయితే ఇక్కడ ఓ విషయం.. కూటమిలో ఉన్న పార్టీలన్నీ ఆయా పార్టీల గుర్తుల ఎద కాకుండా పొత్తును లీడ్ చేస్తున్న ప్రధాన పార్టీల గుర్తుపై పోటీ చేస్తుంటాయి.. ఇవి కాకుండా చిన్న పార్టీలు సొంతంగా సింగిల్ గా పోటీ చేస్తుంటే.. మిగిలిన మరి కొన్ని పార్టీలు కేవలం లెటర్ ప్యాడ్ కు చౌరస్తాలో ధర్నాలకు పరిమితం అవుతుంటాయి.. గత అసెంబ్లీ ఎన్నికల్లో 62 పార్టీలు తమిళనాడులో పోటీ చేసినట్లు ప్రకటించగా ఈ ఎన్నికల్లో మరి కొన్ని పార్టీలు కొత్తగా ఏర్పాటయ్యాయి.. తెలుగు ప్రజల కోసం అంటూ తమిళ తెలుగు నేషనల్ పార్టీ అంటూ కొత్తగా వచ్చింది.. ఇక విజయ్ టివికే, శశికళ పార్టీ అమ్మో లిస్ట్ మరింత పెరిగింది..

తమిళనాడు రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. మరి కొన్ని నెలల్లో ఎన్నికలు జరగబోతున్న సమయంలో పార్టీలు తమ బలాన్ని పెంచుకునేందుకు, ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల్లో ప్రధానంగా అభ్యర్థుల విజయంలో ప్రముఖ పాత్రను పోషించేది పొత్తులు. సరైన సమయంలో సరైన పార్టీలతో పొత్తు పెట్టుకున్నప్పుడు విజయం లభిస్తుంది. ఈ విజయం కోసం పార్టీలు నిరంతరం శ్రమిస్తుంటాయి. అధికారంలో ఉన్న డీఎంకే మరోసారి విజయం సాధించి తీరుతామని స్పష్టం చేస్తున్నది. తాము అధికారంలో ఉండగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చెపట్టినట్టు డీఎంకే చెబుతున్నది. అయితే, ఒక వర్గం వారిని అక్కున చేర్చుకొని, రాష్ట్రంలో కీలకమైన వర్గాలను పక్కన పెడుతున్నారని, వారిపై సీతకన్నుతో ఉన్నారని అంటున్నారు. పాలక పార్టీలోని లోపాలను ఎత్తిచూపుతూ వాటిని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రతిపక్షంలో ఉన్న అన్నాడీఎంకే ప్రయత్నాలు మొదలుపెట్టింది. శత్రువుకు శత్రువు మిత్రుడు అనే విధానాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్త పొత్తల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే పీఎంకేతో పొత్తు కుదుర్చుకున్నది. కొన్ని ప్రాంతాల్లో పీఎంకే పార్టీకి బలమైన మద్దతు ఉంది. సామాజిక వర్గాల ఆధారంగానే ఎన్నికల గెలుపోటములు ఉంటాయి. కొన్ని సామాజిక వర్గాలను కొన్ని పార్టీలు శాసిస్తుంటాయి. ఇది అనాదిగా వస్తున్న అంశమే.

### డీఎంకే "ద్రవిడ మోడల్ 2.0"

ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే "ద్రవిడ మోడల్ 2.0" నినాదంతో మరోసారి అధికారాన్ని కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఇతర మిత్రపక్షాల మద్దతు డీఎంకేకు బలం చేకూరుస్తోంది. పరిపాలనా స్థిరత్వం, సంక్షేమ పథకాల అమలు ప్రధాన అజెండాగా ముందుకు వస్తోంది. స్థిరమైన పాలన, సంక్షేమ పథకాల అమలు తమతోనే సాధ్యమని



చెప్పుకుంటున్నారు. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ఎస్ పిఏ పేరుతో తన కూటమిని కూడా బలంగా మేకోవర్ చేసుకుంటున్నారు. ప్రస్తుతానికి కాంగ్రెస్, కమ్యూనిస్టుల బలంతో టైటిల్ ఫేవరిట్‌గా ముందు వరుసలో ఉంది స్టాలిన్ పార్టీ.బీజేపీకి ముచ్చెమటలు పట్టిస్తున్న డీఎంకే.. తాజాగా సొంతింటిలోని ప్రత్యర్థి బలాన్నీ నిర్వీర్యం చేసే పనిలో నిమగ్నమైంది. గత కొన్ని ఏళ్లుగా ఢిల్లీలోని బీజేపీ అగ్రనాయకత్వానికి తమిళనాడు క్షేత్ర స్థాయి రాజకీయాలకు మధ్య ఓ పన్నార్ సెల్వన్ ఒక వారధిగా నిలిచారు. ఇక చిరకాల ప్రత్యర్థి ఏఐడీఎంకే పార్టీకి చావు దెబ్బ తగిలింది. ఇలా డీఎంకే అధినేత స్టాలిన్.. తన సరికొత్త రాజకీయ మంత్రాంగంతో ఒకే దెబ్బకు రెండు పిట్టల్ని తోలేశారు

### బీజేపీ కూటమి పునరుద్ధరణ

ఇక అన్నాడీఎంకేబీజేపీ కూటమి పునరుద్ధరణ ప్రయత్నాల్లో ఉంది. జయలలిత అనంతరం నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న అన్నాడీఎంకేకు బీజేపీతో పొత్తు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందా అన్నది చర్చనీయాంశమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మద్దతు కూటమికి ప్రచార, నిర్వహణ పరంగా బలం చేకూర్చవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

### హీటెక్కుతున్న తమిళ రాజకీయం

తమిళనాడు ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ఈ ఏడాది మే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్‌లోనే సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన అధికారిక షెడ్యూల్ మార్చి రెండో వారంలో వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈసారి తమిళనాడు ఎన్నికల ముఖచిత్రం అత్యంత రసవత్తరంగా మారనుంది. అధికార డీఎంకే () కూటమి, ప్రతిపక్ష అన్నాడీఎంకే బీజేపీ (–) కూటమికి తోడుగా.. దళపతి విజయ్ స్థాపించిన కొత్త పార్టీ 'తమిళగ వెట్రి కళగం ()' తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతుండటంతో ముక్కోణపు పోరు ఖాయంగా కనిపిస్తోంది. ఏకంగా 74 లక్షల ఓట్లు గల్లంతైన నేపథ్యంలో ఈ మార్పులు ఏ పార్టీకి లాభిస్తాయో, ఎవరికి నష్టం చేకూరుస్తాయో వేచి చూడాలి.

**బి.వి.రమణ**
**94407 40015**

## అన్నా డిఎంకే లెక్కేంటి?



తమిళనాడు రాజకీ యాల్లో చోటుచేసు కుంటున్న తాజా పరిణా మాలు అన్నాడీ ఎంకే ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. జయలలిత మరణం తర్వాత ఆ పార్టీ లో మొదలైన చీలికలు ఇప్పుడు ప్రత్యర్థి పార్టీ అయిన డీఎంకేకు వరంగా మారుతున్నాయి. జయలలిత నెచ్చెలి శశికళ చివరకు సొంత పార్టీ దిశగా అడుగులు వేశారు. అన్నాడీఎంకే పగ్గాలు చేపట్టాలని ఆమె చేసిన ప్రయత్నాలను ఎడప్పాడి పళనిస్వామి వర్గం తీవ్రంగా అడ్డుకుంది. దీంతో ఆమె తన రాజకీయ భవిష్యత్తు కోసం కొత్త వేదికను సిద్ధం చేసుకున్నారు. జయలలిత ఫోటోతోనే రాజకీయం చేస్తానని ప్రకటించిన ఆమె, పరోక్షంగా అన్నాడీఎంకే ఓట్లను చీల్చడం ద్వారా ఆ పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారు. ఈ పరిణామం అంతిమంగా అధికార డీఎంకేకు లాభం చేకూర్చేలా కనిపిస్తోంది.

## కాంగ్రెస్ దారి ఎటు వైపు ?



అధికార డీఎంకే ,కాంగ్రెస్ పార్టీ ల మధ్య సీట్ల పంపకంపై ప్రాథమికంగా చర్చలు మొదలయ్యాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉండడంతో ఇప్పటి నుంచే సీట్ల పంపకంపై ఇరుపార్టీలు చర్చలు జరుపుతున్నాయి. డీఎంకే సీనియర్ నేత టీఆర్ బాలు నేతృత్వంలోని ప్యానెల్‌తో చర్చలు ప్రారంభించారు. కాగా తమిళనాడులో 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 25 స్థానాలకు పోటీ చేసింది. ఈసారి కనీసం 35 స్థానాలు తమకు కేటాయించాలని, రెండు రాజ్యసభ స్థానాలు కూడా ఇవ్వాలని ఆ పార్టీ కోరుతొంది. డీఎంకే మాత్రం 27, 28 అసెంబ్లీ స్థానాలు, ఒక రాజ్యసభ సీటును ఆఫర్ చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఒకవేళ డీఎంకే, కాంగ్రెస్‌ల మధ్య సీట్ల పంపకంపై ఏకాభిప్రాయం కుదరకపోతే తమిళనాడులో కొత్త పొత్తులు చిగురించే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకేతో కలిసి వెళ్లే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అటు విజయ్ పార్టీ కూడా కాంగ్రెస్‌తో కలిసి వెళ్లే అంశంపై సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. డీఎంకేతో పొత్తు విఫలమైతే టీవీకేతో కలిసి వెళ్లే అంశాన్ని కొట్టిపారేయలేమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అదే జరిగితే చిరకాల మిత్రులుగా, ఇండియా కూటమి భాగస్వాములుగా ఉన్న డీఎంకే, కాంగ్రెస్‌ల మధ్య దూరం పెరిగే అవకాశం ఉందన్నారు.

## విజయ్ ఊగిసలాట



సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ యు వత, పట్టణ మధ్యతరగతి ఓటర్లను ఆకర్షించే ప్రయ త్నం చేస్తోంది. సంప్రదాయ ద్రవిడ పార్టీ లకు ప్రత్యామ్నా యంగా నిలవాలనే లక్ష్యంతో విజ య్ ముందుకు సాగుతు న్నారు. అయితే బలమైన కేడర్ నిర్మాణం లేకపోవడం ఆయనకు సవాలుగా మారింది. పొత్తులు ఉండబోవని విజయ్ ప్రకటిం చినప్పటికీ.. ఆ అంశం కూడా ఇప్పుడు పరిశీలనలో ఉందని ఆ పార్టీ వర్గాలు చెబు తున్నాయి. సీట్ల పంపకంలో తేడాలు వస్తుండడంతో డీఎంకేకు కాంగ్రెస్ దూరం కావొచ్చని.. విజయ్‌తో చేతులు కలిపే అవకాశం ఉందని గత కొంతరోజులుగా ఊహాగానాలు వినిపిస్తునాయి. ఈ క్రమంలో కరూర్ ఘటన, జన నాయగన్ సెన్సార్ విషయంలో రాహు ల్ గాంధీ నేరుగా టీవీకేకు, విజయ్‌కు మద్దతు ప్రకటించడం ఈ ప్రచారానికి బలం చేకూ రుస్తోంది. అయితే టీవీకే కీలక నేతలు మాత్రం పొత్తులపై ఎక్కడా నోరు జారడం లేదు.

సూర్య స్పోర్ట్స్

### నేడే సెమీఫైనల్ 1

## దక్షిణాఫ్రికా VS న్యూజిలాండ్




కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో 2026లో జరిగే టీ20 ప్రపంచ కప్ తొలి సెమీఫైనల్లో దక్షిణాఫ్రికా జట్టు న్యూజిలాండ్‌తో తలపడనుంది. టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికా అజేయంగా నిలవగా, టోర్నమెంట్‌లో న్యూజిలాండ్ దక్షిణాఫ్రికాపై ఒకే ఒక్క ఓటమిని చవిచూసింది. ఆ జట్టు గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచి, ఆపై సూపర్ 8లో మూడు విజయాలు సాధించి సెమీస్‌కు చేరుకుంది. మరోవైపు, న్యూజిలాండ్ గ్రూప్ దశలో మూడు మ్యాచ్‌లను గెలిచి, ఆపై సూపర్ 8లో ఒక విజయంతో సెమీస్‌కు చేరుకుంది.ఐడెన్ మార్క్రామ్ ఏడు మ్యాచ్‌ల్లో 53.60 సగటు మరియు 175.16 స్ట్రైక్ రేట్‌తో 268 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. ర్యాన్ రికెల్టన్ 38 సగటుతో 228 పరుగులు చేసి, 171.42 స్ట్రైక్ రేట్‌తో రెండవ అత్యధిక పరుగుల స్కోరు సాధించాడు. లుంగి న్గిడి ఆరు ఇన్నింగ్స్‌లలో 12 వికెట్లు పడగొట్టాడు.న్యూజిలాండ్ తరపున, టిమ్ సీఫెర్ట్ 43.20 సగటు మరియు 157.66 స్ట్రైక్ రేట్‌తో 216 పరుగులు చేశాడు. రచిన్ రవీంద్ర తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికా న్యూజిలాండ్ హెడ్-టు-హెడ్ రికార్డులురెండు జట్లు ఒకదానికొకటి 19 మ్యాచ్‌లు ఆడాయి. దక్షిణాఫ్రికా 12 విజయాలతో ఆధిపత్యం చెలాయించగా, న్యూజిలాండ్ తొమ్మిది సార్లు విజయం సాధించింది. అలాగే, రెండు జట్లు ఒకదానికొకటి నాలుగు మ్యాచ్‌లు ఆడాయి మరియు దక్షిణాఫ్రికా అన్నింటిలోనూ గెలిచింది.దక్షిణాఫ్రికా బ్లాక్‌క్యాప్స్‌పై తమ ఆధిపత్యాన్ని కొనసాగించి మ్యాచ్‌ను గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది.దక్షిణాఫ్రికా న్యూజిలాండ్ పిచ్ రిపోర్ట్ వాతావరణం ఎండగా మరియు వేడిగా ఉంటుందని, 33 డిగ్రీల సెల్సియస్ అధిక ఉష్ణోగ్రత మరియు 19 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత ఉంటుందని భావిస్తున్నారు. అలాగే, మ్యాచ్ సమయంలో వర్షం ఉండదు మరియు ప్రేక్షకులు ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తి నిడివి గల పోటీని చూడవచ్చు. అందువల్ల, ఉత్తేజకరమైన పోరాటం కార్డులపై ఉంది. రెండు జట్లు విజయంతో తమ రెండవ 20 ప్రపంచ కప్ ఫైనల్ ప్రదర్శనను లక్ష్యంగా పెట్టుకుంటాయి.

### గెటాఫే చేతిలో

## రియల్ మాడ్రిడ్ ఓటమి



సోమవారం లా లిగాలో గెటాఫే చేతిలో రియల్ మాడ్రిడ్ 1-0 తేడాతో ఓటమి పాలైంది, దీంతో వారు అగ్రస్థానంలో ఉన్న బార్సిలోనా కంటే నాలుగు పాయింట్లు వెనుకబడిపోయారు. మార్టిన్ సాట్రియానో అద్భుతమైన వాలీతో ఓడిపోయిన అల్వారో అర్బెలోవా జట్టు 2020 తర్వాత తొలిసారి స్పానిష్ టాప్ ఫ్లైట్‌లో వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. లాస్ బ్లాంకోస్‌కు చెడు రాత్రిని మరింత దిగజార్చడానికి స్పష్టమైన అసమ్మతి కారణంగా మాడ్రిడ్ ఫార్వర్డ్ ఫ్రాంకో మస్తాంటువోనోను స్టాపేజ్ సమయంలో బయటకు పంపారు. స్పష్టంగా ఇది మేము బాగా చేయగలిగిన మ్యాచ్, కానీ నా ఆటగాళ్ళు ప్రయత్నించారని మరియు వారి కంటే మాకు స్పష్టమైన అవకాశాలు ఉన్నాయని నేను భావిస్తున్నాను అని అర్బెలోవా విలేకరులతో అన్నారు.అయితే ఫుట్‌బాల్‌లో అర్హత సరిపోదు, మరియు గెటాఫే గొప్ప ఆట ఆడాడు.ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ సూపర్‌స్టార్ కైలియన్ ఎంబప్పే మోకాలి బెణుకు చికిత్స కోసం వెళ్లగా, శాంటియాగో బెర్నాబ్యూలో బ్రెజిల్ స్టార్ వినిసియస్ జూనియర్‌తో పాటు అటాకింగ్‌లో గొంజలో గార్సియాతో మాడ్రిడ్ జట్టు బరిలోకి దిగింది.గత వారాంతంలో ఒసాసునాలో రియల్ మాడ్రిడ్‌ను ఓడించారు, దీని వలన ప్రత్యర్థి బార్కా టైటిల్ రేసులో వారిని అధిగమించింది మరియు హన్సీ ఫ్లిక్ జట్టు శనివారం విల్లారియల్‌ను ఓడించి ఆధిక్యాన్ని పెంచుకుంది.సీజన్‌లో అస్థిరమైన ప్రారంభం తర్వాత 2026లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న వినిసియస్, మంచి ప్రారంభ అవకాశాన్ని తిరస్కరించాడు.వింగర్ గోల్‌లోకి దూసుకెళ్లాడు కానీ డేవిడ్ సోరియా తన కాలుతో బాగా సేవ్ చేశాడు.ఆర్డా గులెర్ నుండి వచ్చిన అద్భుతమైన రౌలెట్ మాడ్రిడ్‌కు దాదాపు పురోగతిని తెచ్చిపెట్టింది, కానీ సోరియా టర్కిష్ ఫార్వర్డ్ స్ట్రైక్‌ను అధిగమించింది.మాడ్రిడ్ డిఫెండర్ ఆంటోనియో రుడిగర్ మరియు డియెగో రికో మధ్య జరిగిన బాధాకరమైన ఢీకొనడంతో గెటాఫే కలత చెందాడు, దీనిలో జర్మన్ మోకాలి స్పానియార్డ్ తలపై కొట్టింది.ఉరుగ్వే ఫార్వర్డ్ సాట్రియానో రుచికరమైన స్ట్రైక్‌తో ప్రతిష్టంభనను బద్దలు కొట్టాడు. స్వదేశీయుడు మౌరో అరంబరి బంతిని తన దారిలోకి తన్నిన తర్వాత బాక్స్ అంచు నుండి.సరిగ్గా ఆడిన సోరియా, రెండవ అర్ధభాగంలో వినిసియస్ నుండి సేవ్ చేసాడు మరియు బ్రెజిలియన్ ఆటగాడు మాడ్రిడ్ అభిమానుల నుండి మరింత మద్దతు కోసం పిలుపునిచ్చాడు.

అయితే, రుడిగర్ హెడర్‌తో సమం చేసే స్థాయికి చేరుకున్నప్పటికీ, జట్టు వారికి ఉత్సాహం కలిగించడానికి పెద్దగా అవకాశం ఇవ్వలేదు. ఎవరూ టవల్ విసరడం లేదు ఛాంపియన్స్ లీగ్ లాస్ట్ 16లో పెప్ గార్డియోలా మాంచెస్టర్ సిటీకి ఆతిథ్యం ఇచ్చే ముందు, శుక్రవారం లా లిగాలో సెల్టా విగోను సందర్శించిన మాడ్రిడ్ జట్టు నుండి ఇది అసమ్మతి ప్రదర్శన, టాప్ స్కోరర్ ఎంబప్పే ఆడటానికి సరిపోతాడో లేదో అని ఖచ్చితంగా తెలియదు.స్టాపేజ్ సమయంలో మాస్టాంటువోనో అవుట్ అయ్యాడు, అతను రిఫరీకి చెప్పిన దానివల్ల, అడ్రియన్ లిసో బంతిని తన్నాడు మరియు రెండవ పసుపు కార్డు చూపించబడినప్పుడు గెటాఫే కూడా 10 మంది పురుషులకు తగ్గించబడ్డాడు.ఇక్కడ ఎవరూ టవల్ విసరడం లేదు, ఇది రియల్ మాడ్రిడ్, మీరు చివరి ఆట వరకు వదులుకోరు అని అర్బెలోవా జోడించారు.మాడ్రిడ్ డిఫెండర్ ఆంటోనియో రుడిగర్ మరియు డియెగో రికో మధ్య జరిగిన బాధాకరమైన ఢీకొనడంతో గెటాఫే కలత చెందాడు, దీనిలో జర్మన్ మోకాలి స్పానియార్డ్ తలపై కొట్టింది.ఉరుగ్వే ఫార్వర్డ్ సాట్రియానో రుచికరమైన స్ట్రైక్‌తో ప్రతిష్టంభనను బద్దలు కొట్టాడు.నాలుగు పాయింట్లు అనేది మనం తగ్గించుకోగల దూరం మరియు దాని కోసం మనం పోరాడుతాము.జోస్ బోర్డాలాస్‌కు చెందిన గెటాఫే 11వ స్థానానికి చేరుకుంది మరియు 2008 తర్వాత బెర్నాబ్యూలో వారి మొదటి విజయాన్ని జరుపుకోగలిగింది.మీరు ఇక్కడికి వచ్చినప్పుడు పాయింట్లు పొందడం చాలా కష్టం, రక్షణలో పనిచేసినందుకు జట్టును నేను అభినందించాలి, అప్పుడు మేము మా గోల్ సాధించాము మరియు చివరికి మనం మరొక గోల్ కూడా చేయగలిగాము అని గెటాఫే డిఫెండర్ కికో ఫెమెనియా అన్నారు.

# ఆసియా కప్ ముందు కిట్ గందరగోళం



ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఎఐఎఫ్ఎఫ్)లో నిర్వహణ లోపాన్ని బహిర్గతం చేసిన ఒక ఇబ్బందికరమైన పరిణామంలో, జాతీయ జట్టు క్రీడాకారులు సన్నాహక సమయంలో సరైన దుస్తులు లేకపోవడం మరియు ఆస్ట్రేలియాలో తమ ప్రారంభ మహిళల ఆసియా కప్ మ్యాచ్‌కు కేవలం ఒక రోజు ముందు సరిపోని కిట్‌లు రావడం గురించి ఫిర్యాదు చేశారు. బుధవారం పెర్త్‌లో వియత్నాంతో భారతదేశం ప్రారంభ మ్యాచ్‌కు ముందు ఎఐఎఫ్ఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం. సత్యనారాయణన్‌కు రాసిన అపూర్వమైన లేఖలో, జట్టులోని 26 మంది క్రీడాకారులు సరైన దుస్తులు మరియు ప్లేయింగ్ కిట్‌లు లేకపోవడం పట్ల తమ నిరాశను వ్యక్తం చేశారు, ఇది వారి నైతికతను ప్రభావితం చేసిందని మరియు వారి దృష్టిని దెబ్బతీసిందని అన్నారు. అంతర్జాతీయ వేదికపై భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించడానికి సరిగ్గా సరిపోయే మరియు తగిన మ్యాచ్ మరియు శిక్షణ దుస్తులు సహా వృత్తిపరమైన ప్రమాణాలు అవసరం, అని లేఖలో పేర్కొన్నారు, ఎఐఎఫ్ఎఫ్ నిర్వహణలో వృత్తి నైపుణ్యం లోపాన్ని స్పష్టంగా సూచిస్తుంది.గత రోజుల్లో, సన్నాహక సమయంలో తగిన దుస్తులు లేకపోవడం వల్ల ఆటగాళ్ళు మరియు సిబ్బంది ఇప్పటికే సవాళ్లను ఎదుర్కొన్నారు. ఈ కీలక దశలో తప్పుడు మ్యాచ్ కిట్లు రావడం వల్ల మా ధైర్యాన్ని మరింత దెబ్బతీసింది మరియు మ్యాచ్‌కు దారితీసిన చివరి రోజుల్లో మా దృష్టికి అంతరాయం కలిగింది. ఈ లేఖపై కెప్టెన్ స్వీటీ దేవి నంగ్‌బామ్ మరియు అత్యధికంగా ఆడిన సభ్యురాలు గ్రేస్ డాంగ్‌మీతో సహా ఎనిమిది మంది క్రీడాకారులు సంతకం చేశారు, కానీ జట్టులోని అందరు సభ్యులు దాని విషయాలకు సమిష్టిగా అంగీకరించారని పేర్కొన్నారు. లేఖలో దీనిని ఆమోదించిన 26 మంది ఆటగాళ్ల జాబితా కూడా ఉంది.ఈ అంతర్గత సమావేశం మార్చి 2వ తేదీ మధ్యాహ్నం 2:00 గంటలకు అన్ని ఆటగాళ్ల మధ్య జరిగింది. ఈ లేఖను రూపొందించాలనే నిర్ణయం సమిష్టిగా ఉంది. ఈ సమావేశానికి ఈ క్రింది క్రీడాకారులు నాయకత్వం వహించారు: స్వీటీ దేవి, మనీషా కళ్యాణ్, గ్రేస్ డాంగ్మేయ్, సంగీత బాస్ఫోర్, పాంథోయ్ చాను, సంజు, ప్యారి జాక్సా, శ్రేయ హుడా, అని లేఖలో పేర్కొన్నారు.మంగళవారం ఆటగాళ్లకు కొత్త కిట్‌లను అందించినట్లు ఎఐఎఫ్ఎఫ్ తన వంతుగా తెలిపింది.ఈ ఉదయం జరిగిన మ్యాచ్ కమిషనర్ల సమావేశంలో కొత్త కిట్‌లను అందించి, అనుమతి పొందారు అని సత్యనారాయణన్ కి తెలిపారు.ఇటీవల అరుదుగా భారత ఫుట్‌బాల్ జట్టు - పురుషులు లేదా మహిళలు - ఎఐఎఫ్ఎఫ్ తో ఈ విధంగా సామూహికంగా సమస్యలను చేపట్టారు.భారత మహిళా జాతీయ ఫుట్‌బాల్ జట్టులోని కింద సంతకం చేసిన సభ్యులమైన మేము, పెర్త్‌లో వియత్నాంతో జరిగే మా ప్రారంభ మ్యాచ్‌కు ముందు జట్టు మరియు సహాయక సిబ్బందికి జారీ చేసిన కిట్‌ల గురించి తీవ్ర ఆందోళనతో మీకు వ్రాస్తున్నాము అని ఘాటైన లేఖలో పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్ 23 సంవత్సరాల తర్వాత మేము ఒక ప్రధాన ఖండాంతర పోటీకి తిరిగి రావడాన్ని సూచిస్తుంది మరియు ఇది భారత మహిళల ఫుట్‌బాల్‌కు ఒక ముఖ్యమైన క్షణం. దురదృష్టవశాత్తు, మ్యాచ్ డే మైనస్ 2న, శిక్షణ మరియు మ్యాచ్ జెర్సీలు కార్గో ద్వారా వచ్చినప్పుడు, మేము ఒక తీవ్రమైన సమస్యను కనుగొన్నాము.సరఫరా చేయబడిన కిట్లు ప్రయోజనం కోసం సరిపోవు. పరిమాణాలు 15 ఏళ్లలోపు లేదా అంతకంటే తక్కువ వయస్సు గల అథ్లెట్ల కోసం తయారు చేయబడినట్లు కనిపిస్తున్నాయి మరియు 26 మంది ఆటగాళ్ల జట్టులో కనీసం 80% మందికి సరిపోవు. కోచింగ్ స్టాఫ్ కిట్లు కూడా తప్పు పరిమాణంలో ఉన్నాయి.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై స్పష్టత కోసం ఎఐఎఫ్ఎఫ్ ని కోరుతూ ఆటగాళ్ళు మరింత ముందుకు వెళ్లారు.మేము అత్యవసరంగా అభ్యర్థిస్తున్నాము:26 మంది ఆటగాళ్లు మరియు కోచింగ్ సిబ్బందికి సరైన పరిమాణంలో ఉన్న మ్యాచ్ మరియు శిక్షణ కిట్‌లను వెంటనే అందించండి.కిక్‌ఆఫ్‌కు ముందు తగిన ప్రత్యామ్నాయాలు పంపిణీ చేయబడతాయని నిర్ధారణ.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై స్పష్టత.మన దేశాన్ని గర్వంగా ప్రాతినిధ్యం వహించడానికి మరియు మా ఉత్తమ ప్రదర్శనను అందించడానికి మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము. అయితే, అలా చేయడానికి మాకు ప్రాథమిక వృత్తిపరమైన ప్రమాణాలు అవసరం. ఈ పరిష్కారం కోసం మేము ఎదురుచూస్తున్నాము.

# ఎఫ్ 1 2026 సీజన్ హీట్ ప్రారంభం




2026 ఫార్ములా వన్ సీజన్ మార్చి 8న మెల్‌బోర్న్‌లో ప్రారంభమవుతుంది, మెక్‌లారెన్‌కు చెందిన లాండో నోరిస్ తన ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలని చూస్తుండగా, మాక్స్ వెర్స్టాపెన్ దానిని తిరిగి చెరిపేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. డిసెంబర్ ప్రారంభంలో అబుదాబిలో ముగియనున్న 24-రేసుల సీజన్‌కు ముందు అంచనాలు వేయడం కష్టం, ఎందుకంటే ఛాసిస్ మరియు ఇంజిన్ నిబంధనలలో భారీ మార్పులు ఉన్నాయి. కానీ ఇష్టమైన వాటి మధ్య ఘర్షణ ఇప్పటివరకు అత్యంత ఆకర్షణీయమైన సీజన్‌లలో ఒకటిగా ఉంటుంది.

తిరస్కరించండి : వేళ్లు చూపబడుతున్నాయి, ఆరోపణలు చేయబడ్డాయి - మరియు ఎవరూ అంగీకరించడానికి ముందుకు రాలేదు, అవును, అవి సాండ్‌బ్యాగింగ్. ప్రీ-సీజన్ పరీక్షలో పనితీరుపై తిరిగి డయల్ చేయడానికి ఇది పిట్ లేన్ పరిభాష.రెడ్ బుల్‌కు చెందిన మాక్స్ వెర్స్టాపెన్ మెర్సిడెస్‌ను లక్ష్యంగా చేసుకున్నాడు.మెల్‌బోర్న్ వరకు వేచి ఉండి, వారు అకస్మాత్తుగా ఎంత శక్తిని కనుగొంటారో చూడండి... వారు అకస్మాత్తుగా అన్ని స్ట్రెయిట్‌లలో ఎంత వేగంగా వెళ్తారో చూడండి అని నాలుగుసార్లు ఛాంపియన్ అన్నారు.ఇంతలో, విలియమ్స్ బాస్ జేమ్స్ వోల్స్ బహ్రెయిన్‌లోని రెడ్ బుల్‌పై మళ్లీ దృష్టి సారించాడు, వారి వేగం అకస్మాత్తుగా మందగించినప్పుడు ఆటలు ఆడుతున్నాయని సూచించాడు.మెల్‌బోర్న్‌లో వారు వరుసలో ఉన్నప్పుడు, ఎంత చిన్నదైనా ప్రయోజనాన్ని దాచడానికి ప్రయత్నించడం సాధారణమే కానీ కొత్త నిబంధనల ప్రకారం ఈ మొదటి సీజన్‌లో తప్పనిసరిగా తలెత్తే అనేక వరుసలలో ఇది మొదటిది.

సరికొత్త కాడిలాక్ :జాగ్రత్త అమెరికన్లు వస్తున్నారు! మొదట 2016లో హాస్ గ్రిడ్‌లోకి చేరారు మరియు ఇప్పుడు ఆటో వ్యాపారంలో అత్యంత ప్రసిద్ధ పేర్లలో ఒకటైన కాడిలాక్ ప్రపంచ ప్రమాణాన్ని సెట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు.1952 మరియు 1953లో వారు ఇంజిన్‌లను మాత్రమే అందించినప్పటికీ, ఇండి 500 యొక్క రెండు ఎడిషన్‌లలో ప్రారంభం కాలేకపోయినప్పటికీ, ఎఫ్ 1లోకి ఇది వారి మొదటి ప్రయత్నం కాదు - ఇది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా పరిగణించబడుతుంది.కొత్త అబ్బాయిలుగా, జనరల్ మోటార్స్-ఫైనాన్స్ జట్టు కాక్‌పిట్‌లో అనుభవంపై ఆధారపడుతుంది, ఇక్కడ వాల్టేరి బొటాస్ మరియు సెర్గియో పెరెజ్ జట్టును ప్రారంభిస్తారు, మరియు బోనెట్ కింద.కాడిలాక్ 2029 వరకు వారి స్వంత పవర్ యూనిట్లను తయారు చేయదు కాబట్టి అప్పటి వరకు ఫెరారీపై ఆధారపడుతుంది.ఒక జట్టుగా, మేము నిజంగా ముందుకు సాగగల వేదిక మాకు ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను అని జట్టు ప్రిన్సిపాల్ గ్రేమ్ లోడాన్ ప్రీ-సీజన్‌లో అన్నారు.కొత్త జట్టు నుండి మీరు ఎప్పుడైనా అడగగలిగేది అదే, ఏదైనా పూర్తి అద్భుతం జరిగితే తప్ప.సరైన ప్రొఫైల్ :మోటార్‌స్పోర్ట్‌లో గొప్ప చరిత్ర కలిగిన ఆడి, ఇది లె మాన్స్, డాకర్ ర్యాలీ మరియు ప్రపంచ ర్యాలీ ఛాంపియన్‌షిప్ విజేతలు - కానీ మొదటిసారిగా ఎఫ్ 1 నీటిలో తమ పాదాలను ముంచెత్తుతోంది.జర్మన్ జట్టు సౌబర్ స్లాట్‌ను సొంతం చేసుకుంది మరియు అనుభవజ్ఞుడైన నికో హుల్కెన్‌బర్గ్ డ్రైవింగ్ నైపుణ్యాలను నిలుపుకుంది, అతను 15 సంవత్సరాలు మరియు 239 రేసుల తర్వాత సిల్వర్‌స్టోన్‌లో గత సీజన్‌లో తన మొదటి పోడియంను పొందాడు మరియు 21 ఏళ్ల గాబ్రియేల్ బోర్టోలెటో.ఆడి మంచి ప్రీ-సీజన్ వ్యాయామం చేసాడు మరియు జట్టు ప్రిన్సిపాల్ జోనాథన్ వీట్లీ ఎటువంటి వాగ్దానాలు చేయకపోయినా కొంతమందిని ఆశ్చర్యపరచవచ్చు.మెల్‌బోర్న్‌లో మిగిలి ఉన్న పని మొత్తం లేదా మేము ఎదుర్కొనే పోటీ స్థాయి గురించి మాకు ఎటువంటి భ్రమలు లేవు అని సఖిర్‌లో పరీక్షించిన తర్వాత అతను చెప్పాడు.

కెరీర్ అవకాశాలు : మెల్‌బోర్న్‌లో లైట్లు వెలిగే సమయానికి 18 సంవత్సరాల 212 రోజుల వయసులో, అర్విడ్ లిండ్‌బ్లాడ్ వెర్స్టాపెన్, లాన్స్ స్ట్రోల్ మరియు కిమి ఆంటోనెల్లి తర్వాత తన ఎఫ్ 1 అరంగేట్రం చేసిన అన్ని కాలాలలో నాల్గవ-చిన్న డ్రైవర్ అవుతాడు.బ్రిటన్‌కు చెందిన వ్యక్తిగా పోటీ పడతాడు, కానీ అతని తల్లిదండ్రుల ద్వారా స్వీడిష్ మరియు భారతీయ వారసత్వాన్ని కలిగి ఉన్న ఈ యువకుడు, లియామ్ లాసన్‌తో కలిసి రేసింగ్ బుల్స్ సీటులో ఉంటాడు.ఈ సీజన్‌లో గ్రిడ్‌లో ఉన్న ఏకైక రూకీ అతను కానీ వంశపారంపర్యంగా వస్తాడు: అతను 2025లో ఫార్ములా 2లో మూడు రేసులను గెలుచుకున్నాడు - వాటిలో రెండు 17 ఏళ్ల వయస్సులోనే - మరియు అతను 12 సంవత్సరాల వయస్సు నుండి రెడ్ బుల్ యొక్క రాడార్‌లో ఉన్నాడు.అతను జనవరిలో తన సంసిద్ధతకు సంబంధించి తన భావాల గురించి నిరాయుధంగా స్పష్టంగా చెప్పాడు.నాకు తెలియదు. నా ఉద్దేశ్యం, నేను నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయి. నేను పూర్తిగా సిద్ధంగా ఉంటే, నాకు తెలియదు, అని అతను చెప్పాడు.

రోడ్ యొక్క రాజు : వయస్సు స్పెక్ట్రం యొక్క మరొక చివరలో, 44 ఏళ్ల ఫెర్నాండో అలోన్సో మరియు 41 ఏళ్ల లూయిస్ హామిల్టన్, 1లో చివరిసారిగా విజయం సాధిస్తుండవచ్చు.లిండ్‌బ్లాడ్ పుట్టకముందే తన రెండు ప్రపంచ టైటిళ్లను గెలుచుకున్న అలోన్సో, ఆస్టన్ మార్టిన్‌తో తన ఒప్పందం యొక్క చివరి సంవత్సరంలో ఉన్నాడు, అతని అద్భుతమైన ప్రీ-సీజన్ మంచిది కాదు.ఫెరారీతో తన ఒప్పందంలోని చివరి సంవత్సరంలో ఉన్న హామిల్టన్, గత సంవత్సరం దారుణమైన సీజన్‌ను ఎదుర్కొన్నాడు కానీ ఎనిమిదో ప్రపంచ టైటిల్‌ను కోరుకునే క్రమంలో మళ్ళీ పోరాటంతో నిండి ఉన్నాడు.

# దుబాయ్ ఉద్రిక్తతల మధ్య సురక్షితంగా చేరిన పీవీ సింధు

అమెరికా, ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య వివాదం ఫలితంగా గల్ఫ్ ప్రాంతంలో వైమానిక ప్రాంతం మూసివేయబడిన తరువాత దుబాయ్ విమానాశ్రయంలో చిక్కుకున్న భారతదేశానికి రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పివి సింధు బెంగళూరులోని తన స్వదేశానికి తిరిగి వచ్చింది. సింధు మొదట ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొనాల్సి ఉంది, కానీ ప్రయాణ అంతరాయాలు ఆమె ప్రణాళికలను మార్చాయి మరియు ఆమె టోర్నమెంట్‌లో పాల్గొనలేదు.మార్చి 1న ఆమె బస చేసిన ప్రదేశానికి సమీపంలో పేలుడు సంభవించిన తర్వాత భారత ఏస్ షట్లర్ తృటిలో తప్పించుకుంది. తాను మరియు ఆమె బృందం సురక్షితంగా ఇంటికి తిరిగి వెళు న్నారని నిర్ధారించుకున్నందుకు సింధు ఇప్పుడు గ్రౌండ్ జట్లు, దుబాయ్ అధికారులు మరియు విమానాశ్రయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపింది.ఇప్పుడు తాను తిరిగి శిక్షణ పొంది తదుపరి దశలను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సింధు తన పోస్ట్‌లో పేర్కొంది. గత కొన్ని రోజులు తీవ్రంగా మరియు అనిశ్చితంగా ఉన్నాయి, కానీ నా ఇంటికి తిరిగి వచ్చినందుకు నేను నిజంగా కృతజ్ఞుడను. అద్భుతమైన గ్రౌండ్ జట్లు, దుబాయ్ అధికారులు, విమానాశ్రయ సిబ్బంది, ఇమ్మిగ్రేషన్ మరియు చాలా కష్ట సమయంలో మమ్మల్ని ఇంత బాగా చూసుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రస్తుతానికి, విశ్రాంతి తీసుకోవడానికి, రీసెట్ చేయడానికి మరియు తదుపరి దశలను గుర్తించడానికి సమయం ఆసన్నమైంది, అని సింధు అన్నారు.దుబాయ్‌లో చిక్కుకున్న సింధు ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్‌ల కోసం ఆమె వెళ్తున్న బర్మింగ్‌హామ్‌కు నగరం అనుసంధాన కేంద్రంగా ఉండటంతో సింధు దుబాయ్‌కు చేరుకుంది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడంతో, ప్రపంచవ్యాప్తంగా అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలలో ఒకటైన ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీని ఫలితంగా ఇద్దరు ఒలింపిక్ పతక విజేతలు సహా వేలాది మంది ప్రయాణికులు తప్పించుకున్నారు.నగరంలో వారి నివాస స్థలం సమీపంలో పేలుడు సంభవించడంతో భారత షట్లర్ మరియు ఆమె బృందం తృటిలో తప్పించుకుంది. తన కోచ్ పొగ మరియు శిథిలాలకు దగ్గరగా ఉండటంతో అతను త్వరగా అక్కడి నుండి వెళ్లిపోవాల్సి వచ్చిందని సింధు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో వెల్లడించింది. దుబాయ్ విమానాశ్రయ అధికారులు మరియు భారత హైకమిషన్ సహాయంతో జట్టును సురక్షితమైన ప్రదేశానికి తరలించామని కూడా



ఆమె జోడించారు.ప్రపంచంలో 12వ ర్యాంక్‌లో కటేథాంగ్‌తో తలపడాల్సి ఉంది.

సూర్య www.suryaa.com

# సినిమా

## రై రై రారా పెద్ది
## సెకండ్ సింగిల్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన మ్యాసీవ్ మాస్ ఎక్స్‌ట్రావగాంజా పెద్ది తో బాక్సాఫీస్‌ను అదరగొట్టడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ షాట్ గ్లింప్స్, అలాగే ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి"కు వచ్చిన సెన్సేషనల్ రెస్పాన్స్‌తో సినిమా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని ఎపిక్ స్కేల్‌లో తెరకెక్కిస్తూ, రామ్ చరణ్‌ను పూర్తిగా రగ్గడ్ అవతార్‌లో చూపిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎఆర్ రెహ్మాన్ సమకూరుస్తున్నారు. తాజాగా మేకర్స్ రెండో సింగిల్ "రై రై రా రా"ను విడుదల చేశారు. ఏఆర్ రెహ్మాన్ స్వయంగా ఆలపించిన ఈ పవర్ ఫుల్ డ్యాన్స్ నంబర్ పల్సేటింగ్ బీట్స్, ఇన్‌ఫెక్షియస్ రిథమ్‌తో అదిరిపోయే మాస్ ఎనర్జీని అందిస్తోంది. స్టార్ ఎంట్రీ సాంగ్ ఎలా ఉండాలో కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేస్తూ, భారతీయ సినిమాలోనే అత్యంత భారీ, ఎలక్ట్రిఫైయింగ్ ఇంట్రడక్షన్ నంబర్‌లలో ఒకటిగా నిలిచేలా రూపుదిద్దుకుంది. రామ్ చరణ్ తన ట్రేడ్‌మార్క్ మాస్ ఎనర్జీ, గ్రేస్‌ఫుల్ ఫినెస్ తో అదరగొట్టారు. ఆయన ఫ్లూయిడ్ మూవ్‌మెంట్స్, పవర్‌ఫుల్ ఫుట్‌వర్క్, కరిస్మాటిక్ ఎక్స్‌ప్రెషన్స్ ఈ పాటను ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా మార్చేశాయి. జానీ మాస్టర్ అందించిన డైనమిక్ కొరియోగ్రఫీ విజువల్ ట్రీట్ గా నిలిచింది. అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పూర్తి మాస్ అప్పీల్‌తో ఆకట్టుకుంది, ప్రతి లైన్ రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్‌ను మరింత ఎలివేట్ చేస్తోంది.

## కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్
# మెన్షన్ హౌస్ మల్లేష్

శ్రీనాథ్ మాగంటి హీరోగా బాల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మెన్షన్ హౌస్ మల్లేష్'. గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల హీరోయిన్స్. కనకమేడల ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలలై టీజర్, ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం మార్చి 6న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో శ్రీనాథ్ మాగంటి విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాకి 'మాన్షన్ హౌస్ మల్లేష్' అనే టైటిల్ పెట్టడానికి కారణం?**
మా టైటిల్ మెన్షన్ హౌస్ మల్లేష్.. అయితే ఓవర్ లుక్ లో టైటిల్ ని అలా అనిపిస్తోంది. ఇందులో నా క్యారెక్టర్ తప్పుగా ఆ పేరు రాస్తాడు. కానీ జనాలు రైట్ గా చదువుతున్నారు. సినిమాకి క్యాచి టైటిల్ కావాలి. అలా ఈ టైటిల్ తో ఆకట్టుకున్నాం. పాటలు కూడా జనాల్లోకి వెళ్ళాయి.

**మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**
ఒక పొగరుబోతు, దారితప్పి లేనిపోనీ అలవాట్లుతో వున్న ఓ క్యారెక్టర్ ని అతని తల్లి, భార్య ఎలా దారిలోకి తీసుకోస్తారనేది చాలా సరదాగా చెప్పాం. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్టైనింగ్ కామెడీ జానర్ ఫిల్మ్. ఫ్యామిలీ అంతా కలసి నవ్వుకునే సినిమా.

**మీరు చాలా క్లాస్ గా కనిపిస్తారు ఫస్ట్ టైం ఇంత మాస్ క్యారెక్టర్ చేయడం ఎలా అనిపించింది?**
హిట్ లో నీట్ గా ఉంటాను, అలాగే యానిమల్ లో కూడా నా క్యారెక్టర్ క్లాస్ గా ఉంటుంది. లక్కీ భాస్కర్ లో స్టైల్ మార్చుకుని వింటేజ్ లుక్ లో కనిపిస్తాను. నా మొహం చూస్తే చాలామంది క్లాస్ అనుకుంటారు, అంతేకాదు నేను తెలుగు వాడిని చెప్పుకోవడం కూడా నాకు ఒక సెపరేట్ కష్టం (నవ్వుతూ) నేను అమీర్ పేట్ బ్యాచ్ పక్కా తెలుగువాడిని. ఈ సినిమాలో నన్ను నేను కొత్తగా చూపించుకోడానికి ఒక అవకాశం దొరికింది. ఈ సినిమా యాక్టర్ కోసం కొన్ని రియల్ లైఫ్ క్యారెక్టర్స్ ని అబ్జర్వ్ చేశాను. అలాగే మా అమ్మ పాత చున్ని ఉంటే దాన్ని చొక్కాగా కుట్టించుకుని వేసుకున్నాను. మల్లేష్ ని చూపించడానికి నేను చాలా మారాల్సి వచ్చింది. ఈ సినిమాతో ఆడియన్స్ నా పేరు గుర్తుపెట్టుకుంటారని నమ్ముతున్నాను.

సందీప్ రెడ్డి వంగా గారు. ట్రైలర్ లాంచ్ చేశారు కదా.. ఆయన రియాక్షన్ ఏంటి?
-ఆయనకు చాలా నచ్చింది. ట్రైలర్ చూసినంత సేపు నవ్వుకుంటున్నారు. సినిమా కూడా థియేటర్స్ లో చూస్తానని చెప్పారు ప్రస్తుతం స్పిరిట్ లో చాలా బిజీగా ఉన్నారు.

**డైరెక్టర్ బాల సతీష్ గురించి?**
సతీష్ గారికి ఇది ఫస్ట్ సినిమా. ఆయన చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్. బాడీ లాంగ్వేజ్, డైలాగ్ ఇలా అన్ని విషయాల్లోనూ చాలా కేర్ తీసుకున్నారు. ఈ సినిమాతో ఆయన మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఒక దర్శకుడు విజయం సాధిస్తే చాలా మంచి కథలు వస్తాయి. ఇది యూనివర్సల్ సబ్జెక్టు. కాకపోతే తెలంగాణ బ్యాక్ డ్రాప్ లో ఉంటుంది.

**నిర్మాత రాజేష్ గురించి?**
రాజేష్ అమెరికా నుంచి సినిమా అంటే చాలా పాషన్ తో వచ్చారు. సినిమా విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. అంత జాగ్రత్తగా చేసాం. ఒక నిర్మాత గెలిస్తే ఒక డైరెక్టర్ హీరో గెలుస్తాడు. నిర్మాత గెలిస్తే సినిమా టీమ్ అందరు గెలిచినట్లే. ఈ సినిమా అందర్నీ గెలిపిస్తుందని నమ్ముతున్నాను. ఆయన ఈ సినిమాలో నటించారు. అలాగే కొన్ని డైలాగ్స్ కూడా రాశారు. ఇందులో అమ్మముత్తు గారి కెమెరా వర్క్ చాలా అద్భుతంగా ఉంటుంది. సినిమా చూస్తున్నప్పుడు ఒక ఊర్లో ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. అలాగే సురేష్ బొబ్బిలి గారి మ్యూజిక్ ఈ సినిమాకి సోల్.



-రాజ్ కుమార్ కసిరెడ్డి, మురళీధర్ గౌడ్ అలాగే రాజేష్ గారి క్యారెక్టర్స్ చాలా అద్భుతంగా వచ్చా యి. కీడాకోలాలో చేసిన హరి ఇందులో మంచి క్యారెక్టర్ చేశాడు. దురదృష్ట వశాత్తు ఆయన సినిమా రిలీజ్ కాకముందే చనిపో వడం చాలా బాధ కలిగించింది. ఈ సినిమా రూపంలో తను ఎప్పటికీ బతికి ఉంటాడు.

## సినిమా పేరే రేపు ఉదయం 10 గంటలకు

సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు ఎప్పుడూ ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. ఓ పిట్ట కథ, అన్నపూర్ణ ఫోటో స్టూడియో సినిమాలకు దర్శకత్వం వహించిన చెందు ముద్దు నుంచి వస్తున్న తాజా సస్పెన్స్ థ్రిల్లర్ రేపు ఉదయం 10 గంటలకు. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో విడుదలవుతోన్న చిత్రమిది. మార్చి 3, మంగళవారం ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. రేపు ఉదయం పది గంటలకు సినిమాలో అభినవ్ గోమటం, హెబా పటేల్, చైతన్య రావు, కిరీటి దామరాజు, వాసు ఇంటూరి, సాహితి అవంచ, మోహిత్ ప్రధాన తారాగణం. ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తే... గడియారాన్ని హైలైట్ చేశారు. టైటిల్ వెనుక ఒక క్లాక్, నటీనటులు అందరి వెనుక మరొక క్లాక్ ఉన్నాయి. టైటిల్ వెనుక గడియారంలో పది గంటలు చూపిస్తే... ఆర్టిస్టుల వెనుక గడియారంలో రెండు గంటల సమయాన్ని చూపించారు. వీటి వెనుక కథ తెలియాలంటే టీజర్, ట్రైలర్ విడుదల వరకు వెయిట్ చేయాలి. చెందు ముద్దు దర్శకత్వం వహించిన రేపు ఉదయం పది గంటలకు సినిమాను రామ్ వీరపనేని నిర్మిస్తు న్నారు. త్వరలో థియేటర్లలో విడుదల చేయనున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో చిత్ర బృందం బిజీగా ఉంది.



## ప్యారడైజ్‌లో నాని గారి పెర్ఫార్మెన్స్, శ్రీకాంత్ గారి డైరెక్షన్ నెక్స్‌ట్ లెవల్‌లో ఉంటుంది

**ఆయా షేర్ పాట వరల్డ్ వైడ్ వైరల్ అవుతోంది.. అసలు ఈ పాట జర్నీ ఎలా మొదలైంది?**
ఈ సినిమా అవకాశం రావడానికి మొదటి కారణం దర్శకుడు శ్రీకాంత్ గారు. నేను దసరా సినిమాకి ప్రేమ్ రక్షిత్ మాస్టర్ దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పని చేశాను ఆ సినిమా అంతా ట్రావెల్ అయ్యాను. అప్పుడే శ్రీకాంత్ గారు నువ్వు ఎప్పుడు కొరియోగ్రాఫర్ అవుతావు అని అడిగారు. కొరియోగ్రాఫర్ అయితే కచ్చితంగా నేను సాంగ్ ఇస్తాను అన్నారు. నేను కొరియోగ్రాఫర్ అవ్వాలి అని నిర్ణయించుకున్న తర్వాత మొదటి కలిసిన వ్యక్తి శ్రీకాంత్ గారే. ఇంతలో తమిళ్ నుంచి జననాయకన్ సినిమా అవకాశం కూడా వచ్చింది.

-ప్యారడైజ్ సినిమా మొదలైన తర్వాత డైరెక్షన్ ఫాలో అవుతానని చెప్పి శ్రీకాంత్ కి రిక్వెస్ట్ చేశాను. నాకు డైరెక్షన్ అంటే ఆసక్తి వుంది. నా ఖాళీ సమయం అంతా ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సాంగ్ కి ముందు ఒక మాంటేజ్ సాంగ్ కూడా చేశాను.

-ఆయా షేర్ ఇదివరకు ఎన్నడూ కూడా చూడని విధంగా ఉండాలని శ్రీకాంత్ గారు క్లియర్ గా చెప్పారు. ఎందుకంటే నాని గారు ఇప్పటివరకు చేయని ఒక క్యారెక్టర్ చేస్తున్నారు. శ్రీకాంత్ గారు ఒక గొప్ప విజన్ తో ఈ సినిమా తీస్తున్నారు.

-ఇది నా తొలి అవకాశం. కచ్చితంగా నేను నిరూపించుకోవాలి. నాని గారిని మరో స్థాయిలో చూపించాలనే ఆలోచనతోనే కొరియోగ్రఫీ మొదలుపెట్టాను. అనిరుద్ గారు, సింగర్స్, లిరిక్ రైటర్ అందరూ కలిసి అద్భుతమైన సాంగ్ ఇచ్చారు. ఆ పాట చూసిన తర్వాత అంచనాలు ఇంకా పెరిగాయి. ఈ సాంగ్ కి న్యాయం చేయాలని తపనతో నిరంతరం పని చేశా. డైరెక్టర్, ప్రొడ్యూసర్ అందరు సలహాలు తీసుకుని ఒక ఎడిట్ వర్షన్ డైరెక్టర్ గారికి చూపించాను. ఆయనకి చాలా నచ్చింది. హుక్ స్టెప్ అద్భుతంగా కుదిరింది. అలాగే ఇందులో మూమెంట్స్ అన్నీ నాని గారి క్యారెక్టర్ లోనే ఉన్నాయి.

**డైరెక్టర్ గారు ఈ కథ గురించి మీకు ఏం చెప్పారు?**
నాకు కథ మొత్తం చెప్పలేదు. ఒక రూటేడ్ ఏరియాలో జరుగుతున్న స్టోరీ. ఆ ఏరియాలో ఉన్న ప్రజలకి ఒక ధైర్యాన్ని ఇచ్చే క్యారెక్టర్. ఈ క్యారెక్టర్ ని ఎలా చూపించాలనే దాని మీదే డిస్కషన్ జరిగింది. ఈ సాంగ్ మొత్తం లో ఒక ఆటిట్యూడ్ క్యారీ చేయాలని, సిచువేషన్ క్లారిటీగా చెప్పిన తర్వాతనే కొరియోగ్రఫీ మొదలు పెట్టాను. పారడైజ్ చాలా కొత్త వరల్డ్. చాలా రూటెడ్ గా వుంటుంది. అది మీరు స్క్రీన్ లో చూసి ఎంజాయ్ చేయాలి.

**ఈ సాంగ్ ని కొరియోగ్రఫీ చేస్తున్నప్పుడు మీరు ఎదుర్కొన్న ఛాలెంజ్ ఏంటి?**
-ఒక కొత్త కొరియోగ్రాఫర్ గా తొలి పాట ఇలాంటి ఒక పెద్ద ప్రాజెక్టులో చేయడం అనేది కచ్చితంగా ఒత్తిడి ఉంటుంది. డైరెక్టర్ గారు పూర్తిగా నమ్మి అవకాశం ఇచ్చారు.



## అందరికీ కనెక్ట్ అయ్యే
# గ్రిప్పింగ్ థ్రిల్లర్ సరస్వతి

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రంసరస్వతి. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత పూజా శరత్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**సరస్వతి ఎలా ఉండబోతుంది?**
సరస్వతి మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ట్విస్టులు ఉన్న వన్ ప్యాకేజ్ పటాక. మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. రెండు గంటల సినిమాని ఎంత గ్రిప్పింగా చేయాలో అంత అద్భుతంగా సినిమాని తీర్చిదిద్దాం.

**ప్రియమణి క్యారెక్టర్ గురించి?**
ఆ క్యారెక్టర్ గురించి ఇప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. వరలక్ష్మి మంచి విజన్ తో ఆ క్యారెక్టర్ ని డిజైన్ చేసింది. ఆ క్యారెక్టర్ కి ప్రియమణి గారు పర్ఫెక్ట్ యాప్ట్. చాలా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చారు.

**మీ బ్యానర్ దోశ డైరీస్ గురించి ?**
బ్యానర్ కి ఏదైనా మంచి పేరు పెట్టాలి అనుకున్నప్పుడు ఫుడ్ తో కనెక్షన్ నా పేరు అయితే అందరికీ కనెక్ట్ గా ఉంటుందని అనుకున్నాం. వరలక్ష్మికి దోశ చాలా ఫేవరెట్. దోస డైరీస్ ఐడియా అందరికీ నచ్చింది.

**మీకు ముందు నుంచి ప్రొడక్షన్ అంటే ఆసక్తి ఉందా?**
నాకు ప్రొడక్షన్ పై ఆసక్తి ఉంది. చాలా మ్యూజిక్ షోలు చేశాను. అందులో రహమాన్ గారివి కూడా ఉన్నాయి. తర్వాత రడార్ లో కొన్నేళ్ళ పని పనిచేశాను. నాకు కెమెరా వెనక ఉండడమే ఇష్టం. అసలు యాక్టింగ్ రాదు.

**సరస్వతి సినిమాకి ఇన్స్పిరేషన్ ఏంటి?**
ఇదొక క్రైమ్ థ్రిల్లర్. చాలా మంచి సోషల్ మెసేజ్ ఉం.ది ఈ ట్రైలర్ లో ప్రతి అమ్మాయి సరస్వతి లాగా ఉండదు సమయం వస్తే కాళీలా మారుతుంది అనే ఒక డైలాగ్ ఉంది. ఈ కథ వెనుక ఉన్న ఆలోచన అదే. ఒక స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ ఇందులో చూస్తారు. చాలా బలమైన కథ ఇది. వరలక్ష్మి చాలా పర్సనల్ గా కనెక్ట్ అయిన కథ.

**ఈవిన్ గురించి?**
ఈ కథ ఈటీవీ బాపినీడు గారి చెప్పాం, వారికి చాలా నచ్చింది. మేమే చేస్తామని చెప్పారు.

**ఇందులో కోర్టు సీన్స్ ఎలా ఉంటాయి?**
ఇందులో కోర్ట్ సీన్స్ చాలా ఇంపార్టెంట్. దాదాపు 7 నిమిషాల సింగిల్ షాట్ ఒకటి ఉంది. అది చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ కథకి చాలా కనెక్ట్ అవుతారు. అందరు ఆడియన్స్ చూడదగ్గ సిని ఇది.

**ఈ సినిమాని తెలుగులోనే తీయడానికి కారణం?**
వరలక్ష్మి ఇప్పుడు హైదరాబాద్ అమ్మాయి అయిపోయింది. తన డైరెక్షన్ చేస్తున్న తొలి సినిమా తెలుగులోనే ఉండాలని తన బలంగా కోరుకుంది.

**శరత్ కుమార్ గారు సపోర్ట్ గురించి?**
ఆయన ఈ సినిమా విషయంలో మాకు చాలా సపోర్ట్ చేశారు. సినిమా ఎలా జరుగుతుంది? అని కాల్ చేసి తెలుసుకునేవారు. అవుట్ పుట్ విషయంలో చాలా హ్యాపీగా ఉన్నారు. వరలక్ష్మికి ఇది చాలా ఎమోషనల్ అండ్ ప్రౌడ్ మూమెంట్. పరిశ్రమలో తన జర్నీ చాలా స్ఫూర్తిదాయకం.



## అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్
# సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని

మిస్సమ్మ', 'అదిరందయ్యా చంద్రం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' లాంటి క్లాసిక్ ఎంటర్‌టైనర్స్ తర్వాత శివాజీ, లయ జంటగా నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి విజయాల తర్వాత ఈటీవీ విన్‌తో కలిసి ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తున్న సినిమా ఇది. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేసింది. క్రైమ్-కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్‌గా వస్తున్న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని సినిమాను ఈటీవీ విన్ అసోసియేషన్‌తో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రిక్కి సమర్పణలో హీరో శివాజీ స్వయంగా నిర్మిస్తుండగా.. సుధీర్ శ్రీరామ్ తెరకెక్కించారు. మార్చి 6న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా హీరోయిన్ లయ ఈ చిత్ర విశేషాల గురించి విలేకరులతో మాట్లాడారు.

**దాదాపు 20 ఏళ్ల గ్యాప్ తరువాత శివాజీ గారితో కలిసి నటించడం ఎలా అనిపించింది?**
శివాజీ గారు నేను కలిసి నటించి 20 ఏళ్లు అవుతుంది. ఈ చిత్రంలో నటించాలి అనగానే ఫ్యామిలీ డ్రామా అనుకున్నాను. కానీ ఇది అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ అనగానే నాకు ఇష్టమైన జోనర్‌లో ఉంది అనిపించింది. నాకు కామెడీ సినిమాలంటే ఇష్టం. అందరికి కనెక్ట్ అయ్యే సినిమా ఇది. కామెడీ జోనర్ అనేది అని ఏజ్‌ల వారికి నచ్చుతుంది. ఈ కామెడీ సినిమాలో ఓ ఇంట్రెస్టింగ్ ట్విస్ట్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇది డార్క్ కామెడీ జోనర్. కామెడీ క్రైమ్ థ్రిల్లర్ ఇది. కథ వినగానే యూనిక్ ఫీలింగ్ వచ్చింది.

**మీ పాత్ర ఈ సినిమాలో ఎలా ఉంటుంది?**
ఈ చిత్రంలో నేనుఉత్తర పాత్రలో నటించాను. ఇప్పటి వరకు నన్ను నేను ఇలాంటి పాత్రలో చూసుకోలేదు. నాకు కూడా ఈ పాత్ర వినగానే ఎంతో ఎక్సయిటింగ్‌గా అనిపించింది. మంగపతిలాంటి పవర్‌ఫుల్ పాత్ర చేసిన హీరోను డామినేట్ చేసే పాత్ర నాది. కానీ శివాజీ గారు ఎంతో ఎంకరైజ్ చేశారు. నా రోల్ బాగా నచ్చింది. నేను, శివాజీ కలిసి నటించిన సన్నివేశాలు ఎంతో హిలేరియస్ గా ఉంటాయి.

**ఈ సినిమాను మొదట్లో ఓటీటీకి అనుకున్నారు? ఇప్పుడుథియేటర్‌లో విడుదల కాబోతుంది?**
ప్రారంభంలో థియేటర్‌కే అనుకున్నాం. కానీ మధ్యలో అనుకోకుండా ఓటీటీలో స్ట్రీమింగ్ అన్నారు. నన్ను నేను పెద్ద స్క్రీన్‌లో చూసుకోవడం అలవాటు కాబట్టి ఓటీటీ అనగానే కొంచెం డిజప్పాయింట్ అయ్యాను. అయితే మళ్లీ చాలా మంది ప్రముఖులు సినిమా చూసి ఇది థియేటర్‌లో విడుదల చేసే సినిమా అని అనడంతో మళ్లీ థియేటర్‌లోకి రాబోతుంది. . మా అమ్మాయి ఓటీటీలో సినిమా అనగానే ఎంతో బాధపడింది. నా సినిమా అంటే వెండితెరపై చూడాలనేది తన కోరిక. ఇప్పుడు థియేటర్ అనగానే ఎంతో ఆనందంగా ఉంది.

**సినిమా మీద మీ అంచనాలు ఎలా ఉన్నాయి?**
ట్రైలర్ బాగుంది. అందరికి నచ్చింది అంటున్నారు. సినిమా కూడా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. అందరిని సంతృప్తిపరిచే సినిమా ఇది. అందరూ ఓ మంచి సినిమా శాటిస్‌ఫాక్షన్‌తో వెళ్లిపోతారు.

**శివాజీలో ఎలాంటి మార్పు ఏమైనా?**
సినిమా అంటే ఆయనకు పాషన్. ప్రతిసారి సినిమాను జనాలకు ఎలా రీచ్ చేయాలి అనే విషయంపై తపన పడుతుంటాడు. సినిమాను అన్ని రకాలుగా ఆయన ప్రేమిస్తుంటాడు. సినిమాపై ప్రేమ అప్పటికంటే ఇప్పుడు ఇంకా పెరిగింది.

**దర్శకుడు సుధీర్ శ్రీరామ్ గురించి?**
స్టోరీ ఎంత బాగా రాసుకున్నాడో. అంత క్లారిటీగా తెరకెక్కించాడు. చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు. సినిమాను ఎంతో హిలేరియస్‌గా తెరకెక్కించాడు. తనకు ఎలా కావాలో అలాంటి నటనను నటీ నటుల నుండి తీసుకున్నాడు. కాంప్రమైజ్ అవ్వని దర్శకుడు. అతనికి ఏం కావాలో అది బాగా తెలుసు. మంచి ప్రతిభ గల దర్శకుడు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044